ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

27-10-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 269 పేజీలు: 14 వెల: 8.00


మహారాష్ట్రలో పోటీకి 'ఆప్' దూరం

చట్టబద్ధతలేని భారతీయులను వెనక్కి పంపిన అమెరికా

5లో

## పెరిగిన ఉల్లి దిగుబడి



### గతేడాదికంటే మరింత అధికం

### సాంకేతిక సమస్యను త్వరగా పరిష్కరించాలి

### మార్కెటింగ్ అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష

**సచివాలయం. అక్టోబరు 26. ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలలో క్రయవిక్రయాలు జరుగు ఈ నామ్ నందు గత వారం రోజులుగా సాంకేతిక సమస్య కారణంగా టెండరు జరుపుటకు ఇబ్బంది పరిస్థితుల దృష్ట్యా మార్కెటింగ్ శాఖ ఉన్నతాధి కారులతో రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు సమీక్షించి టెండరు విధానములో నెలకొన్న సాంకేతికసమస్యను పరిష్క రించి రైతులకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కర్నూలు జిల్లాలో ఉల్లి గడ్డల పంట గత సంవత్సరం కంటే అధిక ఎకరాల్లో సాగు చేసి ఉన్నారని, ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడంతో పంట దిగుబడి కూడా అధికంగా ఉందన్నారు. గత పది రోజులనుండి వర్షవిరామ పరిస్థితుల ప్రభావం వల్ల ఉల్లి పంటను ఎకకాలంలో పంట దిగుబడు లను కర్నూలు మార్కెట్ మార్డుకు అమ్ముకోటానికి అధిక సంఖ్యలో పంటను తీసుకు వచ్చారు. అయితే సాంకేతికసమస్య తలెత్త >>2

# టిడిపి ఓ రాజకీయ వర్సిటీ

### రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదును ప్రారంభించిన సిఎం చంద్రబాబు

### రూ. లక్ష చెల్లిస్తే పార్టీలో శాశ్వత సభ్యత్వం

### సభ్యులకు బీమా 2 నుంచి 5 లక్షలకు పెంపు

### కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాలు



శనివారం టిడిపి సభ్యత్వ నమోదు చేసుకున్న చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ రాజకీయ విశ్వవిద్యాలయం వంటిదని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి నివాళులర్పించి తన సభ్యత్వాన్ని సిఎం చంద్రబాబు పునరుద్ధరించుకున్నారు. రూ. లక్షకట్టిన వారికి శాశ్వత సభ్యత్వం అందించనున్నారు. రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి గతంలో రూ. రెండు లక్షలుగా ఉన్న ప్రమాద బీమాను రూ.5లక్షలకు పెంచారు. సభ్యత్వ కార్డు కలిగిన వ్యక్తి చనిపోయిన రోజే అంత్య క్రియలకు రూ.10వేలు అందించనున్నారు. కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తోంది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ అనేక మంది నాయకులను రూపొందించిన తెలుగుదేశం పార్టీ అన్నారు. తెలుగు రాజకీయ నాయకుల మూలాలు తెలుగుదేశం పార్టీలోనే ఉన్నాయన్నారు. రాజకీయ కార్యకర్తల కోసం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామ న్నారు. కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దేందుకు అనునిత్యం పని చేస్తున్నామన్నారు. వారి సంక్షేమం కోసం ముందుకువెళ్తామన్నారు. రాజకీయ కక్షలకు బలైన సంఘటనలు చాలా చూసా >>2

## వివిధ గ్రామ పంచాయతీలు, పట్టణాల్లో వీధి దీపాలకు రూ. 150 కోట్లు

### సమర్ధ ఇంధన వినియోగంపై సిఎం చంద్రబాబు సమీక్ష

### 55వేల అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ స్టౌల వినియోగానికి నిర్ణయం



శనివారం ఎనర్జీ ఎఫిషియన్సీ కార్యక్రమాలపై సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎనర్జీ ఎఫిషియన్సీ కార్యక్రమాలపై ఆ సంస్థ ప్రతినిధులు, అధికారులతో సిఎం చంద్ర బాబు నాయుడు సచివాలయంలో సమీక్ష చేశారు. రాష్ట్రంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో వీధి దీపాల నిర్వహణకు రూ.100 కోట్లు పట్టణ ప్రాంతాలకు రూ.50 కోట్ల ను విడుదల చేయాలని సిఎం ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. ఇంధన వాడకాన్ని తగ్గించేందుకు నూరు శాతం ఎల్ఇడి దీపాలను వినియోగించేలా చర్యలు తీసుకో వాలని అన్నారు. గత ప్రభుత్వం గ్రామ పంచాయ తీలను పూర్తిగా నిర్వీర్యం చేయడంతో పాటు వీధి దీపాలు నిర్వహణకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించలేదన్నారు. సాంకేతికతను వినియోగించి వీధి దీపాల నిర్వహణను మానిటరింగ్ చేసి విద్యుత్ ఆదాకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్ఇడీ దీపాలు వినియోగించడం ద్వారా విద్యుత్ మిగులను 30 నుండి 60 శాతం వరకూ పెంచ వచ్చని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. గత తెలుగు దేశం హయాంలో చేపట్టిన బెస్ట్ పాలసీ లను మళ్లీ అమల్లోకి తెచ్చి ఇంధన సామర్థ్యంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో ఉంచాలన్నారు. రాష్ట్రంలోని 55వేల అంగన్వాడి కేంద్రాల్లో వంట గ్యాస్ వినియోగాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ ఇండక్షన్ స్టౌలు వినియోగించాలని అందుకోసం ఎనర్జీ ఎఫిసియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచిం చారు. వీధి దీపాల నిర్వహణతో పాటు సమర్థ విద్యుత్ వినియోగానికి సంబంధించి నివేదిక ఇచ్చేందుకు ఆర్థికశాఖ, ఇంధన శాఖతో పాటు ఇఇఎస్ఎల్ ప్రతినిధులతో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంతకు ముందు ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ సిఇఒ విశాల్ కపూర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎనర్జీ ఎఫిషియెన్సీ అంశాలకు సంబంధించి వివిధ అంశాలను సిఎంకు వివరిం చారు. ఇఇఎస్ఎల్‌తో ప్రభుత్వం అవగాహనా ఒప్పందం రాష్ట్రంలో 1.5 లక్షల గృహాలకు ఎనర్జీ ఎఫిషియెంట్ ఉపకరణాలతో విద్యుత్ అందించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం ఇఇఎస్ఎల్ సంస్థతో అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ >>2

## 'చెత్త సమస్య'కు త్వరలో పరిష్కారం

### పన్నువేసి చెత్త తొలగించని గత ప్రభుత్వం: సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అతిపెద్ద సమస్యగా ఉన్న చెత్త తొలగింపు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చెయ్యాలని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేసి చెత్త తొలగించని కారణంగా 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త మిగిలిందని దీన్ని వచ్చే జూన్ నాటికి పూర్తిగా తొలగించాలని సిఎం ఆదేశించారు. వేస్ట్ టు ఎనర్జీ చెత్తనుంచి సంపద కేంద్రాలను పూర్తిస్థాయిలో అందు బాటులోకి తెచ్చి చెత్త సమస్యకు పరిష్కారం చూపాలని సిఎం అధికారులను ఆదేశించారు. సాలిడ్ వేస్ట్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రక్రియ పక్కాగా జరగాలని ఆ మార్పు రాష్ట్రంలో ప్రతి చోటా కనిపించాలని సిఎం అధికారులను ఆదేశించారు. వచ్చే గాంధీ జయంతి నాటికి సాలిడ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ గాడిలో పడాలని ఆదేశించారు. రాష్ట్రంలో టిడిఆర్ బాండ్లలో జరిగిన అక్రమాలపై సమగ్ర సమాచారం సేకరించాలని ఆదేశించారు. ఇప్పటికే వెలుగు చూసిన ఘటనపై మరింత సమాచారం సేకరించడంతో పాటు ఇతర కార్పొరేషన్‌లలో జరిగిన అక్రమాలను సైతం బయటకు తీయాలని ఆదేశించారు. అర్బన్ లోకల్ బాడీలలో మొత్తం 50 లక్షల గృహాలు ఉండగా ఇప్పటి వరకు 30 లక్షల ఇళ్లకు నీటి కుళాయి సౌకర్యం ఉందని మరో 7.5 లక్షల ఇళ్లకు అమృత్ పథకం కింద కుళాయి ద్వారా నీరు ఇచ్చేందుకు పనులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. అయితే అమృత్ పథకం ద్వారా మరో 7.5 >>2



## 'సరస్వతి పవర్' భూములపై సర్వే

### డి.సిఎం పవన్ ఆదేశం

### జగన్-షర్మిల ఆస్తుల వివాదంతో తెరపైకి వచ్చిన సరస్వతి పవర్

**విజయవాడ అక్టోబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ - షర్మిల ఆస్తుల పంపకం వ్యవహారంలో సరస్వతి పవర్ సంస్థ పేరు తెరపైకి వచ్చింది. పల్నాడు జిల్లా దాచేపల్లి వద్ద ఈ సంస్థకు చెందిన 1515 ఎకరాల భూముల్లో అటవీ భూములు కూడా ఉన్నాయని కథనాలు వచ్చాయి. దీనిపై రాష్ట్ర డిప్యూటీ సిఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పందించి, సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో ఎంతమేర అటవీ భూములు ఉన్నాయో పూర్తి వివరాలు ఇవ్వాలని అధికారు లను ఆదేశించారు. పవన్ అదేశాల నేపథ్యంలో, నేడు అధికార యంత్రాంగం రంగంలోకి దిగింది. పల్నాడు జిల్లా దాచేపల్లి మాచవరం మండలాల్లోని సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో అధికారులు సర్వే చేపట్టారు. దాచేపల్లి డీఆర్వో ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బంది ఈ సర్వేలో పాల్గొన్నారు. సర్వే అనంతరం అటవీశాక అధికారులు సమగ్ర నివేదిక రూపొందించి మంత్రి పవన్ కల్యాణ్‌కు సమర్పించనున్నారు.

## శ్రీవారి దర్శనంలో కొత్త సంస్కరణలు!

### సర్వదర్శన టైమ్‌స్లాట్‌తోనే సామాన్యభక్తులకు త్వరిత దర్శనం

### ఆ దిశగా టిటిడి అడుగులు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటే శ్వరస్వామి క్షణకాలదర్శనానికి దేశం నలుమూలలనుండి తరలివస్తున్న సామాన్య భక్తులకు మరింత త్వరితగతిన స్వామివారి దర్శనం చేయించాలనే దిశగా టిటిడి అధికారులు కార్యాచరణ రూపొందిం చేందుకు ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే రోజువారీగా జారీచే స్తున్న సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లను కూడా కొంతమేరకు పెంచి సామాన్యభక్తులు సమ యానికి తిరుమలకు చేరుకుంటే సకాలంలో దేవుని దర్శనం చేసుకునేలా చూడను న్నారు. ఇందుకు అనుగుణంగా టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఎప్పటికప్పుడు తిరుమలలోని క్యూకాంప్లెక్స్‌ల క్యూలైన్లు, ఆలయం వెలుపల క్యూలైన్లను తనిఖీ చేయడం, భక్తులకు సౌకర్యాలపై ఆరా తీయడం చేస్తున్నారు. నిరం తరం పర్యవేక్షణద్వారానే భక్తులకు మెరుగైన సేవలందించగలమనే ఉద్దేశ్యంతో అధికారులు పనితీరు సాగిస్తున్నారు. ఇప్పటికే తిరుమలేశుని



భక్తులకు సంతృప్తికరంగా, సకాలంలో స్వామివారి దర్శనం చేయించాలనేది శ్రీవారి పట్ల అత్యంత భక్తివిశ్వాసాలున్న సిఎం చంద్రబాబునాయుడి ఆలోచన. తిరుమల పవిత్రతను కాపాడుతూ భక్తులు గోవింద నామస్మరణ తప్ప మరే లాంటి నామాన్ని ఉచ్చరించరాదనే ఆదేశాలు ఇచ్చారు. టిటిడి అధికారులు కూడా అందుకనుగుణంగానే పనితీరు సాగిస్తున్నారు. ఇప్పటికే రోజువారీగా 80వేలమందికి పైగా భక్తులకు స్వామివారి దర్శనం చేయిస్తున్నారు. గత వారంరోజులు తిరుమలకు చేరుకుని ఏడుకొండల వెంకన్నను దర్శించుకున్న భక్తుల సంఖ్యను గమనిస్తే శనివారం సాయంత్రం వరకు 49వేలమంది భక్తులకు మహాలఘులో స్వామిారి దర్శనం చేయించారు. శుక్రవారం 25వతేదీ 56,510మంది భక్తులు, గురువారం 24న 61,004మంది, బుధ వారం 23న 64,447మంది, 22న మంగళవారం 64,359మంది, 21న సోమవారం 64, 894 మంది, 20న ఆదివారం 73,926 >>2






శనివారం రాయ్‌పూర్‌లోని జగన్నాథ ఆలయాన్ని సందర్శించిన రాష్ట్రపతి ముర్ము

# ఓ రాజకీయ వర్సిటీ

>> మన్నారు. వారి సంక్షేమం కోసం ముందుకు వెళ్తున్నాం, రాజకీయ కక్షలకు బలైన సంఘటనలు చాలా చూసామన్నారు. తెలుగుదేశం పార్టీ పనైపో యిందన్న వాళ్ల పనైపోయిందన్నారు.పార్టీయే శాశ్వతం, తెలుగుదేశం పార్టీ ముందు ఆ తరువాత అన్నట్లుగా తెలుగుజాతికి గుర్తింపు వచ్చిందన్నారు. కార్యకర్తలకు మనోభావాలు గౌరవించే పార్టీ టిడిపి సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ప్రమాద బీమా పెట్టిన పార్టీ ఇదన్నారు. జాతీయ స్థాయిలో తెలుగుదేశం పార్టీ పోషించిన కీలక పాత్రలు మరే పార్టీకి సాధ్యం కాలేదన్నారు.

నేను 1995 సిఎంనే కానీ, 2014 సిఎంను కాదు, ఈ సారి కచ్చితంగా రాజకీయ పరిపాలనే చేస్తా, రాజకీయ ముసుగులోన తప్పు చేసిన వారిని ఉపే క్షించేది లేదన్నారు.క్యాడర్ నుంచి వస్తున్న నుంచి వస్తున్న విమర్శలను అర్థం చేసుకోగలను,రాష్ట్రంలో ఎక్కడ ఇసుక దందా జరిగినా తిరుగుబాటు చేయండి, నేను అండగా ఉంటానన్నారు. జగన్ విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెడుతు న్నామన్నారు.

# పెరిగిన ఉల్లి దిగుబడి

>> దంతో టెండరు ప్రక్రియలో జాప్యం జరిగింది. ఫలితంగా కాటాలు వేయుటకు మరియు లోడింగ్ చేయుటకు సమయం ఎక్కువ పడుతుంది. దీంతో వ్యవసాయ మంత్రి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా సంయుక్త కలెక్టర్ ఆధ్వర్యంలో మార్కెటింగ్ శాఖ, ఉద్యాన శాఖ, వ్యాపారుస్తులు, కమీషన్ ఏజెంట్లు మరియు లారీరవాణా సంఘంతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రైతుల యొక్క పంట దిగు బడులకు ఎటు వంటి సమస్య కలగకుండా పంట దిగుబడులు మరియు సమయం సరళీకృతం చేయడంతో పాటు లారీ రవాణా సంఘం త్వరగా అధిక సంఖ్యలో లోడింగ్ చేయుటకు వాహనము లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఇతర మార్కెట్ కమిటీల నుండి సిబ్బందిని కర్నూలు మార్కెట్ కమిటీ నందు పనిచేయుటకు చర్యలు తీసుకున్నా రని మార్కెటింగ్ శాఖ అధికారులు తెలిపారు.

# ‘చెత్త సమస్య’కు త్వరలో పరిష్కారం

>> లక్షల ఇళ్లకు కూడా కుళాయి కనెక్షన్ ఇచ్చేలా పనులు పూర్తి చేయ్యాలని సిఎం సూచించారు. తిరుపతి, రాజమండ్రి, కాకినాడ, నెల్లూరులో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్స్ టెండర్ల ఇతర ప్రక్రియ వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సిఎం ఆదేశించారు. అదే విధంగా టిడ్కో ఇళ్ల ప్రాజెక్టు స్థితిగతులపైనా అధికారులు సిఎంకు వివరించారు. ఈ ప్రాజెక్టును సక్రమంగా పూర్తి చేసేందుకు అవసరమై నిధుల కేటాయింపునకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని దీనిపై ప్రత్యేకంగా సమీక్ష చేసి నిర్ణయాలు తీసుకుందామని సీఎం అన్నారు. పట్టణ ప్రాంతంలో ఇంకా ఇళ్ల నిర్మాణం ఏ మేర చేపట్టాలి లబ్ధిదారుల ఎందరు ఉంటారు అనే విషయంలో నివేదిక రూపొందించాలని సీఎం అన్నారు.

వేస్ట్ మేనేజ్మెంట్ అర్బన్ ప్లానింగ్ వంటి విభాగాల్లో డ్రోన్లను సమర్ధవంతంగా ఉపయోగించుకుని ఫలితాలు రాబట్టాలని సీఎం సూచించారు. పిపిపి పద్ధతిలో పార్కులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపట్టాలని సిఎం సూచించారు.



శనివారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ అయిన హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సైనీ

# వీధి దీపాలకు రూ. 150 కోట్లు

>> రాష్ట్రంలో ఎనర్జీ ఎఫిషియెన్స్ పెంచేందుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎనర్జీ ఎఫిషియన్సీ కార్పొరేషన్ లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఇఇఎస్ఎల్, హౌసింగ్ కార్పొరేషన్‌తో సమన్వయంతో అదనంగా మరో 9 లక్షల ఇళ్లకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

ఈ సమావేశంలో రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ రాష్ట్ర మున్సిపల్ శాఖమంత్రి పి.నారాయణ, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ పిఆర్ అండ్ ఆర్డి ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్ ఆర్థికశాఖ కార్యదర్శి జానకి, సిఎం కార్యదర్శి ప్రద్యుమ్న, ఎండి జెన్కో చక్రధర్ బాబు, ఎపి ఎనీర్జ ఎఫిషియెన్సీ సర్వీస్ లిమిటెడ్ సిఇఒ విశాల్ కపూర్ ఇతర ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మొదలైన చలి

## పలుచోట్ల పగటిపూట 30 డిగ్రీలకు తక్కువగా ఉష్ణోగ్రతలు, రాత్రి వేళ 20 నుంచి 22 డిగ్రీలుగా నమోదు

## రాబోయే రోజుల్లో మరింత తగ్గే వీలుందంటున్న అధికారులు

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో చలి కాలం మొదల య్యింది. మూడు రోజుల క్రితం వరకు ఉత్తరాది రాష్ట్రాల నుంచి వీచిన వేడి గాలులతో పాటు వాతావరణ మార్పుల కారణంగా రాష్ట్రంలో పగటి పూట ఎండ వేడిమి 33 డిగ్రీలను మించడం తెలిసిందే. కొన్నిచోట్ల ఉష్ణోగ్రతలు 35 డిగ్రీల వరకు కూడా నమోదయ్యాయి. ఇదే సమయంలో ఉక్కపోత ఎక్కువగా వుండడంతో ప్రజలు వేడి వాతావరణంలో అల్లాడి పోయారు. ఒక రకంగా చెప్పాలంటే చలి కాలంలో వేసవి వాతావరణంలా వుండేది. అయితే ఈ ఏడాది చలికాలం కాస్త ఆలస్యంగా ప్రవేశించిందని చెప్పాలి. సాధారణంగా దసరా పండగ తరువాత అంటే అక్టోబర్ మొదటి వారంలోనే రాష్ట్రంలో చలికాలం మొదలవడం జరుగుతుంది. అయితే ఈసారి కాస్త ఆలస్యంగా నాలుగవ వారంలో చలికాలం వచ్చింది.

చలికాలం ప్రభావం వల్ల రాష్ట్రంలో వేడి గాలుల ప్రభావం దాదాపు తగ్గింది. రాత్రి వేళలో, తెల్లవారుజామున చలిగాలుల కారణంగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో అన్నిచోట్ల అహ్లాదకర పరిస్థితులు నెలకొన్నాయి. శనివారం నాడు హైదరాబాద్‌లో పగటిపూట 30 డిగ్రీల ఉష్ణోగ్రత వుండగా రాత్రి వేళ 22 డిగీలుగా వుంది.

నిన్నమొన్నటి వరకు పగటి పూట ఎండ వేడి 35 డిగ్రీల వరకు వుండగా రాత్రి వేళ 25 డిగ్రీల వరకు వుండేది. రాబోయే రోజుల్లో చలి ప్రభావం వల్ల వాతావరణం మరింత చల్లబడే వీలుందని అధికారులు తెలిపారు. ఈ ఏడాది తెలంగాణలో చలి ప్రభావం ఎక్కువగా వుండే వీలుందని వారంటున్నారు. కాగా గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది చలి ప్రభావం ఎక్కువగా వుండే వీలుంటుందని అధికారులు చెబుతు న్నారు. గతంలో తెలంగాణలో అనేకచోట్ల పది డిగ్రీలకు తక్కువగానే నమోదైన ఉదంతా లున్నాయి.

ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలో చలి ప్రభావం బాగా కనిపించింది. హైదరాబాద్‌లోనూ పది డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదైన సందర్భాలు వున్నాయి. కాగా తెలంగాణలో ఉష్ణోగ్రతలు బాగా తగ్గడానికి ఉత్తరాది నుంచి వస్తున్న శీతల గాలులకు తోడు రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనం పెరగడంతో పాటు నీటి వనరులు పుష్కలంగా వుండడం ఒక కారణంగా నిపుణులు చెబుతున్నారు. నగరం లోని ఓయుతో పాటు సెంట్రల్ వర్శిటీ, రాజేంద్రనగర్, మొయినాబాద్, వికారాబాద్‌లలో చలి ప్రభావం కాస్త ఎక్కువగా వుందని చెప్పాలి. ఇక్కడ పచ్చదనం మరింతగా వుండడం చలి పెరగడానికి కారణంగా చెబుతున్నారు.

మరోవైపు రాష్ట్రంలో చలికాలం మొదల వడంతో విద్యుత్ వినియోగం బాగా పడిపోయింది. గురువారం వరకు విద్యుత్ వినియోగం బాగా వుండగా శుక్రవారం నుంచి ఇది బాగా తగ్గిందని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. ఎసిల వినియోగం దాదాపు తగ్గిందని, ఫ్యాన్ల వినియోగం కూడా తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు.

# తెలంగాణలో ఐఎఎస్ అధికారిపై ఫిర్యాదులు

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలో గతంలో పనిచేసి ప్రస్తుతం పశు సంవర్ధక శాఖలో వున్న ఐఎఎస్ అధికారి అమోయ్ కుమార్‌పై ఫిర్యాదు చేసేందుకు బాధితులు బషీర్‌బాగ్ లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ కార్యాలయానికి క్యూ కడుతున్నారు. శనివారం నాడు పది మందికి పైగా బాధితులతో పాటు వారి వెంట మరికొందరు వచ్చి ఈడీ అధికారులకు తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశారు. అమోయ్ కుమార్ కలెక్టర్‌గా వున్న సమయంలో వట్టినాగులపల్లిలోని శంకర్ హిల్స్ ప్లాట్‌లో జరిగిన గోల్‌మాల్ వ్యవహాంపై ఇక్కడి ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం నాడు ఈడీ అధికారులకు సవివరంగా ఫిర్యాదు చేశారు. అప్పట్లో ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని తమకు అంతకు ముందే కేటాయించిన ప్లాట్లను తిరిగి ఎకరాలుగా మార్చి అడ్డగోలుగా రిజిస్ట్రేషన్ చేశారని, ఈ క్రమంలో రాత్రికిరాత్రి తప్పుడుపత్రాలు సృష్టించారని బాధి తులు వాపోయారు. తాము 40 ఏళ్లుగా పోజి షన్‌లో వుంటే పోలీసులతో వెళ్లగొ ట్టే ప్రయత్నం చేశారని వారు ఆరోపించారు. సర్వే నంబర్ 111 నుంచి 179 వరకు 460 ఎకరాల భూమి వుందని వీటిపై 3300 మంది ప్లాట్ యజమానులు వుంటున్నారని, దాదాపు 30 వేల కో ట్ల రూపాయల విలువైన ఈ భూము లను అన్యాయంగా ఇతరులకు ధారాదత్తం చేశారని వారు వా పోయారు.

# తెలంగాణలో బెటాలియన్ కానిస్టేబుళ్ల ప్రత్యక్ష ఆందోళన

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ స్పెషల్ పోలీసు బెటాలియన్లలో వారం రోజులకు పైగా కానిస్టేబుళ్ల ఇతర సిబ్బంది చేస్తున్న ఆందోళన మరింత ఉధృత మయ్యింది. ఇప్పటి వరకు కానిస్టేబుళ్ల, ఇతర సిబ్బంది కుటుంబీకులు ఆందోళన చేయగా శనివారం నాడు వరంగల్ జిల్లా మామనూర్ నాలుగవ బెటాలియన్ వద్ద కానిస్టేబుళ్ల యూనిఫాం ధరించి నిరసనకు దిగారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న తమ కుటుంబీకులు, ఆడపడుచులతో నల్లగొండ జిల్లా అన్నెపర్తి వద్ద ఒక సివిల్ ఎస్ఐ అమర్యాదగా మాట్లాడడంపై వారు ఆందోళనకు దిగడంతో కొద్దిసేపు ఉద్రిక్తతలు నెలకొన్నాయి. స్థానిక కమాండంట్ కార్యాలయం వద్ద కానిస్టేబుళ్ల తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బైటాయించారు. తమ డిమాండ్ల సాధనకు శాంతియుతంగానే తాము ఆందోళన చేస్తున్నామని, ఈ విషయంలో ఎవరి ఒత్తిడి లే దని, తమ వెనుక ఎలాంటి రాజకీయ శక్తులు లేవని ఆందోళన చేబట్టిన సిబ్బంది తెలిపారు. కాగా ఆందోళన చేసిన వారితో కమాండంట్ సహా ఇతర అధికారులు మా ట్లాడి వారి సమస్యలను వినడంతో పాటు వీటిని ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. ఉన్నతాధికారుల హామీ మేరకు జవాన్లు తమ ఆందోళనను విరమించారు. కాగా మామనూర్‌తో పాటు అన్నెపర్తి బెటాలియన్ వద్ద కూడా కొందరు ఆందోళన చేబట్టారు. ఇక్కడ బందోబస్తు కోసం వచ్చిన సివిల్ ఎస్ఐ ఒకరు ఆందోళన చేసిన మ హిళల పట్ల అమర్యాదకరంగా వ్యాఖ్యలు చేయడం, దురుసుగా ప్రవర్తించిన ఉదంతంపై ఆందోళనకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏక్ స్టేట్ ఏక్ పోలీసు విధానా న్ని అమలు చేయాలని కానిస్టేబుళ్లతో పాటు ఇతర హోదాలో పనిచేస్తున్న తమ వారికి నిబంధనల మేరకు సెలవులు మంజూరు చేయాలని, అధికారుల ఇళ్లలో పాచీ పనులు చేయించరాదని, వెట్టిచాకిరి నుంచి, ఆర్డర్లీ వ్యవస్థ నుంచి తమ వారికి విముక్తి కల్పించాలని వారు కోరారు. దీంతో పాటు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం వద్ద గల ఆక్టోపస్ బెటాలియన్ వద్ద కూడా శనివారం నాడు జవాన్ల కుటుంబీకులు ఆందోళన చేబట్టారు. ఈ సందర్భంగా ఆందోళన విరమింప చేసేందుకు మహేశ్వరం పో లీసులు నానా కష్టాలు పడాల్సి వచ్చింది. సిరిసిల్లాలోని 17వ బెటాలియన్ , మంచిర్యాల జిల్లా వద్ద గల బెటాలియన్ వద్ద కూడా జవాన్ల కుటుంబీకులు నిరసనకు దిగారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 442780
2nd Prize Rs.7000/- 89917
3rd Prize Rs.3500/-
33909 42857 51498 54892 56644
61693 68413 72129 89594 93295
4th Prize Rs.200/-
0207 1428 1842 2449 3145
5766 7240 8912 9380 9540
5th Prize Rs.100/-
0473 0563 1044 1938 2666
3498 5182 7660 9394 9645
6th Prize Rs.50/-
0411 1275 3550 4877 7035 8853
0488 1377 3637 4931 7156 8982
0540 1447 3652 4961 7306 9032
0577 1502 3735 4966 7752 9165
0643 1751 3799 5306 7762 9205
0722 1863 3885 5544 7766 9239
0833 1951 3899 5571 7893 9278
0843 1982 3979 5614 7896 9320
0910 2124 4004 5678 8218 9328
0954 2601 4033 5977 8347 9432
1176 2675 4058 6008 8391 9513
1190 2745 4094 6028 8425 9607
1197 2772 4201 6165 8449 9692
1219 3185 4592 6243 8521 9742
1223 3242 4765 6834 8616 9817
1268 3453 4818 6860 8739
1269 3541 4829 7017 8833

SINGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 698051
2nd Prize Rs.7000/- 58357
3rd Prize Rs.3500/-
04803 08668 19544 26975 32392
44090 47605 63307 80704 86805
4th Prize Rs.200/-
0040 2112 3645 6102 6520
6866 8285 8426 8715 9787
5th Prize Rs.100/-
0548 0582 1231 1444 3470
4195 4654 4680 6673 7999
6th Prize Rs.50/-
0049 2002 3494 5619 7057 8507
0170 2058 3551 5736 7252 8906
0178 2065 3635 5898 7414 9128
0211 2083 3844 6106 7445 9246
0249 2109 3975 6113 7497 9302
0590 2247 4170 6260 7498 9400
0615 2285 4209 6290 7535 9419
0834 2405 4502 6392 7548 9451
0937 2496 4697 6413 7851 9472
1177 2558 4844 6490 7868 9480
1198 2630 4912 6527 7875 9641
1391 2743 4998 6665 7899 9689
1576 2769 5106 6789 8034 9741
1619 3020 5141 6820 8085 9768
1773 3119 5168 6838 8305 9827
1834 3243 5176 6977 8333
1980 3378 5260 7025 8392

KUIL SERIES Dr No:17
1st Prize Rs.100000/- 275588
2nd Prize Rs.7000/- 10227
3rd Prize Rs.3500/-
04568 06528 11511 21124 25714
25998 69360 75194 83570 84374
4th Prize Rs.200/-
0070 1926 3806 4101 5418
5595 6524 7231 7912 9234
5th Prize Rs.100/-
0015 0449 1520 2161 2420
4846 5324 6719 7068 8384
6th Prize Rs.50/-
0074 1910 3729 5242 7738 8873
0139 2002 3812 5244 7760 8874
0173 2043 3827 5292 7809 9126
0192 2116 3915 5321 7944 9130
0334 2572 4018 5422 7949 9131
0339 2629 4282 5473 8093 9229
0506 2686 4290 5856 8143 9308
0512 2950 4478 5879 8164 9335
0675 2993 4674 6037 8168 9423
0735 3036 4678 6139 8281 9472
0880 3167 4764 6205 8533 9526
0900 3196 4774 6616 8593 9592
1211 3238 5086 6720 8596 9660
1334 3360 5100 7190 8694 9714
1471 3579 5143 7276 8726 9762
1731 3598 5202 7315 8767
1743 3682 5240 7621 8855

ROSA SERIES Dr No:17
1st Prize Rs.100000/- 492401
2nd Prize Rs.7000/- 65926
3rd Prize Rs.3500/-
14448 49928 53693 59772 74390
82444 82662 83904 85715 97763
4th Prize Rs.200/-
0248 0446 1531 2387 2441
2965 4602 4761 7238 8771
5th Prize Rs.100/-
0366 2163 3021 3476 3616
5055 5069 5819 5920 6444
6th Prize Rs.50/-
0023 2008 3545 5327 7229 8874
0241 2112 3848 5390 7246 8922
0337 2187 3906 5494 7376 9042
0645 2356 4005 5514 7670 9110
0715 2374 4143 5532 7751 9245
0805 2521 4151 5669 7838 9353
0885 2555 4304 5834 7946 9380
0921 2605 4324 5846 8087 9436
0982 2613 4383 6187 8129 9768
1156 2630 4531 6220 8325 9795
1326 2853 4702 6348 8357 9813
1352 3000 4822 6522 8650 9837
1372 3115 4893 6556 8653 9914
1394 3135 5006 6600 8708 9915
1423 3269 5086 6982 8716 9987
1458 3437 5104 7066 8803
1497 3483 5148 7176 8854

KUMARAN SERIES Dr No:17
1st Prize Rs.100000/- 524596
2nd Prize Rs.7000/- 43425
3rd Prize Rs.3500/-
44945 47902 54657 57145 68145
77035 80117 84959 89827 98887
4th Prize Rs.200/-
0515 1307 1355 1624 2527
3829 4160 6797 8979 9357
5th Prize Rs.100/-
1544 1867 3528 3917 6364
7318 8264 9135 9450 9558
6th Prize Rs.50/-
0011 1781 3697 5716 7274 9065
0110 1935 3723 5983 7548 9110
0312 1982 3754 6012 7710 9113
0447 2192 3791 6017 7734 9152
0550 2241 3900 6024 7809 9207
0725 2348 4023 6129 7854 9340
0743 2583 4233 6183 7909 9378
0819 2625 4461 6215 7968 9419
1060 2740 4538 6267 8250 9438
1211 2793 4895 6427 8428 9621
1268 2978 5045 6495 8482 9630
1372 3094 5055 6501 8530 9661
1390 3272 5152 6513 8578 9700
1506 3500 5464 6633 8587 9794
1740 3547 5637 6784 8641 9962
1751 3584 5654 6796 8689
1764 3646 5665 7269 8698

VISHNU SERIES Dr No:17
1st Prize Rs.100000/- 473194
2nd Prize Rs.7000/- 85232
3rd Prize Rs.3500/-
01145 08143 17841 21321 37578
51522 67194 89130 95461 97842
4th Prize Rs.200/-
0087 1671 1777 3923 5845
7499 8378 9869 9925 9982
5th Prize Rs.100/-
1196 1655 2646 4358 4709
4814 7745 8568 8856 9997
6th Prize Rs.50/-
0028 1553 3163 4976 6572 7982
0231 1592 3324 4995 6678 8127
0256 1696 3329 5065 6682 8178
0349 1701 3343 5191 6733 8504
0468 1758 3488 5320 6815 8592
0506 1831 3495 5403 6999 8626
0602 1861 3519 5488 7146 8788
0705 1943 3807 5565 7217 8792
0717 2103 3852 5761 7364 9039
0745 2149 4030 5829 7424 9257
0830 2371 4083 5866 7516 9263
1050 2386 4239 5880 7749 9313
1180 2593 4278 6057 7757 9346
1229 2664 4333 6110 7818 9928
1303 2665 4463 6190 7821 9963
1339 2926 4696 6210 7931
1537 3013 4936 6370 7970

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/10/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:17
1st Prize Rs.100000/- 518589
2nd Prize Rs.7000/- 45546
3rd Prize Rs.3500/-
04212 42927 72387 78846 81224
87236 87620 92228 95866 97307
4th Prize Rs.200/-
0611 3367 3768 5350 6296
6582 7493 7784 8252 9621
5th Prize Rs.100/-
0215 0236 2173 2592 2626
2670 5192 6835 7009 9685
6th Prize Rs.50/-
0026 2039 3848 5147 6847 8214
0235 2382 3901 5164 6973 8450
0309 2392 3979 5240 7036 8461
0594 2404 3985 5334 7176 8752
0635 2573 4233 5381 7282 8898
0796 2720 4300 5454 7315 9007
1289 2842 4358 5466 7421 9070
1290 3084 4516 5629 7563 9111
1443 3097 4584 5676 7592 9133
1481 3183 4621 5724 7760 9172
1505 3249 4800 5987 7771 9324
1558 3261 4892 6015 7785 9698
1618 3298 4893 6100 7874 9705
1639 3487 4898 6239 7889 9739
1807 3629 4915 6375 7938 9906
1833 3696 5109 6803 8192
1970 3797 5110 6834 8196

THANGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 631224
2nd Prize Rs.7000/- 51076
3rd Prize Rs.3500/-
09865 21847 37821 54161 62098
84783 87883 88138 92438 99273
4th Prize Rs.200/-
0330 1643 2592 2717 3153
3647 6376 6417 6719 6990
5th Prize Rs.100/-
0783 2963 4586 4652 5694
6694 6716 7947 8738 9888
6th Prize Rs.50/-
0002 1266 2833 4541 6152 8342
0043 1324 2840 4553 6464 8352
0217 1389 3066 4611 6493 8504
0244 1419 3100 4824 6507 8567
0266 1536 3152 4964 6556 8576
0520 1594 3223 5213 6796 8716
0529 1608 3224 5302 6802 8765
0608 1737 3251 5315 6824 8827
0708 1771 3402 5333 6994 8973
0806 1888 3476 5387 7046 8986
0833 2094 3505 5434 7175 9169
1001 2121 3812 5546 7350 9646
1008 2160 4102 5708 7626 9648
1026 2401 4252 5828 7634 9781
1044 2549 4318 5946 7693 9903
1066 2565 4330 6097 7709
1156 2599 4486 6120 8298

ABBLE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 947916
2nd Prize Rs.7000/- 77616
3rd Prize Rs.3500/-
09657 30372 36906 43215 55915
57500 62451 68107 77645 88699
4th Prize Rs.200/-
0108 1456 2172 3629 5821
5865 6630 7322 8600 8857
5th Prize Rs.100/-
2340 3019 3152 3653 6680
6945 7895 7934 8372 9207
6th Prize Rs.50/-
0094 2419 4332 5578 6771 8078
0178 2463 4363 5861 6871 8081
0279 2607 4400 5896 6938 8240
0379 2656 4519 6003 7052 8263
0390 2676 4592 6024 7263 8750
0501 2886 4597 6167 7328 8773
0588 2925 4636 6271 7355 8811
1133 3143 4668 6318 7435 8841
1145 3224 4875 6324 7455 9111
1182 3227 4954 6421 7530 9130
1194 3236 4966 6441 7606 9293
1198 3465 5064 6498 7689 9463
1510 3536 5093 6505 7744 9512
1541 3958 5149 6573 7752 9524
1574 4026 5203 6609 7833 9566
1941 4075 5298 6633 7947
2384 4301 5365 6641 8035

NALLANERAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 781638
2nd Prize Rs.7000/- 95547
3rd Prize Rs.3500/-
00527 07474 18983 25528 29468
52369 55426 67545 87466 99015
4th Prize Rs.200/-
0148 0253 2322 3690 4433
4527 6416 7927 8788 8850
5th Prize Rs.100/-
1060 1189 4373 4765 5290
6614 7219 7996 8441 8567
6th Prize Rs.50/-
0309 1507 3162 5144 6804 8056
0395 1633 3491 5251 7071 8107
0461 1754 3508 5314 7123 8254
0491 1799 3629 5343 7246 8372
0523 1818 3711 5420 7284 8411
0551 2172 3717 5729 7317 8560
0707 2179 3733 5863 7352 8832
0754 2353 3786 5973 7477 8889
0790 2483 3846 6012 7482 9118
0856 2507 4045 6076 7551 9409
0873 2703 4051 6153 7606 9596
1079 2707 4234 6179 7700 9627
1172 2716 4542 6429 7776 9700
1244 2784 4680 6458 7779 9830
1344 2876 4854 6490 7847 9925
1421 2914 5051 6596 7886
1495 3012 5101 6710 8001

SWARNALAXMI SERIES Dr No:17
1st Prize Rs.100000/- 532318
2nd Prize Rs.7000/- 87419
3rd Prize Rs.3500/-
19458 19889 21797 32783 43179
54582 65246 65812 76738 98708
4th Prize Rs.200/-
0647 1580 1975 2001 2103
2176 2824 5006 8151 8923
5th Prize Rs.100/-
0366 0421 0635 1372 1844
3826 3854 6256 7493 7603
6th Prize Rs.50/-
0143 1584 3287 5160 6954 8735
0192 1731 3361 5278 6991 8737
0222 1823 3522 5284 7209 8738
0357 1983 3540 5638 7301 8759
0451 2016 3962 5664 7380 8767
0697 2322 4101 5687 7686 8877
0885 2478 4132 5845 7713 8929
0980 2532 4155 5962 7770 9190
0995 2573 4283 6174 7943 9455
1020 2607 4499 6367 8076 9490
1073 2670 4537 6402 8116 9626
1094 2773 4617 6648 8226 9640
1114 2944 4735 6795 8396 9679
1150 2987 4826 6799 8523 9925
1277 3055 4835 6863 8625 9964
1356 3078 4836 6879 8656
1454 3273 5104 6942 8701

LION SERIES Dr No:17
1st Prize Rs.100000/- 218199
2nd Prize Rs.7000/- 42773
3rd Prize Rs.3500/-
18956 29453 42148 53314 53603
64386 75569 86626 97204 97480
4th Prize Rs.200/-
1031 4743 5069 5145 5361
5706 6031 6363 8012 8757
5th Prize Rs.100/-
0017 0464 2202 3391 4829
5080 6818 7245 7247 8575
6th Prize Rs.50/-
0220 1721 3283 4945 6504 8574
0354 1816 3295 4994 6566 8674
0484 1820 3339 5208 6707 8933
0594 1903 3496 5244 6811 8952
0649 2020 3508 5351 6863 8964
0693 2129 3696 5499 7294 8965
0803 2151 3775 5638 7374 9069
0820 2164 3808 5671 7375 9099
0824 2177 4003 5690 7543 9214
0862 2423 4219 5831 7590 9384
1026 2565 4220 6202 7681 9520
1125 2788 4308 6206 7720 9648
1127 2817 4339 6254 7766 9720
1290 2945 4719 6261 7856 9770
1338 2970 4790 6369 8061 9947
1394 3105 4937 6380 8228
1586 3204 4939 6384 8413

# తెలంగాణలో పెరగనున్న విద్యుత్ ఛార్జీలు

## విద్యుత్ భారం వెయ్యికోట్ల పైనే!

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణలో త్వరలో కరెంట్ చార్జీలు మోత మోగనున్నాయి. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు సవరించాలని పంపిణీ సంస్థలు ప్రతిపాదిం చాయి. ఇందువల్ల వివిధ కేటగిరీలకు చెందిన వినియోగదారులపై దాదాపు 1,000 కోట్ల రూపాయల మేర భారం పడనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గృహోపయోగ కనెక్షన్లకు నెలకు 300 యూనిట్లు దాటి ఎక్కువ యూనిట్లు కరెంటు వాడితే స్థిర ఛార్జిని 10 రూపాయల నుండి 50 రూపాయలకు పెంచాలని నిర్ణయించాయి. ఇందువల్ల అదనంగా సుమారు 328 కోట్ల రూపాయల మేర ఆదాయం వస్తుందని అంచనా వేశాయి. అలాగూ హైటెన్షన్ వినియోగదారులకు 11 కెవీ కనెక్షన్ స్థాయిలోనే 33 కెవీ, 132 కెవీ కనెక్షన్లకు విద్యుత్ చార్జీలను పెంచి వసూలు చేయనున్నట్లు తెలిపాయి.

ఈ ప్రతిపాదలనపై ఇప్పటికే తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ విచారణను కూడా పూర్తి చేసింది. ఈ నేపధ్యంలో ఇతర రాష్ట్రాలతో కరెంటు చార్జీలను పోలుస్తూ విద్యుత్ పంపిణీ సంస్థలు తాజాగా మరో నివేదికను అంద చేశాయి. ఇక్కడి కంటే మహారాష్ట్ర, కర్నాటక, ఉత్తరప్రదేశ్, తమిళనాడులో స్థిర చార్జీలు అధికంగా వసూలు చేస్తున్నాయని తెలిపాయి. ఇక లోటెన్షన్ వాణిజ్య కేటగిరీ కనెక్షన్లకు తెలంగాణలో ప్రస్తుతం 70 రూపాయలు వసూలు చేస్తుండగా, దాన్ని 150 రూపాయలు పెంచి ప్రతిపాదించాయి. ఇక హెచ్‌టి పరిశ్రమల కనెక్షన్లకు సంబంధించి రాష్ట్రంలోని ఈ సర్వీసులకు 11 కెవీకి యూనిట్‌కు 7.65 రూపాయలు, 33 కెవీకి 7.15 రూపాయలు, 132 కెవీకి 6.65 రూపాయలు చొప్పున విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రస్తుతం వసూలు చేస్తున్నాయి. ఇకపై ఈ మూడు కేటగిరీలకు యూనిట్ కరెంటుకు 7.65 రూపాయలకు పెంచనున్నట్లు పేర్కొన్నాయి. హెచ్‌టి వాణిజ్య కనెక్షన్ల స్థిర ఛార్జి విషయంలో రాష్ట్రంలో ప్రస్తుతం 475 రూపాయలు వసూలు చేస్తుండగా, దాన్ని 500 రూపాయలకు పెంచనుంది. ఇలా హెచ్‌టి చార్జీల పెంపుతో 700 కోట్ల రూపాయల మేర అదనంగా ఆదాయం వస్తుందని తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ అంచనా వేశాయి.

# శ్రీవారి దర్శనంలో కొత్త సంస్కరణలు!

>> మంది భక్తులు దేవుని దర్శనం చేసుకున్నారు. ఈ గణనీయమైన భక్తుల సంఖ్యను పరిశీలిస్తే భారీ వర్షాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు కొనసాగుతున్నాయి. దీంతో కొండకు చేరుకునే భక్తుల సంఖ్యకూడా కొంత ఎక్కువగానే ఉన్నారు. అయితే తిరుమలలో 60వేలమంది కంటే తక్కువ భక్తులు ఉంటే లఘుదర్శనం అమలుచేసే వెసలుబాటు ఉంటుంది. కానీ టిటిడి ఆలయ అధికారులు పాతపద్ధతిలో సులభంగా క్యూలైన్ల మార్చడం తలనొప్పిగా భావిస్తూ భక్తులు నామ మాత్రంగా ఉన్నా మహాలఘునే అమలుచేసేస్తు న్నారు. దీనివల్ల సామాన్యభక్తులు ఏదో క్షణకాలం పాటు ఇష్టదైవాన్ని, వడ్డీకాసులవాడిని దర్శనం చేసుకున్నామనే సంతృప్తి మిగుల్చుకుంటున్నారు. రోజువారీగా తిరుపతిలోని ఆఫ్‌లైన్ కౌంటర్లలో 25వేల వరకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తున్నారు. కాలినడక భక్తులకు 15వేల దివ్యదర్శనం టోకెన్లు పొందుతున్నారు. అయినా భక్తులు సంఖ్య టోకెన్ల కోసం ఎక్కడా తగ్గడంలేదు. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య పెరిగిందని టిటిడి అధికారుల గణాంకాలు. రోజువారీగా 80వేలమంది వరకు వస్తున్న భక్తుల రద్దీకి తగ్గట్లు మరింత వేగంగా, సౌకర్యవంతంగా స్వామివారి దర్శనం చేయించేందుకు చూడను న్నారు. సమయనిర్దేశిత సర్వదర్శనం టోకెన్లు, కాలినడక భక్తులకు సౌలభ్యంగా దివ్యదర్శనం టోకెన్ల ద్వారానే సకాలంలో త్వరితగతిన శ్రీవారి దర్శనం చేయించే వెసలుబాటు ఉంటుందని భావిస్తున్నారు.

దీనివల్ల తిరుమలకు చేరుకుని గదులు పొందే భక్తుల సంఖ్య కూడా తక్కువగానే ఉంటారు. సాధారణరోజుల్లోనే భక్తుల సంఖ్య మోస్తరుగా ఉంటే వారాంతం, ప్రత్యేక పర్వదినాల్లో లక్షవరకు చేరుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-10-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
అశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
ఏకాదశి పూర్తి
మఖ మ.12.23
వర్జ్యం : రా.9.23-11.11
దు.సా.4.10-4.56
శుభసమయం : ఉ.7.30-8.30,
(2)5.50-6.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సేవకార్యక్రమాలపై ఆసక్తి చూపుతారు.

**వృషభం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. గృహం, వాహనాలు కొనుగోలు యత్నాలు కలిసి వస్తాయి.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన చికాకులు కొంతవరకు తొలగుతాయి. ఉద్యోగులు ఉన్నతహోదాలు పొందుతారు.

**కర్కాటకం :** రాజకీయ, కళారంగాల వారికి యోగదాయకం. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**సింహం:** కాంట్రాక్టులు దక్కించు కొంటారు. సంతానానికి నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**కన్య :** సోదరులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కోర్టుకేసుల నుండి బయటపడతారు. ఆకస్మిక ప్రయాణాలు.

**తుల :** తండ్రి ద్వారా ఆస్తిలాభం పొందుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. పలుకుబడి పెరుగుతుంది.

**వృశ్చికం:** సంఘంలో గౌరవం పొందుతారు. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు.

**ధనుస్సు:** స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**కుంభం:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం కొంత ఊరట చెందుతారు. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**మీనం :** మీ ప్రతిభా పాటవాలు వెలుగు లోకి వస్తాయి. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

27-10Pg3exHMNWJQE.qxdo/p:27-10Pg3exHMNWJQE.qxd 1/1/02 6:47 AM Page 1





## టెంకాయతోపు సమీపంలో ఘోర ప్రమాదం

# రెండు లారీలు ఢీ

### - డ్రైవర్ సజీవ దహనం

**పెళ్లకూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం టెంకాయతోపు సమీపంలోని జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కొరియర్‌తో వెళుతున్న లారీ మరో లారీని ఢీకొన్న ఈ ప్రమాదంలో లారీడ్రైవర్ సజీవన దహనమయ్యాడు. వివరాలిలా ఉన్నాయి. కర్ణాటకలోని హోసూర్ నుంచి కోల్‌కతాకు వెళుతున్న కొరియర్ లారీ పూతలపట్టు నుంచి రాజమండ్రికి కూల్‌డ్రింక్స్‌తో వెళుతున్న మరో లారీని వెనుకవైపు ఢీకొంది. ఈ ప్రమాదంలో కొరియర్ లారీలో మంటలు చెలరేగాయి. దీంతో కొరియర్ లారీ డ్రైవర్ ఫిరోజ్ (27) సజీవ దహనమయ్యాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పెళ్లకూరు ఎస్ఐ నాగరాజు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే లారీడ్రైవర్ ఫిరోజ్ మంటల్లో చిక్కుకొని మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నాడు టిడిపిని ఓడించడానికి ప్రయత్నించారు.. నేడు ఆన్‌లైన్లో సభ్యత్వానికి దరఖాస్తులు చేస్తున్నారు




సభ్యత్వ నమోదు ప్రచారంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

> శ్రీకాళహస్తి రాష్ట్రంలోనే నంబర్ వన్ కావాలి!
> ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 26 ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఓడించటానికి వ్యూహాలు పన్నిన వారు, శత విధాలా ప్రయత్నించిన వారు నేడు ఆన్‌లైన్లో తెలుగుదేశం సభ్యత్వం కోసం దరఖాస్తులు చేసుకోవటం గమనించదగ్గ విషయం అని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు శనివారం ఆయన పార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న పార్టీ తెలుగుదేశం అన్నారు. రాష్ట్రంలోనే సభ్యత్వ నమోదులో శ్రీకాళహస్తి మొదటి స్థానంలో ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు. ప్రతి ఇంటిపై తెలుగుదేశం జెండా ఎగరాలని పిలుపు నిచ్చారు. పార్టీ సభ్యత్వం రూ.100 చెల్లించి చేరితో అలాంటి వారికి ఆపద సమయంలో రూ.5లక్షల ఆర్థిక వెసులుబాటు కల్గుతుందని వివ రించారు. నేడు ప్రతి ఒక్కరికి వైద్య సదుపాయాలు అవసరమౌతున్నాయని తెలిపారు. కాబట్టి ప్రమాద భీమా ద్వారా తెలుగుదేశం పార్టీ ఆదుకుంటుందని సుధీర్‌రెడ్డి వివరించారు.

**సభ్యత్వం కోసం వైకాపా శ్రేణులు ఉత్సాహం:** శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల నాడిని చూసిన వైకాపా నాయకులు తెలుగుదేశం సభ్యత్వం కోసం ప్రాకులాడుతున్నారని ఉత్సాహం చూపుతున్నారని వివరించారు. నియోజకవర్గంలో ఐదేళ్ళ పాటు అత్యూత్సాహంతో తెలుగుదేశం నాయకుల మీద అక్రమ కేసులు నమోదు చేసారు. నేడు ఆన్‌లైన్లో తెలుగుదేశం సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. సామాజిక మాద్యమాల్లో ప్రచారం చేసుకుంటూ తాము అధికార పార్టీ అనుయాయులమని అధికారులను, ప్రజల్ని మభ్య పెట్టెందుకు ప్రయత్నిస్తున్నారని అలాంటి ప్రమాదకర పరిస్థితిని పార్టీ గుర్తిస్తుందన్నారు. సభ్యత్వ నమోదులో పార్టీ అధిష్టానం జాగ్రత్తగా వ్యవహారిస్తుందని సుధీర్‌రెడ్డి అన్నారు. వైకాపా నాటకాలాడుతూ తాము అధికార పార్టీ అని చెప్పుకుంటూ ఇసుక అక్రమ రవాణా, మద్యం, భూకుంభకోణాల కేసుల నుంచి తప్పించు కొనుటకు ప్రయత్నిస్తూ తెలుగుదేశం పార్టీకి అవినీతి మరకలు అంటిస్తున్నారని ఈ ప్రమాదాలను గుర్తించాలని సుధీర్‌రెడ్డి కోరారు. కార్యక్రమాల్లో పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయ కుమార్ నాయుడు, చెంచయ్య నాయుడు, చలపతి నాయుడు, జయచంద్రనాయుడు, కంఠారమేష్ పాల్గొన్నారు.

## కర్నూలు కార్యాలయంలో రాష్ట్ర విద్యుత్ ప్రణాళికపై చర్చ

### లక్ష్యాలను కమిటీకి వివరించిన ప్రధాన కార్యదర్శి విజయానంద్

**విజయవాడ అక్టోబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విద్యుత్ సమన్వయ ఫోరమ్ సమావేశం విద్యుత్ నియంత్రణ మండలి-కర్నూలు కార్యాలయంలోని సమావేశ మందిరంలో చైర్మన్ జస్టిస్ సి వి నాగార్జున రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆర్థిక సంవత్సరం 2024-25 నుండి 2028-29 వరకు అమలు చెయ్యబడే రాష్ట్ర విద్యుత్ ప్రణాళికపై చర్చ జరిగింది. విజయానంద్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఇంధన శాఖ మరియు సి ఎం డి/ ఏ పి ట్రాన్స్కో రాష్ట్ర విద్యుత్ ప్రణాళిక యొక్క ముఖ్య ఉద్దేశ్యాలను లక్ష్యాలను కమిటీ కి వివరించారు. ఈ రాష్ట్ర విద్యుత్ ప్రణాళికను ప్రభుత్వం ఇప్పుడు ఇవ్వబోయే ప్రతిష్టాత్మకమైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ లోని ముఖ్య అంశాలను కూడా పరిగణలోకి తీసుకుని కావలసిన మార్పులు చేయాలని రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ జస్టిస్ నాగార్జున రెడ్డి సూచించారు. రాష్ట్ర విద్యుత్ ప్రణాళికపై ఈ కొత్త సమీకృత స్వచ్ఛ ఇంధన పాలసీ యొక్క ప్రభావం చాలా ఉండగలదని దానివల్ల ప్రస్తుత ప్రణాళికను పున:సమీక్షించాల్సిన అవసరం ఎంతైనా వుంది అని చైర్మన్ చెప్పారు. రాష్ట్రము లోని విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతి సంవత్సరం డిసెంబర్ నెల చివరికల్లా తదుపరి ఆర్థిక సంవత్సరానికి అమలు అయ్యే కాస్ట్ డేటా కు నియంత్రణ మండలి యొక్క అనుమతి, నిబంధనల ప్రకారం తీసుకోవాలసి వుందని తెలిపారు. పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో విద్యుత్ పరికరాల అంచనా వ్యయాలు ఎక్కువగా ఉన్నాయని వాటిని అదుపు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ ఆదేశించారు. ప్రతి విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో విద్యుత్ నియంత్రణ మండలి తరపున ఒక ప్రత్యేక అధికారి నియమించాలని వారు సంస్థ పరిధిలో లైన్లు, ఉప కేంద్రాలు తనిఖీ చేసి , భద్రతా చర్యల నిమిత్తం తగు సూచనలు సలహాలు చేస్తారని వాటిని కమిషన్ ఆదేశాలు గా బావించి పంపిణీ సంస్థలు అమలు చెయ్యాల్సి వుంటుందని చైర్మన్ వెల్లడించారు. పంపిణీ సంస్థలు వినియోగదారుల సేవయే పరమావధిగా భావించి పూర్తి అంకిత భావంతో పని చెయ్యాలని నియంత్రణ మండలి ఎప్పుడూ పంపిణీ సంస్థలను మెరుగైన వినియోగదారుల సేవలు అందించే విషయంలో బలోపేతం చేస్తుం టుందని చైర్మన్ తెలిపారు. విద్యుత్ నియంత్రణ మండలి నుంచి ఠాకూర్ రామ సింగ్ మెంబర్ టెక్నికల్ పి వెంకట రామ రెడ్డి మెంబర్ ఫైనాన్స్ , చక్రధర్ బాబు ఎం డి జెన్కో పంపిణీ సంస్థల సీఎండీ లు పట్టం షెట్టి రవి , సంతోష్ రావు, జేఎండీ ఏ పి ట్రాన్స్కో కీర్తి చేకూరి , కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఎన్ టి సి, సెకి ప్రతినిదులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో 78,905 మంది ఓటర్లు




దక్షిణ మధ్య రైల్వే చిత్రపటం

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 26,ప్రభాతవార్త** రానున్న డిసెంబరులో జరుగనున్న రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 78,905మంది రైల్వే సిబ్బంది(ఓటర్లు) తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. డిసెంబరు 4,5,6వ తేదీల్లో జరుగనున్న రైల్వే రాహస్య బ్యాలట్ ఎన్నికలు-03లో జోన్ పరిధిలోని సికింద్రాబాద్ డివిజన్‌లో 21,178మంది ఓటర్లు ఉండగా,విజయవాడ డివిజన్‌లో 17,583మంది,గుంతకల్లు డివిజన్‌లో 14,453మంది,హైదరాబాద్ డివిజన్‌లో 6,814మంది,నాందేడ్ డివిజన్‌లో 5,252మంది,గుంటూరు డివిజన్‌లో 4,502మంది,జోనల్ ప్రధాన కేంద్రమైన రైల్ నిలయంలో 2,950మంది,లాలాగూడ వర్క్‌షాపులో 2,829మంది,గుంటుపల్లి వర్క్‌షాప్‌లో 1,998మంది,తిరుపతి సిఆర్ఎస్ వర్క్‌షాప్‌లో 1,346మంది చొప్పున మొత్తం డివిజన్‌లు,వర్క్‌షాపులలో కలిపి 78,905మంది రైల్వే సిబ్బంది(ఓటర్లు) తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## రైల్వేలో ముగిసిన కార్మిక సంఘాల నామినేషన్ల గడువు

### - నామినేషన్లు దాఖలు చేసిన ఆరు కార్మిక సమాఖ్యల అనుబంధ సంఘాలు
### - ధరావత్తు రూపంలో రైల్వేకు రూ.3లక్షల ఆదాయం

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 26,ప్రభాతవార్త** దేశవ్యాప్తంగా రానున్న డిసెంబరు 4,5,6వ తేదీల్లో జరుగనున్న రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో నామినేషన్ల గడువు ముగిసేనాటికి దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం ఆరు కార్మిక సంఘాలకుగాను ఆరు నామినేషన్లు దాఖలు అయ్యాయి. దీంతో డిపాజిట్లు రూపేన మొత్తం రూ.3లక్షలు రైల్వే ఖజానాకు రాబడి వచ్చింది. అఖిల భారత రైల్వే కార్మిక సమాఖ్య అనుబంధ సంస్థ దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ఒకటి,నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేమెన్ కార్మిక అనుబంధ సంస్థ దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఒకటి,భారతీయ రైల్ మజ్దూర్ సంఘ్ అనుబంధ సంస్థ దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘ్ ఒకటి,ఎంఐఆర్‌యుటి అనుబంధ సంస్థ ఇండియన్ రైల్వే ట్రాక్ మెయింటైనర్ యూనియన్ ఒకటి, ఐఆర్ఎంయు తరుపున రైల్వే మజ్దూర్ యూనియన్ ఒకటి, హెచ్ఎంకెపి తరుపున ఆర్‌యుఎం ఒకటి చొప్పున మొత్తం ఆరు కార్మిక సంఘాల నుంచి ఆరు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఒక్కో నామినేషన్ దాఖలుకు ధరావత్తుగా రూ.50వేలు చొప్పున ఆరు నామినేషన్ల కు రూ.3లక్షలు ఎన్నికల్లో పోటీ చేసే కార్మిక సంఘాల అభ్యర్థులు ధరావత్తును చెల్లించారు.

## నేటి నుంచి ముత్యాలమ్మ జాతర

**గురజాల, అక్టోబరు 26 ప్రభాతవార్త:** గురజాల నగర పంచాయతీలో కొలువైన గ్రామ దేవత శ్రీముత్యాలమ్మ తల్లి కొలుపుల జాతర మహోత్సవం ఆదివారం నుంచి గురువారం వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు శనివారం తెలిపారు. ఆదివారం బియ్యం కొలతతో ఉత్సవాలను ప్రారంభించ నున్నట్లు చెప్పారు. గురువారం శిడిమానుతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ప్రజలు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కమిటి సభ్యులు కోరారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లా సాగునీటిపై ఐక్య పోరాటాలు

### - సిఎం చంద్రబాబుకు సమస్యలు నివేదించాలని నిర్ణయం
### - మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు
### - సాగునీటిపై సిపిఎం చర్చా వేదికలో తీర్మానాలు

**అనంతపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో జిల్లా సాగునీటి వనరుల అభివృద్ది కోసం జిల్లా మేధావులు, మీడియా ప్రతి నిధులతో స్థానిక ఎన్జీఓ హోంలో శనివారం సిపిఎం చర్చా వేదిక నిర్వహించింది. సాగుఈనటి సమస్యల సాధన కోసం రాజకీయాలకు అతీతంగా కలిసివచ్చే పార్టీలు, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, ఇతర వర్గాలతో కలిసి పాలక ప్రభుత్వపంఐ ఒత్తిడి తెచ్చే విధంగా ఐక్య పోరాటాలు నిర్వహజంచాలని సమావేశం నిర్వహించింది. సాగునీటి సమస్యలపై జిల్లా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలను కలిసి వివరించాలని సమావేశంలో వ్యక్తులు అభిప్రాయపడ్డారు. సిపిఎం నేతలు రాంభూపాల్, నల్లప్ప అధ్యక్షతన జరిగిన ఈ చర్చా వేదికలో ఈ క్రింది తీర్మాణాలు ఆమోదించారు. తీర్మాణాలు ఇలా ఉన్నాయి.. హెచ్ఎల్సీ ఆధునీకరణ పనులు సంవత్సరంలోపు పూర్తి చేయాలి, తుంగభద్ర డ్యాంకు కొత్తగేట్లను అమర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరపాలి, 6,300 క్యూసెక్కుల సామర్థ్యంతో హంద్రీనీవా కాలువ వెడల్పు చేయాలి, పంట కాల్వలు నిర్మాణం చేపట్టాలి, భైరవానితిప్ప ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు ఇవ్వాలి, యాడికి కాల్వ పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలి, స ు బ్బ రా య ్ ు సా గ ర్ రిజర్వాయర్‌కు నీరు విడుదల చేయాలి, పిఎబిఆర్‌కుడికాలువ ద్వారా చెరువులు నింపాలి, చెరువులు కుంటల పరిరక్షణ సంవత్సరం ప్రణాళిక రూపొందించి నిధులు కేటాయించాలి. చర్చ వేదికలో భవిష్యత్ కార్యచరణ ఇలా తీర్మానించారు. వాటి వివరాలు ఉన్నాయి. ఈ నెల చివరిలోపు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిని కలిసి బడ్జెట్ ప్రతిపాదనల్లో జిల్లా సాగునీటి పనుల కోసం నిధులు కేటాయించానలి కోరడం, వచ్చే నెల మొదటి వారంలో జిల్లాలోని ఎంఎల్ఏ, ఎంపిలను కలిసి వినతిపత్రం ఇవ్వడం, వచ్చే నెల మొదటి వారంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని జిల్లా మేధ్యావులు, మీడియా ప్రతినిధుల బృందం కలవడం, రైతులతో ప్రాజెక్టు వారీగా కమిటీలు వేయడం చర్చ వేదికలో రాజకీయ పార్టీలు, ప్రజా రైతు సంఘాలు, మేధావులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. చర్చ వేదికలో పాల్గొన్న వారిలో వి.రాంభూపాల్, డాక్టర్ గేయానంద్, ఎస్ఎం.బాషా, మానవ హక్కుల వేదిక చంద్రశేఖర్, సత్యబోస్, భానుజా, వికె.రంగారెడ్డి, లాయర్ అబ్దుల్ రసూల్, తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, గోవిందరాజులు, శ్రీనివాసరావు, భోగేశ్వర్‌రెడ్డి, రాహుల్, తిరుపాల్, ప్రభాకర్ ఫర్టిలైజర్ ప్రభాకర్‌రెడ్డి, ఓ.నల్లప్ప, బాలరంగయ్య, నాగేంద్ర, చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణమూర్తి, రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు, నాగమణి, చంద్రిక, రాయుడు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నేత రాంభూపాల్

## ఐఎఎస్ అధికారి అమోయ్‌కుమార్‌పై కొనసాగుతున్న ఫిర్యాదులు

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలో గతంలో పనిచేసి ప్రస్తుతం పశు సంవర్ధక శాఖలో వున్న ఐఎఎస్ అధికారి అమోయ్ కుమార్‌పై ఫిర్యాదు చేసేందుకు బాధితులు బషీర్‌బాగ్ లోని ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ కార్యాలయానికి క్యూ కడుతున్నారు. శనివారం నాడు పది మందికి పైగా బాధితులతో పాటు వారి వెంట మరికొందరు వచ్చి ఈడీ అధికారులకు తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశారు. అమోయ్ కుమార్ కలెక్టర్‌గా వున్న సమయంలో వట్టినాగులపల్లిలోని శం కర్ హిల్స్ ప్లాట్‌లో జరిగిన గోల్‌మాల్ వ్యవహారంపై ఇక్కడి ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం నాడు ఈడీ అధికారులకు సవివరంగా ఫిర్యాదు చేశారు. అప్పట్లో ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని అమోయ్ కుమార్ అనేక అక్రమాలకు పాల్పడ్డారని, 200 ఎకరాలను రియల్టర్లకు అక్రమ రిజిస్ట్రేషన్ చేశారని వారు తమ ఫిర్యాదులో తె లిపారు. తమకు అంతకు ముందే కేటాయించిన ప్లాట్లను తిరిగి ఎకరాలుగా మార్చి అడ్డగోలుగా రిజిస్ట్రేషన్ చేశారని, ఈ క్రమంలో రాత్రికి రాత్రి తప్పుడు పత్రాలు సృష్టించారని బాధితులు వాపోయారు. తాము 40 ఏళ్లుగా పొజిషన్‌లో వుంటే పోలీసులతో వెళ్లగొ ట్టే ప్రయత్నం చేశారని వారు ఆరోపించారు. సర్వే నంబర్ 111 నుంచి 179 వరకు 460 ఎకరాల భూమి వుందని వీటిపై 3300 మంది ప్లాట్ యజమానులు వుంటున్నారని, దాదాపు 30 వేల కో ట్ల రూపాయల విలువైన ఈ భూము లను అన్యాయంగా ఇతరులకు ధారాదత్తం చేశారని వారు వా పోయారు. ఈ గోల్‌మాల్‌లో ఒక్క అమోయ్ కుమార్ మాత్రమే నిందితుడు కాదని ఆయన వెంట మరి కొందరు పెద్దల పాత్ర వుందని, వానిపైనా విచారణ చేయాలని బాధితులు ఈడీ అధికారులకు ఫిర్యాదు చేశారు.

## నిర్మాణాలు లే అవుట్లు ఆన్ లైన్ అనుమతుల పోర్టర్‌లో మార్పులు

**విజయవాడ అక్టోబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** నిర్మాణాలు లే అవుట్లు ఆన్ లైన్ అనుమతుల పోర్టర్‌లో మార్పులు చేస్తున్న ప్రభుత్వం. సర్వర్ డేటా బదలాయింపులో భాగంగా పలు రోజుల పాటు సేవలు నిలిపివేత. వచ్చే నెల 4వ తేదీ వరకూ అందుబాటులో ఉండని ఎపిడిపిఎంఎస్ పోర్టల్ సేవలు. ప్రస్తుతం అమెజాన్ వెబ్ సర్వీసెస్ లో ఉన్న డేటాను స్టేట్ డేటా సెంటర్ కు బదలాయిస్తున్నాం. మైగ్రేషన్ లో భాగంగానే వెబ్ సైట్ నిలిపివేత. తిరిగి వెబ్ సైటన అందుబాటులోకి వచ్చిన తర్వాత భవన లే అవుటక్లకు యధావిధిగా ఆన్‌లైన్‌లో అను మతులు జారీ చేస్తాం.

ప్రజలు, బిల్డర్లు, డైవల పర్స్, ఇంజినీర్లు గమనించాలని కోరుతున్నాం.

# తిరుమల సమాచారం

## పనులు వేగవంతం చేయండి

### -ఎస్వీమ్యూజియం సందర్శనలో అదనపు ఇఒ చౌదరి



**తిరుమల,అక్టోబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆలయం తరహాలో భక్తులు ఎస్వీమ్యూజియం సందర్శించి అనుభూతిపొందేలా తీర్చిదిద్దుతున్న పనులను త్వరగా పూర్తిచేయాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్నారు. శనివారం ఎస్వీమ్యూజియం సందర్శించి పనులను, ఇక్కడ విగ్రహాలు, పురాతన వస్తువులు భక్తుల సందర్శనార్థం ఏర్పాటుచేస్తున్న వాటిని పరిశీలించారు. అంతా బావుందని, ఈ పనులు త్వరగా పూర్తిచేసి భక్తులకు అందుబాటులో తీసుకురావాలన్నారు. ఈ తనిఖీల్లో టిటిడి మ్యూజియం అధికారిణి విజయలక్ష్మి, డిప్యూటీ ఇఒ ఆశాజ్యోతి, ఇఇ 1 సుబ్రమణ్యం, పిఆర్ఒ నీలిమ పాల్గొన్నారు.

## ప్రజలందరిపై వెంకన్న ఆశీస్సులుండాలి శ్రీవారి సేవలో ప్రముఖులు



**తిరుమల,అక్టోబర్ 26ప్రభాత వార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ప్రముఖులు తెలిపారు. శనివారం కేంద్రమంత్రి శోభకరందలాజీ, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, సినీనటి ఐశ్వర్యరాజేశ్ ఉదయం తిరుమలకు చేరుకుని ఆలయంలోనికి వచ్చారు. విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలుఅందుకున్నారు.

## తిరుపతిలో మరో స్టార్‌హోటల్‌కు బాంబు బెదరింపు

### - నిశితంగా తనిఖీలు చేసిన బిడిటీమ్



**తిరుపతి,అక్టోబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ యాత్రాస్థలంతిరుపతిలో మరోసారి ఓ స్టార్ హోటల్‌కు బాంబు బెదిరింపు ఈ మెయిల్ రావడంతో యాజమాన్యం హడలిపోయారు. ఉన్నపళంగా శనివారం ఉదయం ఈ సంఘటన చోటుచేసుకోవడంతో తిరుపతిజిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాలతో తిరుపతి అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారి, తిరుపతి డిఎస్పీ జొన్నలగడ్డ వెంకటనారాయణ, సిఐలు రామ్‌కిశోర్, శ్రీనివాసులు తమతమ సిబ్బందితోబాటు బాంబుడిస్పోజల్ టీమ్‌లతో లీలామహాల్‌కూడలి సమీపంలోని ఆ హోటల్‌లోపల,వెలుపల నిశితంగా తనిఖీ చేశారు. ఎక్కడా కూడా బాంబులు లేవని తేల్చారు. తిరుపతిలో భద్రత విబాగం మరింత అప్రమత్తమైంది.అయితే ఇదే సమయంలో హోటళ్ళకు బాంబు బెదిరింపు ఈమెయిల్స్ వస్తుండటంతో హోంశాఖ మరింత తీవ్రస్థాయిలో తిరుపతి,తిరుమలలో భద్రతను పెంచేందుకు చూడాలని పలువురు యాత్రికులు కోరుతున్నారు. ఇప్పటికే రెండురోజుల క్రిందట తిరుపతిలోని ఐదు హోటళ్ళకు బాంబుబెదిరింపు ఈ మెయిల్స్ వచ్చిన విషయం విదితమే. హోటళ్ళకు, లాడ్జీలకు వస్తున్న యాత్రికులపై మరింతగా నిఘా ఉంచాలని, సిసికెమెరాలు నిశితంగా పర్యవేక్షిస్తూ ఉండాలని ఎస్పీ సుబ్బరాయుడు అధికారులను ఆదేశించారు.

## సొంతంగా నెయ్యితయారీకి సిద్ధమవ్వాలి

### - ఎస్వీగోశాల తనిఖీల్లో టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,అక్టోబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అవసరమైన స్వచ్ఛమైన నెయ్యిని సొంతంగా సమకూర్చుకునే దిశగా సిద్ధంకావాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని టిటిడి ఇఒ శ్యామలరావు అధికారులకు ఆదేశించారు. టిటిడి ఎస్వీగోశాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఇక్కడ పుష్పాలతో అగరబత్తీల తయారీ, నెయ్యిప్లాంట్ పనులు, ఫీడ్‌మిక్సింగ్ యూనిట్‌ను పరిశీలించారు. అగరబత్తీలకు మంచి డిమాండ్ ఉండటంతో మరింత నాణ్యతతో ఉండాలని సూచించారు. ఈ తనిఖీల్లో జెఇఒ గౌతమి, సిఇ సత్యనారాయణ, ఎస్ఇలు జగదీశ్వర్‌రెడ్డి, మనోహరం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## భక్తులను సురక్షితంగా గమ్యస్థానాలకు..

### - రవాణా విభాగంలో ఆయుధపూజలు



**తిరుమల,అక్టోబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** భక్తులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో టిటిడి రవాణావిభాగం సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అభినందించారు. ప్రతి ఏడాది విజయదశమి తరువాత టిటిడి రవాణావిభాగంలో వాహనాలకు పూజలు చేసి ఆయుధపూజ జరిపించడం ఆనవాయితీ. శనివారం తిరుమలలోని రవాణా విభాగంలో, స్థానిక వర్క్‌షాపులో వాహనాలను పుష్పగుచ్చాలు,అరటితోరణాలతో అలంకరించారు. సురక్షితంగా వాహనాలు నడిపి భక్తులకు సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రవాణావిభాగం జిఎం శేషారెడ్డి ,డిఐ భాస్కర్, విఎస్ఒ సురేంద్ర, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతిలోని రవాణా విభాగంలో టిటిడి ఇఒ శ్యామలరావు, జెఇఒ గౌతమి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వాహనాలను సుందరంగా అలంకరించారు.

## బొగ్గు గనుల సంప్రదింపుల సంఘం సభ్యుడిగా ఎంపి రవిచంద్ర

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** కేంద్ర బొగ్గు, గనుల శాఖ సంప్రదిం పుల సంఘం సభ్యునిగా తెలంగాణ ఎంపి వి రవిచంద్ర నియమితులయ్యారు. ఈ సంప్రదింపుల సంఘానికి ఛైర్మన్‌గా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి వ్యవహరిస్తారు.


**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**
**e-PROCUREMENT - Tender Notice**

| Sl. No | Tender Notice No | 118/2024-25/ to 131/2024-25 /NCAP/ General Funds/SE/EE |
|---|---|---|
| 1. | Scope of work | S&D VT Pump, Induction Motor, Llaying of CC Roads & Drains, S&D of LED Lights Engaging Security Guards, S&D of Lime & Providing of Display Screen etc., |
| 2 | No. of Works | 14 Nos. (Short Tender - 8 Nos, 14 Days- 6 Nos |
| 3. | Estimate Cost Ranging | Rs. 1.75 to 200.00 Lakhs |

Note : The details of tender may be seen on e - procurement market Place available @ https://tender.apeprocurement.gov.in

sd/- Commissioner, Municipal Corporation, Anantapuramu

# ధాన్యం కొనుగోలు కష్టాలు

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణలో ధాన్యం కొనుగోళ్ల సమస్యలు నానాటికీ పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు, వరదలు, తెగుళ్లను తట్టుకుని బయటపడ్డా, పండిన పంటను విక్రయించడం అన్నదాతలకు విషమ పరీక్షగా మారింది. ప్రస్తుతం మబ్బులు, వర్షాలు భయపెడుతుండటంతో రైతులు వరి మాసూళ్లను చేసి కొనుగోళ్ల కోసం పడికాపులు కాస్తున్నారు. వానాకాలం మార్కెటింగ్ సీజను ప్రారంభమై దాదాపు నెల రోజులు అవుతున్నా సరిపడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతాంగానికి ఆదిలోనే ఆటంకాలు ఎదురవుతున్నాయి. మరోపక్క కొనుగోలు చేసిన కేంద్రాల్లో ధాన్యం అమ్ముకునేందుకు సౌకర్యాలు, యాంత్రాలు, పరికరాలు లేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇదే సమయంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని దించుకునేందుకు మిల్లర్లతో పౌర సరఫరాల సంస్థ ఒప్పందం చేసుకోవాలి. కానీ ఇంత వరకూ ఎటువంటి ఒప్పందం లేదు. దీంతో కోతలు కోసిన ధాన్యాన్ని కల్లాలు, రోడ్ల మీదే రాశులుగా పోసి ఎదురుచూపులు చూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వానాకాలం సీజనులో 60.8 లక్షల ఎకరాల్లో వరిసాగు చేశారు. ఆసిఫాబాద్ జిల్లాలో 45వేల ఎకరాల్లో పూర్తిస్థాయిలో సన్నరకం ధాన్యాన్ని సాగుచేశారు. అలాగే రాష్ట్రంలోని మంచిర్యాల, మహబూబాబాద్, సూర్యాపేట్, నల్లగొండ, జగిత్యాల, కామారెడ్డి, నిజామాబాద్, పెద్దపల్లి తదితర జిల్లాల్లో వరిసన్నరకాలను అత్యధికంగా సాగు చేశారు. మొత్తంగా 60.8లక్షల ఎకరాల్లో సాగైన వరికి 146.70లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా. ఇందులో 91 లక్షల టన్నుల మేర కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా. ఇక ఈ ధాన్యంలో 50లక్షల టన్నుల మేర సన్నరకం ఉంటుందని భావిస్తోంది. ఇక మహబూబ్‌నగర్, ఖమ్మం, కామారెడ్డి, నల్లగొండ, భువనగిరి, సూర్యాపేట్, కరీంనగర్, నిజామాబాద్ వంటి జిల్లాల్లో ముందస్తుగా వరి సాగు చేయడంతో ఇప్పటికే 75 శాతం కోతలు పూర్తయ్యాయి. ఈ మార్కెటింగ్ సీజన్‌లో రాష్ట్రంలో 7,250 ధాన్యం కొనుగోలు కేంద్రాలు అవసరం అవుతాయని అంచనా. ఇందుకు గోనె సంచులు, తేమ కొలిచే పరికరాలు, తూకం తూసే యంత్రాలు తదితర వాటిని సమకూర్చాల్సి ఉంటుంది. అయితే ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2,600 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ 25 రోజుల్లో కొనుగోలు చేసింది దాదాపు 30 వేల టన్నులు మాత్రమే. ధాన్యం కొనుగోలు నిమిత్తం ముందుగానే అందుకు అవసరమైన వస్తువులను సమకూర్చాల్సి ఉండగా, ఇప్పటికీ అవి అందుబాటులోరాకి రాలేదు. కొనుగోలుకు అవసరమైన వస్తువుల కోసం మార్కెటింగ్‌శాఖ ద్వారా ఇప్పుడు టెండర్లు పిలవడం అధికారుల పనితీరుకు అద్దం



పడుతోంది. హాకా సంస్థ సుమారు 90 వేల టార్పాలిన్ల కొనుగోలుకు ఈ నెల 22న టెండర్లు పిలిచింది. ఇక ప్యాడీక్లీనర్లు, టార్పాలిన్లు, వేయింగ్ మిషన్లు, తేమ కొలిచేయంత్రాలు, సన్న గింజలను కొలిచే కాలిపర్స్ పరికాల కొనుగోలుకు ఆగ్రోస్‌సంస్థ ఈనెల 10న టెండర్లు పిలిచింది. ఈ టెండరు ప్రక్రియ నవంబరు నెలలో కాని పూర్తయ్యే పరిస్థితులు లేవు. ధాన్యం కొనుగోళ్లకు ముఖ్యంగా గోనె సంచులకు సివిల్ సప్లై సంస్థ 5న 7 కోట్ల పాత గన్నీ సంచులకు టెండర్లు పిలిచింది. ఇప్పటి వరకూ ఇది పూర్తి కాలేదు. అవి ఎప్పుడు వస్తాయి, కొనుగోలు కేంద్రాలకు ఎప్పుడు చేరతాయనేది అధికారులకే తెలియాలి. ఈ సీజనులో దాదాపు 22 కోట్ల గన్నీ సంచులు అవసరం అవుతాయని అంచనా. అయితే ఇందులో 7 కోట్లు పాత గన్నీ సంచుల కాగా, మిగిలినవి కొత్తవి కావాల్సి ఉంది. కానీ పాత గన్నీ సంచులకే టెండర్లు పిలిచారు. మరోపక్క గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు స్థలసమస్య వేధిస్తోంది. అరకొరకగా ఉన్న స్థలంలో ధాన్యం ఆరబోసేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మార్కెటింగ్ అధికారులు సరఫరా చేయకపోవడంతో ధాన్యం తడిసి పోకుండా టార్పాలిన్లను కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులకు అందించడం లేదు. దీనికి తగినట్లుగా గోనె సంచులు, లారీల సమస్య ఏటా వేధిస్తోంది. ధాన్యం కొనుగోళ్లకు సంచుల కొరత లేదంటూనే క్షేత్ర స్థాయిలో మాత్రం రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు సంచులే లేవనే నెపంతో వారంలో ఓ రోజు కొనుగోళ్లు నిలిపివేస్తున్నారు. లారీల కొరత కారణంగా కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను తరలించకపోవడంతో వర్షాలకు తడుస్తున్నాయి. మరోపక్క నల్లగొండ, ఆదిలాబాద్, ఖమ్మం, సిద్దిపేట్, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలను సరిపడా ప్రారంభించకపోవడంతో రైతులు దళారులు, మిల్లుల బాట పడుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకున్న కొన్ని మిల్లుల వద్ద అప్పుడే దోపిడీ మొదలైంది. కేంద్రం నిర్ణయించిన ధాన్యం మద్దతు ధర గ్రేడ్ ఎ రకాలకు క్వింటాలు రూ.2,320, సాధారణ రకాలకు రూ.2,300 గా ఉంది. సన్నాలకు ప్రభుత్వం రూ.500 బోనస్ నిర్ణయించడంతో ఈ రకాలకు క్వింటాలుకు రూ.2,800 చెల్లించాల్సి ఉంటుంది. అయితే తేమ శాతం ఎక్కువగా ఉందంటూ పలు మిల్లులల్లో కనీస మద్దతు ధర చెల్లించకుండా దోపిడీ చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల సమస్యలతో రైతులు మిల్లర్లు, దళారులను ఆశ్రయిస్తుంటే వారు మాత్రం తేమ శాతం పేరుతో క్వింటాకు 1,700వేల రూపాయల నుండి 1,900 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు. అలాగే ప్రభుత్వ కేంద్రాల్లో సన్న ధాన్యం కొనుగోళ్ల ప్రారంభం కాకపోవడంతో అప్పుల బాధలు తట్టుకోలేక పలువురు రైతులుసన్న ధాన్యం కూడా బోనస్ లేకుండానే అమ్ముకుంటున్నారు. ఫలితంగా రైతులు క్వింటాలుకు దాదాపు 400 రూపాయ నుండి వెయ్యి రూపాయల వరకూ నష్టపోతున్నారు. ఇదే సమయంలో మెదక్, గజ్వేలు సిద్దిపేట, చేర్యాల, నంగునూరు, దుబ్బాక తదితర ప్రాంతాల్లో ధాన్యం కొనుగోళ్ల వ్యవహారం గందరగోళంగా తయారైంది. కేంద్రాలు తెరిచినా ఇంకా మిల్లుల ఎంపికపై స్పష్టత రాకపోవడంతో కొనుగోళ్లు ముందుకు సాగడం లేదు. పంట చేతికొచ్చినా ప్రభుత్వ కేంద్రాల్లో కొనుగోళ్లు లేకపోవడంతో రైతులు దళారుల బారిన పడుతున్నారు. వర్షాలు గుబులు పుట్టిస్తుండటంతో ఆరబెట్టిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు నానా యాతనలు పడుతున్నారు. మెదక్ జిల్లా గజ్వేల్ మార్కెట్ యార్డులో ఈ నెల 3వ తేదీన కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినా ఇక్కడ ఇప్పటివరకూ ఒక సంచైనా కొనలేదు. మెదక్ జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని పంపించేందుకు జిల్లాలో సుమారు 140 మిల్లుల వరకూ సీఎంఆర్ కోసం ఎంపిక చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ధర తక్కువైనా వ్యాపారులకు విక్రయించుకుంటున్నారు. తేమ, సంచులు, హమాలీల పేరుతో కోతలు వేస్తూ వారు కొంటున్నారు. నిర్మల్ జిల్లాలో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం తరలించేందుకు ముందుగానే రవాణా వాహనాల టెండర్లను ఖరారు చేయాల్సి ఉండగా, దాన్ని జాప్యం చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఆలస్యంగా టెండర్ల ప్రక్రియను చేపట్టడంతో అందులో వివాదాలు రావడంతో ఈ వ్యవహారం కోర్టుకు చేరింది. ఇలా ధాన్యం అమ్ముకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. ●

రాష్ట్రంలో ధాన్యం అమ్ముకునేందుకు రైతులకు ఆదిలోనే కష్టాలు ప్రారంభమయ్యాయి. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం, గోనెసంచులు, కాంటాలు, తేమకొలిచే యంత్రాలు, సన్నరకాల గుర్తింపునకు అవసరమైన పరికరాలు, రవాణా, హమాలీలు తదితర సమస్యలు రైతులను వెంటాడుతున్నాయి. దీనికి తగినట్లుగా వాతావరణంలోమార్పు చోటు చేసుకోవడంతో రైతులు తమ ధన్యాన్ని కల్లాల్లోనే తక్కువ ధరలకు తెగనమ్ముకుంటున్నారు. వరి చేలు కోసి 20 రోజులు దాటినా ఇంతవరకూ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించ లేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చెందుతున్నారు. అక్కడక్కడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా వాటి వద్దఇంకా పూర్తి స్థాయిలో గన్నీ బ్యాగ్‌లు, తేమ కొలిచే యంత్రాలు వంటివాటిని ఏర్పాటు చేయకపోవడంతో ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగడంలేదు. దీంతో వడ్లను కల్లాలు, వ్యవసాయ మార్కెట్ యార్డులు, రోడ్లపై ఆరబోసుకుని వాటికి కావలికాస్తున్నారు. వర్షంపడితే ఎక్కడ ధాన్యం తడిసిపోతుందోనన్న ఆందోళనలతో దళారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా దళారులు, వ్యాపారులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో దళారులు నేరుగా కల్లాలో ధాన్యం కొనుగోలుకు దిగుతున్నారు. ధాన్యానికి 5కిలోల వరకూ కడ్తా తీస్తుండడంతో రైతులు నష్టపోతున్నారు. దీంతోపాటు రవాణా, కూలీ రేట్లను కలుపుకొని ధాన్యం కొనుగోలు చేసే సమయంలో క్వింటాలుకు సుమారు 400 రూపాయల నుండి వెయ్యి రూపాయల వరకూ రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి తప్పడంలేదు. ఈ విధంగా ఈ నెల మొదటివారం నుండి నిజామాబాద్, ఖమ్మం, ఆదిలాబాద్, జనగామ, సిద్దిపేట్, వరంగల్ తదితర జిల్లాల్లో దళారులు జోరుగా ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. వివిధ కారణాలు చెప్పి క్వింటాలుకు 4 నుండి 5 కిలోల వరకూ తరుగు తీస్తున్నారు.

# ఇక 'తన' కోసం!

**ఎ.వి.వి ప్రసాద్**

కేరళ

మొత్తానికి ఎన్నికల బరిలోకి దిగారు ప్రియాంకగాంధీ. కాంగ్రెస్ శ్రేణులు నిజానికి చాలా కాలం నుంచే ఆమె రాకకోసం ఎదురుచూస్తున్నాయి. ఏ ఎన్నికలు జరిగినా ఆమె పోటీ చేస్తారనే ప్రచారం కూడా విస్తృతంగా జరుగుతోంది. కానీ చివరికి ప్రచారానికే పరిమితమై ఎన్నికల రాజకీయాలకు దూరంగా ఉంటూవస్తున్నారు. నానమ్మ శ్రీమతి ఇందిరాగాంధీ పోలికలు ప్రియాంకలో ఎక్కువగా ఉన్నాయనీ, బరిలోకి దిగితే విజయావకాశాలు అధికంగా ఉంటాయనీ కాంగ్రెస్ సీనియర్ నేతలు సైతం ఆమెకు హితబోధ చేస్తూనే వచ్చారు. ముఖ్యంగా గత లోక్‌సభ ఎన్నికల్లో ఆమె కచ్చితంగా పోటీ చేయవచ్చనే అంతా భావించారు. అయితే చివరికి రాహుల్ ఒక్కరే రెండు స్థానాల నుంచి పోటీ చేశారు. ఆ రెండింటిలో ఒకటి వదులుకోవలసి రావడంతో, ఆయన వదిలిన వయనాడ్ నుంచి ఇప్పుడు ప్రియాంక పోటీ చేస్తున్నారు. సోదరుడైన రాహుల్‌గాంధీ వయనాడ్ నుంచి రెండుసార్లు అత్యధిక మెజారిటీతో విజయం సాధించడంతో అదే నియోజకవర్గం ఉప ఎన్నికకు పోటీచేస్తున్న ప్రియాంకకు కూడా విజయం నల్లేరుపై నడకలాసాగిపోవచ్చు. మళ్లీ అత్యధిక మెజారిటీతోనే ఆమెకూడా విజయం సాధించవచ్చు. కానీ ఆమె విజయం కాంగ్రెస్‌కు ఎంత వరకు ఉపకరిస్తుందనే అంశంపైనే తరువాతి పరిణామాలు ఆధారపడి ఉంటాయి. ఏప్రిల్‌లోజరిగిన లోక్‌సభ ఎన్నికలముందు రాహుల్ రెండు దఫాలుగా జరిపిన సుదీర్ఘ భారత్ జోడోయాత్ర వల్ల కాంగ్రెస్ కొన్నిసీట్లయితే పెరిగాయిగాని, కూటమి కట్టినా అధికారానికి అల్లంత దూరంలోనే ఆగిపోవలసి వచ్చింది. రాహుల్‌ని ప్రధానిగా చూడాలని శ్రీమతి సోనియాగాంధీ ఇంతవరకు అనేక ప్రయత్నాలు చేసినా అవి నెరవేరనే లేదు. ఇప్పుడు ప్రియాంక బరిలోకి దిగారుగనుక, ఆమెఇందిరమ్మ పోలికతో ఉన్నారనే ప్రచారం ఇప్పటికే బాగా జరిగింది కనుక అది కాంగ్రెస్ భవిష్యత్తుపైతప్పక తగినంత ప్రభావం చూపుతుందనే అనుకోవాలి. ఇంతకాలం కాంగ్రెస్ కోసం ఓట్లడిగాను, ఇప్పుడు నా కోసం ఓట్లడగడానికి వచ్చా'నంటూ నామినేషన్ సందర్భంగా జరిపిన అతిపెద్ద ర్యాలీలో ఆమె ప్రజలనుద్దేశించి అన్న మాటలు కూడా ఫలితాలపై ప్రభావం చూపుతాయనే అనిపిస్తుంది. '17 యేళ్ల వయసులో తొలిసారి నా తండ్రి రాజీవ్ గాంధీ కోసం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాను. తర్వాత తల్లి, అన్న, ఇతర కాంగ్రెస్ నేతలకోసం 35యేళ్లుగా ప్రచారం చేస్తూనేఉన్నాను, నా కోసం నేను ప్రచారం చేయడం ఇదే మొదటిసారి. వయనాడ్ ప్రజలకు ప్రాతినిధ్యం లభించే అవకాశం రావడాన్ని ఓ వరంగా భావిస్తున్నా'నంటూ ఆమె చేస్తున్న ప్రచారం చూస్తుంటే ప్రజలలోఅది అమితమైన ప్రభావాన్ని చూపించగలదనేఅనిపిస్తుంది.



ప్రియాంక గాంధీ

రాహుల్‌గాంధీకి రాజకీయాలలో వెన్నంటి ఉంటూ ఆయనప్రధాని కావాలని ప్రియాంక కూడా చాలా కలలు కన్నారు. అయితే ఇక ఆయనకంటే ఆమెకే ప్రధాని అవకాశాలు మెరుగుపడ్డాయని కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నట్లుగా చెబుతున్నారు. గతంలో ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలి, అమేధి నియోజకవర్గాలు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలుగా ఉంటే, ఆ జాబితాలో ఇప్పుడు వయనాడ్ కూడా చేరిందని చెప్పవచ్చు. ఉత్తర భారతంలోరాహుల్, దక్షిణాది నుంచి ప్రియాంక ఎన్నికల రాజకీయాల్లో కొనసాగితే రెండు ప్రాంతాలలోను కాంగ్రెస్ మళ్లీ పుంజుకొనే అవకాశాలున్నాయి. 2019లో ప్రియాంక ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తర్వాత ఆమె రాయ్‌బరేలి నుంచి పోటీ చేస్తారని ఎక్కువగా అనుకొన్నారు. ఒక దశలో వారణాసి నుంచి ప్రధాని మోడీపై పోటీచేస్తారనే ప్రచారం కూడా జరిగింది. తర్వాత 2022లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తగినంత ప్రభావం చూపలేకపోయింది. అప్పుడే ఆమెప్రత్యక్ష రాజకీయాలలోకి రావాలంటూ దేశవ్యాప్తంగా పోస్టర్లు కూడా వెలిశాయి. చివరకు సవాళ్లు, ప్రతిసవాళ్ల మధ్య ఆమె ఇంత కాలానికి ఎన్నికల గోదాలోకి దిగి అదృష్టాన్ని పరీక్షించుకొంటున్నారు. కాంగ్రెస్ కంచుకోటఆమేధిలో రాహుల్ 2019లో ఓడిపోయినా, వయనాడ్ అఖండ విజయాన్ని అందించింది. గత ఏప్రిల్ ఎన్నికల్లోనూ ప్రజలు ఆయననే అక్కున చేర్చుకొన్నారు. ఇప్పుడు ఉప ఎన్నికలో ప్రియాంక బరిలోకి దిగడంతో వయనాడ్ తమకుఎంతోప్రత్యేకమని కాంగ్రెస్ చెబుతున్నట్లుగా అనిపిస్తుంది. అయితే ఈ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ నుంచి తప్పించడానికి ఇదే సమయమని బిజెపి కూడా భావిస్తోంది. అందుకే కావొచ్చు. స్థానికంగా మంచి పేరున్న, విద్యావంతురాలైన నవ్యాహరిదాస్‌ను బిజెపి రంగంలోకి దింపింది. తొలుత ప్రముఖ తమిళనటి ఖుష్బూను బరిలోకి దింపాలని కూడా బిజెపి భావించింది. ప్రియాంకకు ప్రజాదరణలో గట్టిపోటీఇవ్వగల అభ్యర్థిగా ఖుష్బూను నిలబెట్టాలనుకున్నారు. ప్ర ముఖనటిగా ఖుష్బూకు తమిళనాడులోనేగాక కేరళ, ఎపి, తెలంగాణలో ప్రజాదరణ ఉండడంతోఆమె ఎంపికఖాయమనే అంతా భావించారు. కానీచివరి క్షణంలో బిజెపి ఓ మాజీ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అయిన నవ్యను బరిలోకి దింపారు. అలాగే వయనాడ్‌లో వీరిద్దరికితోడు సిపిఐ సీనియర్‌నేత, మాజీ ఎమ్మెల్యే సత్యన్ మొకేరి ఎల్‌డిఎఫ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. అంటే ముక్కోణపుపోటీ జరుగుతోంది. ప్రత్యర్థులిద్దరు బలమైనవారే కావడంతో అన్న సీటుకదా! గెలుస్తామనే ధైర్యం ఒక్కటే ప్రియాంకకుచాలదని చెప్పాలి. నవంబర్ 13నజరిగే ఉపఎన్నికకుముగ్గురు అభ్యర్థులు సమానంగానే పోటీపడుతున్నా ప్రియాంకకు గలరాహుల్‌బలం, నవ్యకుగల మోడీ బలం, సత్యన్‌కు గల విజయన్ బలం ఎవరిని విజయపథంవైపు నడిపిస్తాయో చూడాలి. 'ఇక నాకోసం ఓట్లువేయండి' అనే ప్రియాంక నినాదం మిగిలిన వారికంటె ఆమెను ఒక అడుగుముందు నిలబెడుతున్నదనే పరిశీలకులు భావిస్తున్నారు. గతబుధవారం (23,అక్టోబరు) నామినేషన్ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ అత్యధిక సంఖ్యలో వచ్చిన మద్దతుదారులు, అభిమానులతో గొప్ప సంచలనం సృష్టించింది. మరో రెండు వారాలు అదే ఊపుకొనసాగుతుందో, లేదో చూడాలి. ●

# మధ్యప్రాచ్యంపైనే ఫోకస్!

**గన్ని మోహన్**

ఇజ్రాయెల్

మధ్యప్రాచ్యంలో చెలరేగుతున్న ఉద్రిక్తతలు ఎటువైపు మళ్లుతాయోనన్న ఆందోళన ప్రపంచదేశాలను పట్టిపీడిస్తోంది. నిన్నమొన్నటివరకూ ఇజ్రాయెల్ అటు పాలస్తీనా, ఇటు లెబనాన్‌లపై దాడులు నిర్వహించింది. లెబనాన్ సరిహద్దుల నుంచి హెజ్‌బొల్లా తమపై దాడులకు దిగుతోందన్న నిర్దిష్టమైన సమాచారంతో దాడులకు తెగబడింది. మొత్తం మరుభూమిని తలపించేవిధంగా లెబనాన్ తయారైంది. అంతేకాదు ఇటు పాలస్తీనా గాజాస్ట్రిప్ కూడా అదే తీరులో తగలబడుతోంది. అక్కడితో ఆగలేదు హమాస్, హెజ్‌బొల్లాలను సమూలంగా నిర్మూలించేందుకుగాను సిరియాపై దాడులు చేసి రాజధాని డమాస్కస్‌ను నిర్మానుష్యప్రదేశంగా మార్చేసింది. లక్షలాదిమంది ప్రజలు ఈ మూడు దేశాలనుంచి పొరుగుదేశాలకు వలసలుపోతున్నారు. శరణార్థులుగా గత్యంతరం లేనిపరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తోంది. పరిస్థితులను చూస్తుంటే మధ్యప్రాచ్యంపై ఇజ్రాయెల్ తన పట్టును నిరూపించుకోవాలని చూస్తున్నట్లుగా ఉంది. ఆదేశాలన్నింటినీ తన అధీనంలోకి తెచ్చుకుని శాసనాధికారం చెలాయించాలన్న స్పష్టమైన లక్ష్యం కనిపిస్తోంది. ఇప్పుడు తాజాగా ఇజ్రాయెల్ ఇరాన్‌పై దాడులకు ఉపక్రమించింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్ నగరంలోపలుచోట్ల బాంబు శబ్దాలు వినిపించడంతో ఇరాన్ పౌరులు కకావికలమయ్యారు. ఇదంతా ఈనెల ఒకటవ తేదీ తమపై ప్రయోగించిన క్షిపణిదాడులకు ప్రతీకారంగానే చేసామని ఇజ్రాయెల్ సైన్యం ఐడిఎఫ్‌కూడా ప్రకటించుకుంది. ఈ మూడు దేశాలు ఇప్పుడు యుద్ధభూములుగా మారిపోతున్నా అగ్రరాజ్యాలు మాత్రం చోద్యం చేస్తున్నాయి. పైగా ఎక్కడికక్కడ ఇజ్రాయెల్‌ను ఎగదోసే విధంగానే ప్రకటనలు జారీచేస్తుండటం విచారకరం. ఇరాన్‌పై ఆత్మరక్షణార్థం ఇజ్రాయెల్ దాడులు చేయవచ్చని అమెరికా ఇచ్చిన సంకేతాల మరుక్షణమే ఇజ్రాయెల్ దాడులకుతెగబడింది. పైగా ఐక్యరాజ్యసమితి సూచనలు పెడచెవిన పెట్టింది. అంతర్జాతీయ న్యాయస్థానానికి కూడా వెళ్లే ప్రసక్తేలేదని చెపుతున్న ఇజ్రాయెల్‌కు అమెరికా ఇస్తున్న అండదండలే దీనికంతటికీ కారణం అని నిష్కర్షగా చెప్పవచ్చు. ఇరాన్‌పై దాడుల నేపథ్యంలో మిత్రదేశాలైన పాలస్తీనా, సిరియాలు కూడా అప్రమత్తం అయ్యాయి. తమతమ రక్షణ వ్యవస్థలను బలోపేతంచేస్తున్నాయి. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌తోపాటు కరజ్ నగరంలో కూడా ఈపేలుళ్ల సంభవించినట్లు ఇరాన్ ప్రభుత్వ టీవీలే ప్రకటించాయి. అయితేఅమెరికాకు బద్ధశత్రువులుగా మారిన చైనా, రష్యావంటిదేశాలు ఈ ఆకస్మికపరిణామాల్లో జోక్యం చేసుకోకపోవడం విచిత్రంగా ఉంది. హెజ్‌బొల్లా, హమాస్‌లకు మద్దతుగానే ఇరాన్ ఇజ్రాయెల్‌పైకి దాడులకు దిగాల్సి నపరిస్థితులు కల్పిస్తోందని ఇరాన్‌గతంలోనే హెచ్చరించింది. ఈ నెల మొదటిరోజునే 180కి పైగా క్షిపణులను ఇజ్రాయెల్‌పైకి పంపించింది.



బెంజమిన్ నెతన్యాహు

ఈ ఏడాది వరుసగా రెండోసారి ఇరాన్ దాడులుచేసింది. అలాగే గత ఏప్రిల్‌లో కూడా సుమారు వందకుపైగా క్షిపణులను ఇజ్రాయెల్‌పై ప్రయోగించింది. ఈ దాడులను అరికట్టేందుకు ఇజ్రాయెల్ తనవద్ద ఉన్న అన్ని రకాల క్షిపణి నిరోధకవ్యవస్థలను ప్రయోగించింది. ఇరాన్‌పై భూఉపరితలంపై చేసిన దాడులను ఇజ్రాయెల్ సమర్థించుకుంటూ ఐడిఎఫ్ ప్రకటనలిచ్చింది. ఇజ్రాయెల్ ప్రజలు, దేశం పరిరక్షణకు చేయాల్సి నంతా చేస్తాం, ఎన్నిదాడులకైనా తెగబడతామని ఐడిఎఫ్ అధికారికంగానే ప్రకటించడాన్ని చూస్తే భవిష్యత్తులో మరిన్నిదాడులు తప్పవని నిరూపితం అవుతోంది. ఈ బాంబుదాడులను ఇజ్రాయెల్ తామేచేసినట్లు ప్రకటించుకున్నా ఏ లక్ష్యంకోసం చేసారన్నది నివేదితం కాలేదు. అలాగే ఎక్కడెక్కడ ఈ దాడులు జరిగాయన్నది కూడా స్పష్టంచేయడంలేదు. నిజానికి ఈ బాంబు దాడులు టెహ్రాన్ సమీపంలోని ఆయుధ స్థావరాలే లక్ష్యంగా కొనసాగినట్లు తెలుస్తోంది. చమురు క్షేత్రాలు, విమానాశ్రయాలపై కూడా దాడులుచేసే అవకాశం ఉందని ఇరాన్ తమ పౌరులను అప్రమత్తం చేసింది. అక్కడితో ఆగకుండా దాడులకు భారీమూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందనికూడా ఇజ్రాయెల్‌ను హెచ్చరించింది. ఇజ్రాయెల్‌కు ఉన్న పటిష్టమైన రక్షణవ్యవస్థ, సైనికవ్యవస్థలు అలాంటి వ్యూహాలే అనుసరిస్తాయి. మొస్సాద్ అయినా ఐడిఎఫ్ అయినా సరే లక్ష్యసాధనకు ప్రాణాలు సైతం పణంగాపెట్టి సాధించుకోవడం రివాజు. ఇటీవలి కాలంలో ఖాసింసులైమానీ నుంచి నస్రల్లా, డెయిస్, సైఫిద్దీన్ ఇలా ఎందరో హమాస్, హెజ్‌బొల్లా నేతలను మట్టుబెట్టడంలో ఇజ్రాయెల్ ప్రత్యేక సైనిక విభాగాలది అందెవేసిన చేయి. తాజాగా ఇరాన్‌పై జరుగుతున్న దాడులను పరిగణనలోకి తీసుకుంటే ఈ దాడులు కేవలం ఈ రెండు దేశాలకు మాత్రమే పరిమితం కావన్నది నిర్ధారణ అవుతోంది. మధ్యప్రాచ్యం మొత్తం అలుముకునే ప్రమాదం ఉంది. అందువల్లనే అటు లెబనాన్, సిరియా, గాజాస్ట్రిప్ దగ్గర్నుంచి ఇప్పటికీ కొనసాగుతున్న రష్యా ఉక్రెయిన్ సైనిక చర్యలవరకూ చూస్తుంటే మరో ప్రపంచ యుద్ధం తప్పదన్న భావన సర్వత్రా వ్యక్తం అవుతోంది. ఈపరిస్థితులను నిరోధించేందుకు అగ్రరాజ్యాలు సైతం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయంటే పరోక్షంగా వాటి మద్దతు కూడా ఈ దేశాలకు ఉందని స్పష్టంఅవుతోంది. అటు నాటోకూటమి కానీ, జి20 దేశాల కూటమి కానీ ఈ దేశాల్లో జరుగుతున్న నరమేధంపై పల్లెత్తు మాటకూడా మాట్లాడకపోవడం చూస్తుంటే తమపట్ల అగ్రరాజ్యాల వివక్ష ఎక్కువేనన్న ఇరాన్, పాలస్తీనా, సిరియాల వాదనలకు బలం చేకూరుతోంది. వీటికితోడు ఈదేశాలపై రోజురోజుకూ పెరుగుతున్న ఆంక్షలుకూడా అగ్రరాజ్యాలపై వీటికి విద్వేష భావం పెరగడానికి కారణం అవుతోంది. దాడులు ప్రతిదాడులు ఇలా చేసుకుంటూపోతుంటే శాంతి, సుస్థిరత ఎక్కడ? అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. పరిస్థితులు చేయి దాటకముందే ఇజ్రా యెల్, ఇరాన్‌లతో సంప్రదింపులు వేగవంతం చేసి సుస్థిర శాంతి వాతావరణం నెలకొల్పాల్సి న బాధ్యత పెద్దన్నల్లాంటి దేశాలకే ఉందని చెప్పకతప్పదు. ●

# గంగా 'శుద్ధి'లో జాప్యమెందుకు?

**డా.సునీల్ కుమార్ పోతన**

జాతీయనది గంగా పరిరక్షణ, పునరుజ్జీవనం, కాలుష్యాన్ని సమర్థవంతంగా తగ్గించటం వంటి లక్ష్యాలను సాధించటానికి జూన్ 2014లో కేంద్ర ప్రభుత్వంఆమోదించిన సమీకృత పరిరక్షణమిషన్ 'నమామి గంగే'. ఇది జలశక్తి మంత్రిత్వ పరిధిలోని జలవనరుల, నదుల అభివృద్ధి, గంగా పునరుజ్జీవనం శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతోంది. మునుపటి, ప్రస్తుతం కొనసాగుతున్న కార్యక్రమాలను నది పరివాహక విధానంతో సమగ్ర పద్ధతిలో ఏకీకృతం చేసే లక్ష్యంతో "నమామిగంగే" పథకాన్ని 2015లో ప్రారంభించారు. గంగా పరివాహకంలోని పట్టణ మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలు, ఘనవ్యర్థాల యాజమాన్యం మెరుగుదల వంటి వివిధ కాలుష్య వనరులను పరిష్కరించటానికి, కాలుష్య నివారణ చర్యల వంటి విభిన్న ప్రమేయాలను కలిగిన మిషన్ ఇది. పర్యావరణ ప్రవాహాలు, జీవవైవిధ్యపరిరక్షణ, అడవులపెంపకం, నదీతీరాల వద్ద సౌకర్యాలు, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచటం, సామర్థ్యం పెంపుదల, పరిశోధన, పర్యవేక్షణతో పాటు ప్రజలకు అవగాహన కలిగించాలి. సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్ట్ 1860 ప్రకారం 2011 ఆగస్టు 12న గంగాశుద్ధి జాతీయ మిషన్ (నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగ -ఎన్ఎంసిజి)ను సొసైటీగా నమోదు చేసారు. ఇది పర్యావరణ (రక్షణ)నిబంధనల చట్టం ప్రకారం ఏర్పడిన నేషనల్ గంగారివర్ బేసిన్ అథారిటీ (ఎన్‌జిఆర్‌బిఏ) అమలు చేసే విభాగంగా పనిచేస్తోంది. ఎన్‌జిఆర్‌బిఏ చట్టం నుండి ఎన్ఎంసిజిని రద్దు చేసి 2016 అక్టోబర్ 7న గంగా నది పునరుజ్జీవనం, రక్షణ, నిర్వహణకు 'జాతీయ గంగా కౌన్సిల్‌'ని ఏర్పాటుచేశారు. గంగశుద్ధి జాతీయ మిషన్ కింద 2024 సెప్టెంబర్30వరకు 482 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. వీటిలో 302 ప్రాజెక్టులు పూర్తి అయ్యాయి. 137 ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయి. 43 ప్రాజెక్టులు టెండరింగ్ దశలో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీ, హర్యానా, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్‌లలో ఉన్నాయి. తెలంగాణలోనూ ఒక ప్రాజెక్ట్ ఉంది. ఈ ప్రాజెక్టులకు నిధులను జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్‌ఏజెన్సీ, ప్రపంచబ్యాంకు, నమామి గంగా ప్రోగ్రాం-1, నమామి గంగా ప్రోగ్రాం-2, నాన్ ఎంఈపి, ఇతర సంస్థలు అందిస్తున్నాయి. రూ. 20,000 కోట్ల బడ్జెట్‌ను గంగా నది, దాని ఉపనదులను పునరుజ్జీవింపజేసేందుకు జూన్ 2014 నుండి 2021 నుండి మార్చి 31వరకు నమామి గంగే మిషన్‌కు కేటాయించారు. కార్యక్రమ ఆవశ్యకత వ్యాప్తిని పరిగణనలోకి తీసుకుని 2026 వరకు రూ.22,500 కోట్ల బడ్జెట్ వ్యయంతో నమామి గంగే మిషన్-2ని భారత ప్రభుత్వం ఆమోదించింది. ఈ మిషన్‌లోని ఐదు ప్రధాన విభాగాలు ఏమిటంటే నిర్మల్ గంగ, అవిరల్ గంగ, జన్ గంగ, జ్ఞాన గంగ, అర్థగంగ. గంగా పరివాహక ప్రాంతంలోరూ.31717 కోట్లు నిధులతో 6196 ఎంఎల్‌డి (ప్రతిరోజు మిలియన్ లీటర్లు) మురుగునీటి శుద్ధి సామర్థ్యం కలిగిన మొత్తం 201 మురుగునీటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులను మంజూరు చేసారు. 5282 కి.మీ. మురుగునీటి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసారు. వీటిలో 116మురుగునీటి ప్రాజెక్టులు (రూ.14652 కోట్లు) విజయవంతంగా పూర్తయ్యాయి. దీనిఫలితంగా 3110.55 ఎంఎల్‌డి మురుగునీటి శుద్ధిసామర్థ్యం, పునరుద్ధరణ సాధ్యమైంది. చర్మశుద్ధి, వస్త్రపరిశ్రమ, ఇతర రంగాలకు ఆర్థికంగా మద్దతు ఇవ్వటానికి, కాలుష్యం తగ్గింపును ప్రోత్సహించటానికి పారిశ్రామిక సమూహాలను గుర్తించింది. ఇప్పటివరకు ఐదు కామన్ ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్‌ప్లాంట్స్ పారిశ్రామిక ప్రాజెక్టులను మంజూరు చేసింది. జజ్మౌలో (20 ఎంఎల్‌డి), బాంథర్‌లో (4.5 ఎంఎల్‌డి), ఉన్నావ్‌లో (2.65 ఎంఎల్‌డి), మధురలో (6.25 ఎంఎల్‌డి), గోరఖ్‌పూర్‌లో (7.5 ఎంఎల్‌డి) ఉన్నాయి. మధుర, జజ్మౌటానరీ క్లస్టర్‌లో నిర్మాణం పూర్తయింది. చేతితో అలాగే సెన్సార్ల ఆధారిత రియల్ టైమ్ సిస్టమ్‌ను ఉపయోగించి గంగా నది నీటి నాణ్యత పర్యవేక్షణను నిర్వహిస్తున్నారు. జాతీయ కాలుష్య నియంత్రణ మండలి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డుల ద్వారా 97ప్రదేశాలలో నీటి నాణ్యతను పర్యవేక్షిస్తుంది.



76స్టేషన్లలో రియల్ టైమ్ నీటినాణ్యత పర్యవేక్షణ వ్యవస్థలను ఉపయోగించి డేటాను క్రోడీకరిస్తున్నారు. గంగా నది పరివాహకంలోని గుర్తించిన ప్రాంతాలలో కనీస పర్యావరణ ప్రవాహాలను నిర్వహించాలని అక్టోబర్ 2018 కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. తాగునీరు, పారిశుద్ధ నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో ఐదు గంగా ప్రవాహ రాష్ట్రాలలో 4507 గ్రామాలను గుర్తించింది. ఈ గ్రామాలలో దాదాపు 14 లక్షల స్వతంత్ర గృహ మరుగుదొడ్ల నిర్మాణం కోసం రూ.829 కోట్లు విడుదల చేసింది. ఈ గ్రామాలన్నీ బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించబడ్డాయి. గంగా పరివాహక గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణను చేపట్టటానికి రూ.124 కోట్లను విడుదల చేసింది. గ్రామాల నుండి నదిలోకి ప్రవహించే కలుషిత నీటిసమస్యను పరిష్కరించటానికి గ్రామాలలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచింది. గంగా నది పరివాహక ప్రాంతాల్లో జీవవైవిధ్యం నెలకొల్పటం గంగా పునరుజ్జీవన జాతీయ మిషన్ దీర్ఘకాలికలక్ష్యం. నది పరివాహక ప్రాంతాల్లో ఎంపిక చేయబడిన స్థానిక, అంతరించిపోతున్న జీవవైవిధ్య ఆచరణీయ జనాభాను పునరుద్ధరించటం, తద్వారా పూర్తి చారిత్రక పరిధిని ఆక్రమించి, గంగా నది పర్యావరణ వ్యవస్థల సమగ్రతను కాపాడుకోవటంలో జీవజాలం తమ పాత్రను నిర్వర్తిస్తాయి. అటవీ పరిశోధనా సంస్థ/ఇండియన్ కౌన్సిల్ ఆఫ్‌ఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సహాయంతో 2015-16లో గంగానది పొడవునా అడవుల పెంపకంకోసం శాస్త్రీయ ప్రణాళికను రూపొందించారు. డెహ్రాడూన్‌లోని ఫారెస్ట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎఫ్ఆర్ఐ) రూపొందించిన "ఫోర్స్ ట్రై ఇంటర్వెన్షన్స్ ఫర్ గంగా" అనే ఈ సమగ్ర ప్రణాళిక నివేదిక ఆధారంగా పనులను చేపట్టారు. ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో మొత్తం 1.34 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో గంగా నది ఒడ్డున రూ.2.293.73 కోట్ల అంచనా వ్యయంతో అడవులను పెంచుతున్నారు. చిత్తడి నేల పరిరక్షణ కూడా 'నమామి గంగే'లో అంతర్భాగం. భారతదేశంలోని మొత్తం 75 రామ్‌సర్ (చిత్తడి నేలలు) సైట్‌లు ఉండగా గంగా పరివాహక ప్రాంతాల్లో 23ఉన్నాయి. నమామి గంగే కార్యక్రమం కింద చిత్తడి నేలల పరిరక్షణకు రూ.12.54 కోట్లతో నాలుగు ప్రాజెక్టులను మంజూరు చేసారు. వైవిధ్యభరితమైన పరిశోధన, శాస్త్రీయ మ్యాపింగ్, అధ్యయనాలు, సాక్ష్యం-ఆధారిత విధాన సూత్రీకరణకు నమామి గంగా జ్ఞాన్ గంగా కృషి చేస్తోంది. లైడార్ మ్యాపింగ్, జిఐఎస్, రిమోట్ సెన్సింగ్ తదితరఅంశాల్లో పరిశోధనలను ప్రోత్సహిస్తోంది. గంగా నాలెడ్జ్ సెంటర్ కింద వివిధ ప్రాజెక్టులున్నాయి. గంగా నది పరివాహకాలకు సంబంధించిన విభిన్న డేటా సెట్‌ల విశ్లేషణ, మోడలింగ్‌తో సహా జ్ఞానవనరులను సృష్టించటం, నిర్వహించటం, కొత్తఆలోచనల అవసరం, లక్ష్య పరిశోధనకు మద్దతు ఇవ్వటం ద్వారా పరిశోధన ఆవిష్కరణలను రూపొందించటం, ప్రోత్సహించటం, జాతీయ, అంతర్జాతీయ పేరున్న విశ్వవిద్యాలయాలు/సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, ఎన్‌జిఓలతో పబ్లిక్ ప్రమేయ నిర్మాణ భాగస్వామ్యాల ద్వారా పరిశోధనలు చేయించటం గంగా జ్ఞాన కేంద్రాల ప్రధాన లక్ష్యాలు. సంప్రదాయ, స్థానిక జ్ఞానాన్ని నిరంతరం ప్రతిబింబిస్తూనే అత్యాధునికమైన శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉత్పత్తిచేసే సంస్థల్లో జికెసి ఒకటిగాఉంది. ప్రచురణలు, ఆన్‌లైన్, మల్టీమీడియా ఉత్పత్తులు, వర్చువల్ డేటా బేస్‌లు, ఈ-లైబ్రరీ నిర్వహణను ప్రోత్సహిస్తోంది. ఎంపిక చేసిన నగరాల్లో కుంట/చెరువుల పునరుజ్జీవన పనులు, ఘాట్‌లు, స్మశానవాటిక అభివృద్ధికి నదీతీరప్రాంత అభివృద్ధి సంస్థ కృషిచేస్తోంది. ఈ ప్రాజెక్టుల కింద 238 ఘాట్‌లు, 63స్మశాన వాటికలు, తొమ్మిది కుంటలు/చెరువుల పునరుద్ధరణకు నిధులు మంజూరయ్యాయి. వాటిలో 208 ఘాట్‌లు, 53స్మశాన వాటికలు, తొమ్మిది కుంటలను నిర్మించారు. నది పునరుజ్జీవనాన్ని ప్రోత్సహించటానికి, వివిధ భౌగోళికాల ప్రాంతాల రక్షణకు వాటాదారులతో నిమగ్నమై ఎన్ ఎంసిజి పనిచేస్తోంది. ప్రకృతి-సమాజం మధ్య, ప్రజలు- నదుల అనుసంధానాన్ని బలోపేతం చేయటం లక్ష్యంగా అర్థ గంగా కార్యక్రమాన్ని 2019లో ప్రారంభించారు. నది ప్రాచీన వైభవాన్ని పునరుద్ధరించటంలో ఇది దోహదపడుతుంది. ●

# మహారాష్ట్ర ఎన్నికల్లో పోటీకి ఆప్ దూరం

## ఎంవిఎ అభ్యర్థులకు మద్దతుగా కేజ్రీవాల్ ప్రచారం



**న్యూఢిల్లీ,అక్టోబరు 26:** ఆమ్ ఆద్మీపార్టీ ఈసారి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయ కూడదని నిర్ణయించుకుంది. అందుకుబదులుగా ఆమ్ ఆద్మీపార్టీ మహావికాస్ అగాధి సంకీర్ణ కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేస్తుందని వెల్లడించింది. తమ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ స్వయంగా ప్రచారంచేస్తారని పార్టీ నేత ఎంపిసంజయ్‌సింగ్ శనివారం తెలిపారు. ఎంవిఎ కూటమిలో థాకరే శివసేన, శరద్‌పవార్ ఎన్సీపీ, కాంగ్రెస్ పార్టీలున్న సంగతి తెలిసిందే. తమ పార్టీనేషనల్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఎంవిఎ అభ్యర్థుల విజయంకోసం ప్రచారం చేస్తారని సంజయ్‌సింగ్ తెలిపారు. ఆప్ సమాచారంమేరకు శివసేన యుబిటి, ఎన్సీపీ ఎస్పీలు రెండూ కూడా అరవింద్ కేజ్రీవాల్ ప్రచారం కోసం సంప్రదించారని చెపుతున్నారు. కేజ్రీవాల్ అటు జర్ఖాండ్‌లోని హేమంత్‌సోరెన్ అధికార పార్టీతరపున ప్రచారం చేయనున్నట్లు సంజయ్ సింగ్ తెలిపారు. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్రలో పోలింగ్ నవంబరు 20వ తేదీజరుగుతుంది. జార్ఖండ్‌లోపోలింగ్ రెండు విడతలుగ జరుగుతుంది. నవంబరు 13,20 తేదీల్లో జరుగుతుంది. రెండురాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు నవంబరు 23వ తేదీనే జరు గుతుంది. అదేరోజు ఫలితాలు వెల్లడిస్తారు. ఆప్ ఎంవిఎ కూటమి పార్టీలు ఇండియాలో భాగస్వా ములుగా ఉన్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు బిజెపిని ఢీకొట్టేందుకు బలంగా ఏర్ప డ్డాయి. ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీ, గుజరాత్, హర్యా నాల్లో లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్‌తో పొత్తులు కుదుర్చుకుంది. పంజాబ్‌లో మాత్రం ఆప్ సొంతంగా పోటీచేసి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. హర్యానాలో కూడా స్వతంత్రంగానే పోటీచేసి ఒక్కసీటు కూడా సాధించలేక పో యింది. ఎంవిఎలో కాంగ్రెస్ కూడా భాగస్వామి. అలాగే జార్ఖండ్‌లో అధి కారంలో ఉన్న కూటమి లో కూడా భాగస్వామిగా ఉన్న సంగతి తెలిసిందే.

### జార్ఖండ్ ఎన్నికల ప్రచారకర్తగా ఎంఎస్‌ధోనీ



**రాంచి:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు బ్రాండ్ అంబాసిడర్‌గా భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ వ్యవహరించనున్నారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి రవికుమార్ ఈ సమాచారం వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమంలో తన ఫోటోను ఈసీ వినియోగించుకునేందుకు ధోనీ సమ్మతి తెలిపారు. ఇతర వివరాలపై త్వరలోనే ఆయనతో సంప్రదింపులు జరుపుతామని, ఓటర్లలో ఓటుహక్కుపై చైతన్యం కలిగించేందుకు ధోనీ కృషిచేస్తారని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. స్వీప్ అంటే సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్‌లో భాగంగా ఓటర్లలో అవగాహన పెంచేందుకు ధోనీ కృషిచేస్తారు. మొత్తం 81 స్థానాలకు నవంబరు 13,20న ఎన్నికలు జరుగుతాయి. నవంబరు 23న ఎన్నికల ఫలితాలు వెల్లడి అవుతాయి. శుక్రవారంతో నామినేషన్లప్రక్రియ కూడా పూర్తయింది.



# బంగ్లాదేశ్‌లో రోడ్లన్నీ జనసంద్రం

## హిందువుల భారీ ర్యాలీ

**ఢాకా, అక్టోబరు 26:** రాజకీయ అనిశ్చితి కొనసాగుతోన్న బంగ్లాదేశ్‌లో హిందువులు భారీ స్థాయిలో ర్యాలీ నిర్వహించారు. మైనారిటీల హక్కుల పరిరక్షణ కోసం వేలాదిమంది వీధుల్లోకి వచ్చారు. చటోగ్రామ్‌లో సనాతన జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది. అలాగే మహ్మద్ యూనస్ సారథ్యంలోని తాత్కాలిక ప్రభుత్వం ముందు పలు డిమాండ్లు ఉంచారు. ఈ మేరకు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో తాత్కాలిక ప్రభుత్వం ముందు ఎనిమిది డిమాండ్లు ఉంచారు. వాటిని నెరవేర్చే వంకు వీధుల్లో తమ నిరసన కొనసాగుతుందని కొందరు హిందూ ఉద్యమకారులు పేర్కొన్నారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కొద్ది నెలల క్రితం బంగ్లాలో హింసాత్మక ఘర్షణలు జరిగాయి. దాంతో అప్పుడు షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ అధికారాన్ని కోల్పోయింది. హసీనా రాజీనామా చేసి, దేశాన్ని విడిచి భారత్‌ను ఆశ్రయించాల్సి వచ్చింది.

ఎన్నికలు జరిగే వరకు యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం పాలన కొనసాగిస్తోంది.

# పోటీ కొత్త, పోరాటం కొత్తకాదు..

**తిరువనంతపురం, అక్టోబరు 26:** ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి అరంగేట్రం చేసిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ వయనాడ్ ఉప ఎన్నిక పోరుకు సిద్ధమవుతున్నారు. ఇటీవలే ఈ లోక్‌సభ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా వయనాడ్ నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి ఓ భావోద్వేగ భరిత పోస్ట్‌చేశారు. ఎన్నికల్లో పోటీ కొత్తేమోగానీ, ప్రజల తరఫున పోరాటం తనకు కొత్తేమీ కాదన్నారు. కొన్నినెల క్రితం, నేను మా సోదరుడు రాహుల్‌తో కలిసి మండక్కై, చూరామల వెళ్లాను. కొండచరియలు విరిగిపడటంతో ప్రకృతి సృష్టించిన భీభత్సం కారణంగా మీరు ఎదుర్కొన్న నష్టాన్ని, సర్వంకోల్పోయిన మీ ఆవేదనను కళ్లారా చూశా. పిల్లలను కోల్పోయిన

### వయనాడ్ ప్రజలనుద్దేశించి ప్రియాంకగాంధీ ఎమోషనల్ పోస్ట్



తల్లులు, కుటుంబాన్ని కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారులను చూశా. ఆ చీకటి రోజుల నుంచి బయటపడి నవశక్తితో మీరు ముందుకు కదిలిన తీరు స్ఫూర్తిదాయకం. నిస్సహాయ స్థితిలోనూ తోటివారి కోసం మీరు పడిన ఆరాటం మానవత్వానికి నిలువెత్తు నిద ర్శనం. ఆ విషాద సమయంలో మీరు చూపించిన అచంచలమైన ధైర్యసాహసాలే ఈ రోజు నాలో స్ఫూర్తిని నింపాయి. మీ తరఫున పార్లమెంటులో ప్రాతినిథ్యం వహించే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నా. నా సోదరుడికి మీరు ఎంతో ప్రేమను, అభిమానాన్ని పంచారు. అదే ప్రేమను నాపైనా కురిపిస్తారని ఆశిస్తున్నా చట్టసభలో మీ గళాన్ని వినిపించే అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నా. చిన్నారుల భావి భవిష్యత్తు, మహిళల శ్రేయస్సు కోసం నా శక్తికి మించి కృషి చేస్తానని మాటిస్తున్నా. ప్రజాప్రతినిధిగా పోటీ చేసే ఈ ప్రయాణం నాకు కొత్త కావచ్చు. ఈ ప్రయాణంలో మీరంతా నాకు మార్గదర్శకంగా నిలుస్తారని ఆశిస్తున్నా అని ప్రియాంకగాంధీ రాసుకొచ్చారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసి రాహుల్‌గాంధీ, సిపిఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.6లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. రాహుల్ రాజీనామాతో జరుగుతోన్న ఉప ఎన్నికలో ప్రియాంకగాంధీ కాంగ్రెస్ తరఫున పోటీకి దిగారు. కేరళలో పాలక్కాడ్, చెలక్కర అసెంబ్లీ స్థానాలతో పాటు వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల నవంబర్ 13న జరగనుంది. నవంబర్ 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

# మాస్కో జైలులో రహస్య సొరంగం..

## సినిమా ఫక్కీలో ఖైదీలు పరార్



**మాస్కో, అక్టోబరు 26:** సినీ పక్కీలో కొందరు ఖైదీలు జైలు నుంచి పారిపోయారు. ఒక రహస్య టన్నెల్ నుంచి వారు తప్పించుకున్నారు. రష్యా రాజధాని మాస్కోకు 300 కి.మీ. దూరంలో ఉన్న లిపెట్స్క్ ప్రాంతంలో ఈ ఘటన వెలుగుచూసింది. సాధారణ తనిఖీల్లో భాగంగా అధికారులు జైలులో భూగర్భ సొరంగాన్ని గుర్తించారు. దాంతో వెంటనే ఆ జైలులో ఎంత మంది శిక్ష అనుభవిస్తున్నారో లెక్క తీశారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఆరుగురు ఖైదీలు పారిపోయినట్లు గుర్తించామని తెలిపారు. దాంతో పోలీసులు వారి కోసం గాలంపు తీవ్రం చేశారు. రష్యాలో నేరాలకు పాల్పడిన వారిపై త్వరితంగా విచారణ జరిపి జైళ్లకు పంపిస్తారు. అయితే రెండేళ్ల క్రితం ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలైన దగ్గరి నుంచి ఆ సంఖ్య తగ్గుతూ వస్తోంది. యుద్ధరంగంలో ఉక్రెయిన్‌తో పోరాడేందుకు రష్యా సైన్యం వారిని నియమించడమే అందుకు కారణం. ఇదిలా ఉంటే రష్యాలో జైళ్ల నుంచి ఖైదీలు తప్పించుకోవడం చాలా అరుదు. ఒకవేళ వారు పారిపోయినా రోజుల్లోనే పట్టుబడతారని తెలుస్తోంది.



# మూడువేల ఔషధాలకు నాణ్యతా పరీక్షలు

## 49 మందులు ప్రమాదకరమని తేల్చిన సిడిఎస్‌సిఒ

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** ఔషధ నాణ్యతాపరీక్షల్లో సెప్టెంబరునెల నివేదికలప్రకారంచూస్తే మొత్తం 49 ఔషధ ఉత్పత్తులు ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా లేవని కేంద్ర ఔషధనియంత్రణ సంస్థ ప్రకటించింది. మూడువేల ఔషధాలను పరీక్షిస్తే 49 ఔషధ ఉత్పత్తులు అవసైన ప్రమాణాలకు అనుగుణంగా లేవని వెల్లడించింది. నాణ్యతాపరీక్షల్లో విఫలమైన మందుల జాబితాలో లైఫ్ మ్యాక్స్ క్యాన్సర్ ల్యాబ్స్ తయారుచేసి కాల్షియం 500 ఎంజి, విటమిన్‌డి 250 ఐయు టాబ్లెట్స్‌తోపాటు ఇతర మందులున్నాయని తెలిపింది. హిందూస్థాన్‌యాంటి బయాటిక్స్ తయారుచేసే మెట్రోనిడాజోల్ ట్యాబ్లెట్స్ రెయిన్‌బో లైఫ్ సైన్సెస్ ఉత్పత్తి చేసే డోంపెరిడోన్ మాత్రలు, పుష్కర్‌ఫార్మా తయారుచేసే ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లుకూడా నాణ్యంగా లేవని సిడిఎస్‌సిఒ తెలిపింది. స్విస్ బయోటెక్ పేరెంటల్స్‌కు చెందిన మెట్‌ఫార్మిన్ ఆల్కెమ్ ల్యాబ్స్‌కు చెందిన పాన్ 40 కర్ణాటక యాంటిబయాటిక్స్ అండ్ పార్మ్యాస్యూటికల్స్ ఉత్పత్తి చేసే పారాసిటమాల్ మాత్రలతోపాటు డైక్లోఫినాక్ సోడియం ట్యాబ్లెట్లలో కూడా నాణ్యత సమస్యలు ఉన్నాయని ప్రత్యేకించి ప్రస్తావించింది. నకిలీ కంపెనీలు తయారుచేసిన నాలుగు ఔషధాలు కలుషితమైనవని గుర్తించినట్లు సిడిఎస్‌సిఒ తెలిపింది ప్రామాణికంగా లేని మందులను బ్యాచ్‌లవారీగా రీకాల్ చేస్తామని,ప్రజల ఆరోగ్యభద్రకు భరోసా ఇచ్చేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు వివరించింది.పరీక్షించిన అన్ని ఔషధాల్లో కేవలం ఒకటి శాతం మాత్రమే నాణ్యతా ప్రమాణాలను అందుకోవడంలో విఫలం అయ్యాయని సిడిఎస్‌సిఒ చీఫ్ రాజీవ్‌సింగ్ రఘువంశీ తెలిపారు.కఠినమైన పర్యవేక్షణ చేస్తున్నామని నాణ్యతలేని ఔషధఉత్పత్తులను సమర్థవంతంగా నియంత్రిస్తున్నామని ఆయన చెప్పారు.

# ట్రిమ్మింగ్ కోసం బార్బర్‌షాపులో రాహుల్

**న్యూఢిల్లీ,అక్టోబరు 26:** లోక్‌సభలోప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒక సామాన్య బార్బర్ షాపునకు వెళ్లి ట్రిమ్మింగ్ చేయించుకున్నాడు. బార్బర్‌షాప్‌లోకి వెళ్లి గడ్డం ట్రిమ్మింగ్ చేయమంటూ సీటులో కూర్చున్నాడు. ఎప్పుడూ టివిలు ఇతర వార్తాపత్రికల్లో కనిపించే రాహుల్ ఊహించని విధంగా తన షాప్‌నకు రావడంతో ఈ బార్బర్ ఆశ్చర్యపోయాడు. విపరీతంగా టెన్షన్ పడ్డాడు. వణుకుతున్న చేతులతో ట్రిమ్మింగ్‌చేసాడు. పశ్చిమఢిల్లీలోని ఉత్తమ్‌నగర్ ఏరియాలో ఉన్న క్లాసిక్ హెయిర్‌సెలూన్‌కు వెళ్లాడు. బార్బర్ అజిత్‌తో మాట్లాడి ఆతడి సాదకబాధకాలు కలలు ఆశయాలగురించి తెలుసుకున్నారు. నెలకు రూ.14వేలునుంచి రూ.15 వేలమధ్య వస్తాయని, ఒక వ్యక్తి 15 వేలల్లో ఏం ఆదాచేస్తాడు ఏమీ మిగలదు కదా అని రాహుల్ అన్నాడు. ఇల్లు గడవడానికి, షాప్ రెంట్‌కే సరిపోతున్నాయని అజిత్ చెప్పాడు. ఇంటి అద్దె ఎంతని రాహుల్‌ప్రశ్నించగా అద్దె రూ.2500 అని తాను దివ్యాంగుడిన ఇకావడంతో ప్రభుత్వం నుంచి వచ్చే రూ.2500ను అద్దెకు చెల్లిస్తున్నట్లు చెప్పాడు. షాప్ పెట్టినపుడు మాభవిష్యతు మెరుగవుతుందని ఆశించామని, ఎంతో కష్టపడి పని చేస్తున్నానని, కానీ మేం ఇంకా ఇక్కడే ఉన్నాం అని అజిత్ అన్నాడు. తన భార్య హార్ట్‌పేషెంట్ అని కూడా వాపోయాడు. నిరుపేదలైన మాకు అండగా నిలిచేందుకు కనీసం ఈ వ్యక్తి అయినా ఉన్నారు. లేదంటే ఈ ప్రపంచంలో మమ్మల్ని ఎవరు పట్టించుకుంటారు రాహుల్‌జీని కలవడం నాకు ఎంతో సంతోషంగా ఉందని అజిత్ అన్నాడు. కాగా ట్రిమ్మింగ్ పూర్తయిన అనంతరం షాప్‌నుంచి బయటకు వెళ్లేముందు బార్బర్ అజిత్‌ను రాహుల్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. దీనితో అజిత్ కళ్లు ఒక్కసారిగా చెమర్చాయి. రాహుల్‌తోపాటు బయటకువెళ్లి వీడ్కోలు చెప్పాడు. ఇక ట్రిమ్మింగ్ చేస్తున్న సమయంలో అజిత్ చేతులు టెన్షన్‌తో వణికాయి. దీనితో ఆతడి చేయిపట్టుకుని టెన్షన్ పడొద్దని, ఆందోళన వద్దు అని రాహుల్ అన్నారు. ఔను సార్ బాగా ఒత్తిడిగా ఉందని ఆతడు చెప్పాడు. బార్బర్ అజిత్ భాయ్ మాట్లాడిన నాలుగు మాటలు ఆతడి కన్నీళ్లు నేడు దేశంలో కష్టపడి పని చేసే ప్రతి పేద, మధ్యతరగతి వ్యక్తుల గాథలను చాటి చెపుతున్నాయని ఎక్స్‌వేదికగా రాహుల్ గాంధీ రాసుకొచ్చారు.



# పెళ్లికి ఒత్తిడిచేసిందని ప్రియురాలి హత్య




**న్యూఢిల్లీ,అక్టోబరు 26:** పెళ్లిచేసుకుంటానని నమ్మించి ఏడునెలల గర్భవతిని చేసిన ప్రియుడు ఆమెను దారుణంగా కడతేర్చాడు. 19 ఏళ్ల సోని అనే యువతి ఢిల్లీలోని నాంగ్లోయి ప్రాంతానికి చెందిన ఆమె సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. ఆరువేల మందికిపైగా ఆమెకు ఫాలోవర్లు ఉన్నారు. ఆమెకు సంబంధించిన అనేక ఫోటోలు, విడియోలు కూడా ఆమె పోస్టుచేసింది. ఆమె తనతోపాటు ఉన్న బాయ్‌ఫ్రెండ్ సంజు ఆకా సలీమ్‌తో ఉన్న ఫోటోలు కూడా పోస్టుచేసిందని పోలీసులు తెలిపారు. అలాగే ఆమె ప్రియుడు సలీమ్‌కూడా ఆమెతో ఉన్న ఫోటోలను ఇన్‌స్టాలో పోస్టుచేసాడు. సోని కుటుంబసభ్యులకు ఈ సమాచారం తెలిసి ఎవరని ప్రశ్నించినపుడల్లా ఒక భూతం అని సమాధానం ఇచ్చేదని పోలీసులు చెప్పారు. ఏడునెలల గర్భవతి అయిన సోనిని అబార్షన్ చేయించుకోవాలని సలీమ్ ఒత్తిడి తెస్తున్నాడు. ఇదే విషయమై ఇద్దరిమధ్య అనేక సార్లు వాగ్వాదాలు కూడా జరిగాయి. చివరకు గత సోమవారం సోని సలీమ్‌ను కలిసేందుకు తన ఇంటి నుండి కొన్ని వస్తువులు కూడా తీసుకుని బయలుదేరి వెళ్లింది. సలీమ్ మరో ఇద్దరు ఆతడి స్నేహితులు కలిసి సోనిని హర్యానాలోని రోహతక్‌కు తీసుకెళ్లారు.అక్కడే ఆమెను హత్య చేసి ఆమె మృతదేహాన్ని కూడా ఖననం చేసేసారు. ఈకేసులో సలీమ్‌తోపాటు ఆతడి స్నేహితుల్లో ఒకరిని అరెస్టు చేసారు. మరొకడు పరారీలో ఉన్నాడని, త్వరలోనే ఆతడిని కూడా అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు.

# చట్టబద్ధత లేని భారతీయులను వెనక్కి పంపిన అమెరికా



**వాషింగ్టన్, అక్టోబరు 26:** అమెరికాలో అక్రమ వలసదారులను నియంత్రించాలని యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ ప్రయత్నిస్తున్నది. ఇందులో భాగంగా తమ దేశంలో అక్రమంగా ఉంటున్న భారతీయులను వెనక్కి పంపించినట్లు డిహెచ్‌ఎస్ పేర్కొంది. అక్టోబర్ 22న ప్రత్యేక విమానంలో వీరిని భారత్‌కు పంపినట్లు తెలిపింది. భారత ప్రభుత్వ సహకారంతోనే ఈ చర్యలు చేపట్టినట్లు అమెరికా వెల్లడించింది. చట్టబద్ధత లేకుండా అమెరికాలు ఉంటున్న భారతీయ పౌరులను వెనక్కి పంపాలని నిర్ణయించుకున్నాం. వలస వచ్చిన ప్రజలు స్మగ్లర్ల చేతిలో బందీలు కాకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నాం అని డిహెచ్‌ఎస్ సీనియర్ అధికారి క్రిస్టీ ఎ.కనెగాల్లో పేర్కొన్నారు. గత జూన్ నెలలో ది బోర్డర్ ప్రెసిడెన్షియల్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం అమెరికా నైరుతి సరిహద్దుల్లో అనధికార వలసలు 55 శాతం తగ్గినట్లు డిహెచ్‌ఎస్ గుర్తించింది. ఈ క్రమంలోనే 2024 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 1,60,000 మంది అక్రమ వలసదారులను వెనక్కి పంపినట్లు తెలిపింది. 495కు పైగా ప్రత్యేక విమానాల్లో 145 దేశాలకు చెందిన వలసదారులను వెనక్కి పంపింది. వీరిలో భారత్‌తోపాటు కొలంబియా, ఈక్వెడార్, పెరూ, ఈజిప్ట్, మారిటానియా, సెనెగల్, ఉజ్బెకిస్థాన్, చైనా దేశాల పౌరలు ఉన్నారు. ఈ చర్యలు కఠినమైన సరిహద్దు సమస్యలను పరిష్కరించడం, అక్రమ వలసలను నియంత్రించడంతో పాటు చట్టబద్ధమైన వలసల మార్గాలను ప్రోత్సహించేందుకేనని అమెరికా వెల్లడించింది.

# జెఇఇకి సిద్ధం కాలేకపోతున్నానని యువతి ఆత్మహత్య



**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** ఐఐటి జాయింట్ ఎంట్రన్స్ పరీక్షల్లో ప్రవేశం సాధించలేకపోయానన్న బాధతో ఢిల్లీలోని ఓఖ్లా ప్రాంతానికి చెందిన 17 ఏళ్ల యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఒక స్యూసైడ్‌నోట్‌ను కూడా ఆప్రాంతంలో వదిలిందని పోలీసులు చెప్పారు. ఐఐటి జెఇఇలో అనుకున్న లక్ష్యం సాధించలేకపోయానని ఆ లేఖలో ఉన్నట్లు తెలిపింది. పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఉదయం 11.25గంటలకు కాల్ వచ్చిందని, 17ఏళ్ల యువత ఓఖ్లా మెయిన్‌మార్కెట్‌లోని ఒక భవనం ఏడో అంతస్తునుంచి దూకి చనిపోయినట్లు తెలిపారన్నారు. జామియా నగర్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది వెంటనే ఆప్రాంతానికివెళ్లి పరిశీలనచేసారు. 12 తరగతి పాస్ అయిన ఆమె జెఇఇకి సిద్ధం అవుతున్నట్లు తెలిపారు. చదువులో ఉన్న ఒత్తిడి వల్లనే తాను అనుకున్న అంచనాలకు వెళ్లలేకపోతున్నానని అందుకే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు వెల్లడించింది. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023 సెక్షన్ 194 ప్రకారం కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# టివికి లారెన్స్ ఇంటర్వ్యూ: పోలీసు అధికారులపై చర్యలు



**చండీగఢ్, అక్టోబరు 26:** బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌పై బెదిరింపులు, మహారాష్ట్ర రాజకీయ నేత బాబా సిద్దిఖీ హత్య వంటి కారణాలతో దేశవ్యాప్తంగా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరు మారుమోగుతోంది. అయితే అతడికి సంబంధించిన వ్యవహారంలో ఇద్దరు డిఎస్పీలు సహా ఏడుగురు పోలీసులు సస్పెండ్ అయ్యారు. అతడు కస్టడీలో ఉన్న సమయంలో టివి ఇంటర్వ్యూకు అనుమతించినందుకు అక్కడి అధికారులపై పంజాబ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 2023 మార్చిలో ఒక టివి ఛానల్‌లో లారెన్స్‌కు సంబంధించిన రెండు ఇంటర్వ్యూలు ప్రసారం అయ్యాయి. ఈ వ్యవహారంపై పంజాబ్, హర్యానా కోర్టు సిట్‌ను ఏర్పాటు చేసింది. పంజాబ్‌లోని జైలు నుంచి వీడియో కాల్ ద్వారా ఒక ఇంటర్వ్యూ ఇచ్చాడని సిట్ గుర్తించింది. పంజాబ్ సింగర్ సిద్ధూ మూసేవాలా హత్య నేపథ్యంలో ఇది ప్రసారమైంది. దాంతో గ్యాంగ్‌స్టర్‌తో పోలీసులు చేతులు కలిపారంటూ అప్పట్లో మూసేవాలా తండ్రి ఆరోపించారు. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ కొన్నేళ్లుగా జైల్లోనే ఉంటున్నాడు. బ్యారక్‌ల్లోకి అక్రమంగా వచ్చే సెల్‌ఫోన్ల ద్వారా అనుచరులతో నిరంతరం టచ్‌లో ఉంటూ హత్యలకు ప్రణాళికలు రచిస్తున్నాడనే ఆరోపణలున్నాయి. సిద్ధూ మూసేవాలా, బాబా సిద్దిఖీపై దాడులు ఈ విధంగానే చేసినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉంటే ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య విషయం గురించి మాట్లాడుతూ కెనడియన్లకు సంబంధించిన సమాచారాన్ని భారత దౌత్యవేత్తలు సేకరించారని, వాటిని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు అందచేశారని ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే.

# ఎఐసిసి అధ్యక్షుడుగా రెండేళ్లు పూర్తిచేసుకున్న ఖర్గే

## రాహుల్,ప్రియాంక, కాంగ్రెస్ నేతల ప్రశంసలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:**కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడిగా మల్లిఖార్జున్‌ఖర్గే రెండేళ్లు విజయం తంగాపూర్తి చేసుకున్నందుకుగాను కాంగ్రెస్ శ్రేణులు అభినందనలు తెలిపాయి. లోక్‌సభలో ఇండియా కూటమి నాయకుడురాహుల్ గాంధీ ఖర్గే నివాసానికివెళ్లి అభినందనలు తెలిపారు. ఆయన తోపాటు సీనియర్ పార్టీనాయకులు అజయ్ మాకెన్, రాజీవ్‌శుక్లాలు కూడా ఖర్గేనివాసానికి వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ చీఫ్‌చేత ఒక కేక్‌ను కట్‌చేయించి ఈసందర్భంగా వేడుక నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడుగా ఖర్గే తనపదవీకాలంలోపార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేసారని నాయకులు ప్రశంసించారు. న్యాయయోధాగా ఆయన్ను కీర్తిం చారు. రాజ్యాంగ పరిరక్షణ లోను, ప్రజల శ్రేయ స్సు కోసం మల్లి ఖార్జున్ ఖర్గే నిరం తరం పనిచేసారని కాం గ్రెస్ ప్రధాన కార్యదర్శి వాయనాడు అభ్యర్థి ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. ప్రతికాంగ్రెస్ కార్యకర్తకు ఖర్గే దశాబ్దాల పార్టీ సేవలు స్ఫూర్తి దాయ కంగా నిలుస్తాయన్నారు. పార్టీ సంస్థా గత వ్యవహారాల కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఖర్గేను కలిసి అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షునిగా రెండేళ్ల కాలం పూర్తిచేసుకున్న ఖర్గేజీ మాతరానికి స్ఫూర్తి నిచ్చే నాయకుడని అన్నారు. బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ భావజాలాన్ని ఎదు ర్కొనేందుకు ఖర్గే, రాహుల్‌జీ నాయకత్వంలో మరింతగా ముందుకుపోతామ న్నారు. ఐదుద శాబ్దాల ఆయన అనుభవం పార్టీకేడర్‌కు ఎంతో ప్రేరణ ఇస్తుందని ఖర్గే నేతృత్వంలో పార్టీలోపని చేయడం తనకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు వేణుగోపాల్ తెలిపారు. రానున్నరోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింతగా శక్తివంతం అవుతుందని ఆయన అన్నారు.



### మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు హస్తం కసరత్తులు

# 23 మందితో రెండో జాబితా విడుదల



**ముంబయి, అక్టోబరు 26:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్‌పార్టీ 23 మందితో రెండో జాబితానుప్రకటించింది. ఈ జాబితాతో కాంగ్రెస్ పార్టీ మొత్తం 71మంది అభ్యర్థులను ప్రకటించినట్లయింది. పోలింగ్ నవంబరు 20వ తేదీ జర గనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఎంవిఎ కూటమిలో భాగస్వామిగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. రెండోజాబితాలో కొందరు కొత్త అభ్యర్థులు కూడా ఉన్నారు. ముగ్గరు మహిలలు ఒకే ఒక్క సిట్టింగ్ ఎమ్మెల్యే కైలాష్ గోరంట్యాల్ జల్నానుంచి మళ్లీ పోటీచేస్తున్నారు. సుమారు 13 మంది విదర్భ నుంచే ఉన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఈప్రాంతంలో పట్టుసాధించి మెజార్టీ సీట్లను రాబట్టాలని చూస్తోంది. వివాదాస్పదంగా ఉన్న నాగ్‌పైర్ సౌత్ స్థానంకాంగ్రెస్, ఎంవిఎ మిత్రపక్షం శివసేనమధ్య నలుగుతోంది. చివరకు కాంగ్రెస్ పార్టీకే కేటాయించడంతో పార్టీ అభ్యర్థిగా గిరీష్‌పాండవ్ ఎంపికయ్యారు. కాంగ్రెస్ నేత సునీల్ కేదార్ భార్య అనూజా సవ్నేర్ స్థానం నుంచి పోటీలో ఉన్నారు. సునీల్‌కు జైలు శిక్షపడటంతో ఆయన ఎమ్మెల్యేగా రాజీనామా చేసారు. సుప్రీం కోర్టులో ఆయన అప్పీలు ఇంకా పెండింగ్‌లోనే ఉంది. దీనితో పార్టీ ఆయన భార్యను రంగంలోకి దించింది. మాజీ మంత్రి వసంత్ పుర్కే సాంప్ర దాయంగా పోటీచేస్తున్న రాలేగాంవ్ స్థానం నుంచే పోటీచేస్తారు. ముంబయిలో కూడా కాంగ్రెస్ మూడు సీట్లకు అభ్యర్థులను ప్రకటిం చింది. కాలుభదేలియా ఖండ్‌వాలి ఈస్ట్‌నుంచి బిజెపి అభ్యర్థి అతుల్ భత్కల్కర్‌పై పోటీ చేస్తారు. యశ్వంత్‌సింగ్ చార్కోప్ నుంచి బిజెపికి చెందిన యోగేశ్ సాగర్‌పై పోటీ చేస్తారు. ఇక సియాన్ కోలివాడలో గణేశ్ యాదవ్ బిజెపి అభ్యర్థి తమిళ్ సెల్వన్‌పై పోటీకి సిద్ధం అయ్యారు. అదనంగా సీనియర్‌పార్టీనేత శివాజీ రాంవ్ మోఘే కుమారుడు జితేంద్ర ఆర్నీ ఎస్టీ సీటుకోసం పోటీపడుతున్నారు. బిజెపి రాష్ట్ర చీఫ్ చంద్రశేఖర్ భవాంకులేపై కంతి స్థానంలో సురేష్ భోయార్ పోటీ పడుతున్నారు. శేఖర్ షిండే వార్ధా నుంచి పోటీ చేస్తారని పార్టీ తెలిపింది. తొలిజాబితాలో 48మందిని ప్రకటించిన పార్టీ రెండో జాబితాలో 23 మందిని ప్రకటించింది.

# 12వ వార్డులో టీడీపీ సభ్యత్వ కార్యక్రమం



ఆరిలోవ, అక్టోబర్ 26, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం పరిధిలోగల స్థానిక 12వ వార్డు తోటగరువు ప్రాంతంలో ఉన్న పార్టీ కార్యాలయంలో శనివారం టీడీపీ సభ్యత్వ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి సన్యాసిరావు మాట్లాడుతూ వంద రూపాయిలు చెల్లించి సభ్యుత్వం పొందిన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించడంతో పాటు వారి పిల్లల చదువుకు సహకారం అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పార్లమెంట్ కమిటీ సెక్రటరీ ఏడువాక సన్యాసిరావు, వార్డు ఇంచార్జు ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, పోతిన భరత్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రికి ఘన స్వాగతం పలికిన బిసి నాయకులు

జగదాంబ,అక్టోబర్ 26, ప్రభాతవార్త



విశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు డోల వీరాంజనేయులు తొలిసారిగా నగరానికి విచ్చేసిన సందర్భంగా విశాఖజిల్లా బిసి సమైక్య సంఘం తరుపున ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు దువ్వారపురామారావు ఆధ్వర్యంలో సర్క్యూట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా విశాఖజిల్లా బిసి నాయకులంతా మంత్రికి సాదరంగా స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పెబ్బిలి రవికుమార్,తెలుగుదేశంపార్టీ విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు నరవపైడిరాజు వెంపటాపు నూకరాజు, బిసిసెల్ ప్రధానకార్యదర్శి అనసూరి మధు,ఎన్.రవికుమార్ గుర్రంనూకరాజు,నక్కల కనకమహాలక్ష్మి, అనసూయమ్మ,చిన్నప్పారావు, గండివిజయ అధిక సంఖ్యలో బిసి నాయకులు పాల్గొన్నారు.

# దీపావళి సందర్భంగా అమెజాన్ డాట్ ఇన్‌లో ఉత్పత్తులపై రాయితీలు

ఆరిలోవ, అక్టోబర్ 26, ప్రభాతవార్త

దీపావళి సందర్భంగా అమెజాన్ డాట్ ఇన్‌లో పలు ఉత్పత్తుల పై ప్రత్యేక రాయితీలు అందిస్తున్నారు. పలు వస్తువులపైన ఉత్తేజభరితమైన ఆఫర్లను క్రెడిట్, డిబిట్ కార్డ్ లావాదేవీల పై రూ.9,000 వరకు 10% ఆదాలతో పాటు పొందండి ఐసీఐసీఐ బ్యాంక్, ఏక్సిస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్, హెచ్‌ఎస్‌బిసి నుండి క్రెడిట్ కార్డ్ ఈఎంఐలను కూడా పొందవచ్చని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. అమెజాన్ డాట్ ఇన్ పై రూ. 10 వేలకిపైగా చేసిన కొనుగోళ్ల పై హెూమ్ అండ్ కిచెన్ యొక్క ఎంపిక చేసిన ఉపకరణాల పై రూ.1000 తగ్గింపు, కనీసం రూ. 1,500 కొనుగోళ్లతో హెూమ్, కిచెన్ అవుట్ డోర్ అవసరాలపై రూ. 300 తగ్గింపు వస్తుందన్నారు. ఇవే కాకుండా అనేక ఉత్పత్తులపై భారీ ఆధారాలు సొంతం చేసుకోవచ్చని తెలిపారు.

# భూపేష్‌నగర్‌లో మద్యం దుకాణం తొలగించాలని ఎస్ఎఫ్ఐ మద్దతు

జగదాంబ,అక్టోబర్ 26, ప్రభాతవార్త



34వ వార్డు భూపేష్ నగర్‌లో మద్యం దుకాణం తొలగించాలని కోరుతూ తొమ్మిది రోజులపాటు జరుగుతున్న పోరాటానికి భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్ తమ మద్దతును తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం విధానం లో భాగంగా ప్రాంతంలోకి నూతనంగా ఒక మద్యం విక్రయదుఖానం కొందరు వ్యక్తులు దక్కించుకున్నారని తెలిపారు. ఇది నిబంధనలకు పూర్తి విరుద్ధంగా ఉంది. పూర్తి నివాస గృహాల మధ్య కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం మద్యం దుకాణం వచ్చింది.ముఖ్యంగా ఈ ప్రాంత ఇలవేల్పు ఆలయానికి చేరువలోకి వచ్చిందన్నారు.ప్రభుత్వ నిబంధనలకు వ్యరేకంగా వంద మీటర్ల లోపు మద్యం దుకాణం ఉండరాదని ఆమె గుర్తుచేసారు. ఇక మీదట మద్యం విక్రయించడానికి వీలు లేకుండా తగుచర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# అందుబాటులో మాలబార్ మైన్ డైమండ్స్

ఆరిలోవ, అక్టోబర్ 26, ప్రభాతవార్త

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోలో రోజు ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, ప్లాటినం ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి తెలిపారు. ఈ సందర్భంగా విశాఖలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించినట్లు తెలిపారు. ఈ నెల 26 నుండి 03 నవంబర్ వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుందన్నారు. వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 10% ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ సదుపాయాన్ని పొందవచ్చని తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్దిపొందవచ్చన్నారు.

# ఫ్యాన్సీ కొవ్వొత్తుల తయారీపై శిక్షణ

జగదాంబ,అక్టోబర్ 26, ప్రభాతవార్త



దీపావళి పండుగను పురస్కరించుకుని బాలలకు మహిళలకు ఫ్యాన్సీ కొవ్వొత్తుల తయారీ పై ఉచిత శిక్షణ కార్యక్రమం బాల వికాస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఫిసి ంగ్‌హార్బర్ బీచ్‌రోడ్డులో గల బ్రిడ్జ్ స్కూల్‌హాల్లో వ్యవస్థాపక కార్యదర్శి నరవప్రకాశరావు మాట్లాడుతూ మహిళలు తీరిక సమయంలోస్వయం ఉపాధి కోర్సులలో విక్షణ పొంది ఆర్థికంగా బలపడాలన్నారు. తయారైన కొవ్వొత్తులను మార్కెట్ ధరకన్నా సగం ధరకే ఇస్తామన్నారు. తమ సంస్థ గత పదేళ్ళుగా బాలలు,మహిళల అభ్యున్నతికి పాటుపడుతుందన్నారు.దీపావళిని కొవ్వొత్తులతో జరుపుకోవాలని హితవు పలికి తయారుచేసిన కొవ్వొత్తులను విడుదల చేసారు. శిక్షకులు లక్ష్మితోపాటు బాలలు, మహిళలు పాల్గొన్నారు.

# జూ పార్కులో ముగిసిన జాతీయ స్థాయి కెపాసిటీ బిల్డింగ్ వర్క్ షాప్

ఆరిలోవ, అక్టోబర్ 26, ప్రభాతవార్త



ఇందిరా గాంధీ జూలాజికల్ పార్క్ మరియు సెంట్రల్ జూ అథారిటీ ఆధ్వర్యంలో జూ పార్క్‌లో జంతు సంరక్షణ బయాలజిస్ట్ కోసం ఈ నెల 24 నుండి 26వ వరకు మూడు రోజు పాటు జాతీయ స్థాయి కెపాసిటీ బిల్డింగ్ వర్క్ షాప్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఈ వర్క్ షాప్‌లో 15 రాష్ట్రాల నుండి కన్జర్వేషన్ బయాలజిస్టులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన దేశంలోని వివిధ జూ బయాలజిస్ట్ అందరికీ సర్టిఫికెట్లుతో పాటు మేమెంటోలను అటవీ సంరక్షణ అధికారి బి ఎం దివాన్ మైదీన్ చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జూ క్యూరేటర్ జి. మంగమ్మ మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ జూ కన్జర్వే షన్ బయాలజిస్టుల వృత్తిపరమైన సామర్థ్యాలను పెంపొందించడానికి, భారతదేశం అంతటా వన్య ప్రాణుల సంరక్షణలో ఉత్తమ పద్ధతులను ప్రోత్సహించడానికి ఒక ముఖ్యమైన దశను సూచిస్తుం దన్నా రు. ఈ కార్యక్రమంలో జూ అధికారులు, అటవీశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సినీ నటుడు రావురమేష్‌ను కలిసిన యాక్మి ప్రతాప్‌కుమార్



జగదాంబ,అక్టోబర్ 26, ప్రభాతవార్త

సినిమా షూటింగ్ నిమిత్తం విశాఖ విచ్చేసిన సినీ నటుడు రావురమేష్‌కుమార్‌ను యాక్మి ఈవెంట్ మేనేజర్ ప్రతాప్‌కుమార్ శనివారం రావురమేష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# సామ్‌సంగ్ హెల్త్ నుంచి మెడికేషన్స్ ప్రకటించిన సామ్‌సంగ్

విశాఖపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

వినియోగదారులు తమ ఆరోగ్యాన్ని మరింత సమగ్రంగా నిర్వహించడంలో సహాయపడటానికి వీలుగా సామ్‌సంగ్‌హెల్త్ యాప్ 2 నకు మెడికేషన్స్ ట్రాకింగ్ ఫీచర్ 1ని జోడించినట్లు భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ ప్రకటించింది.ఈ ఫీచర్ వినియోగదారులకు వారికి సిఫార్సు చేయబడిన లేదా ఓవర్దికౌంటర్ మందుల విధానాన్ని ట్రాక్ చేయడానికి వీలు కల్పించడమే కాకుండా ముఖ్యమైన వైద్య సమాచారం చిట్కాలను కూడా అందిస్తుంది. రక్తపోటు మధుమేహం పిసిఒఎస్ ఎసిఐడిస్ ఇతర దర్ఘీకాలిక వ్యాధులకు సంబంధించి చికిత్సలో ఉన్న వారికి సాంసంగ్ మందులకు కట్టుబడి ఉండే స్థిరత్వాన్ని ట్రాక్ చేయడంలో ఈ ఫీచర్ సహాయపడుతుంది.

## ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగుల

# సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి..!

## ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తుష్టి జోగారావు

కూనవరం, అక్టోబర్ 26, ప్రభాతవార్త




డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయడం లేదని, గత 17 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగులు అరకొర జీతాలతో తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని ఇకనైనా ఈ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేసి వారి డిమాండ్లను పరిష్కరించాలని ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తుష్టి జోగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున కూనవరంలో ఈ పథకంలో పనిచేస్తున్న సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకంలో 2500 మంది ఉద్యోగులు ఉన్నారని, వీరికి కనీస వేతనం అమలు కావడం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం కల్పించి వారి డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ పథకంలో 17 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారిలో కొందరు ఉద్యోగ రీత్యా రిటైర్‌మెంట్ కాగా, కొందరు రిటైర్‌మెంట్‌కు సైతం దగ్గరలో ఉన్నారని ఆయన వివరించారు. ప్రభుత్వాలు మారినా ఈ ఉద్యోగులకు ఎటువంటి ప్రయోజనం ఉండటం లేదని కూడా ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయడంతో పాటు వారి డిమాండ్లను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ పథకంలో ఉద్యోగుల సర్వీస్‌ను పరిగణలోకి తీసుకుని సినియారిటీ ప్రకారం ప్రమోషన్ కల్పించాలని అన్నారు. అలాగే చనిపోయిన ఉద్యోగులకు రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని, రిటైర్‌మెంట్ అయిన ఉద్యోగులకు 10 లక్షలు గ్రాడ్యుటీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 29 నుంచి తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఎన్టీఆర్ వైద్యసేవ ఉద్యోగులు పనిచేస్తున్న సమ్మెకు తమ అసోషియేషన్ తరుపున పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. వీరి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్యసేవ ఉద్యోగులు డి.సర్వేశ్వరరావు, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారంజకపాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

## -గత సభ్యత్వ నమోదు అధిగమించాలి ప్రగడ..

ఎలమంచిలి, అక్టోబర్ 26, ప్రభాతవార్త



అన్ని వర్గాల ప్రజలకు ప్రజారంజక పాలన అందించడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఆ దిశగా టిడిపి సభ్యత్వ నమోదు అధిగమించాలని ఎలమంచిలి నియోజకవర్గం ఇన్చార్జ్ నాగేశ్వంరరావు అన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ ఈనెల రోజులపాటు సభ్యత్వ నమోదుపై దృష్టి పెట్టి ఎలమంచిలి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపాని కార్యకర్తలకు ఇన్సూరెన్స్ భరోసాను అందించాలని తెలుగుదేశం పనిచేసి రాష్ట్రంలోనే ఎలమంచిలి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపాలని కార్యకర్తలకు ఇన్సూరెన్స్ భరోసాను అందించాలని తెలుగుదేశం పనిచేసి రాష్ట్రంలోనే ఎలమంచిలి నియోజకవర్గాన్ని అగ్రస్దానంలో నిలపాలని కార్యకర్తలకు ఇన్సూరెన్స్ భరోసాను అందించాలని తెలుగు దేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం కల్పిస్తుందని మట్టి ఖర్చులకు పదివేల రూపాయలు సాయం చేస్తుందని కార్యకర్తలకు విద్యా వైద్య రంగాలలో తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు ఈకార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు మాట్లాడుతూ ఎలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కంచుకోట అని, 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత అఖండ విజయంతో ప్రజల ముందుకు సభ్యత్వాన్ని తీసుకువెళ్లాలని తెలుగుదేశం పార్టీ సభ్యత్వం వివరాలను కార్యకర్తలకు రోజువారి వివరించడం జరుగుతుందని పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచితమైన స్థానం కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ సాయికృష్ణ రాష్ట్ర కార ్యదర్శులు రాజాన రమేష్‌కుమార్, ధూళి రంగనాయకులు మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా కమిటి సభ్యులు మండల కమిటి సభ్యులు క్లస్టర్ ఇంచార్జిలు యూనిట్ ఇన్చార్జులు, భూత్ ఇన్చార్జులు గ్రామ శాఖ అధ్యక్షులు టిడిపి సభ్యులు మహాశక్తి కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం.. ఆప్యాయంగా పలకరింపులో..దే'వన్' రెడ్డి

7వ పేజీ తరువాయి..

గత అసెంబ్లీ ఎన్నికల్లో సమీకరణలో భాగంగా టిక్కెట్ చేయిజారిన పార్టీని కన్నతల్లిగా భావించి ఆ ఆపీర్టలోనే కొనసాగుతూ, పార్టీకి పెద్దదిక్కుగా నిలుస్తూ, పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషికి పార్టీ శ్రేనులు నీరాజనాలు పలుకుతున్నారు. అందుకే శనివారం తిప్పల దేవన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను అట్టహాసంగా ఆత్మీయులు, పార్టీశ్రేణులు,ప్రజల మధ్య జరిగింది. వేల సంఖ్యలో నియోజకవర్గం ప్రజలు, నేతలు, అభిమానునలు,స్నేహితులు, కార్యకర్తలు పాల్గొని అభిమాన పూలవాన కురిపిస్తూ గజమాలతో సత క్కరిస్తూ, భారీ కేక్‌ను కట్‌చేసి నిండు నూరేళ్ళ జీవించాలని, రాజకీయంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కాబోయే ఎమ్మెల్యే అంటూ నినాదాలుచేస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా యువనేత తిప్పల దేవన్‌రెడ్డి మాట్లాడుతూ తన కుటుంబం గాజువాక ప్రజలకు అత్యంత సన్నిహితంగా ఉంటూ అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించిందని, తన తండ్రి మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తనకు స్ఫూర్తి అని అన్నారు. తాను బతికున్నంతవరకు ప్రజా సేవకే అంకితమని ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలకు అండగా ఉంటానని, ఇదే ఆప్యాయత, అభిమానం తనపై చూపాలని ప్రజలను కోరారు. ఈ పుట్టినరోజు వేడుకలో పార్టీశ్రేణులు, అభిమానులు, స్నేహితులు, బంధువులు, కుటుంబసభ్యులు, మహిళలు, నియోజకవర్గం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెల్లి తల్లికి న్యాయం చెయ్యని వ్యక్తి రాష్ట్ర మహిళలకు న్యాయం చెయ్యగలరా

## జనసేన పార్టీ ఉత్తర నియోజవర్గ సమన్వయకర్త ఉషాకిరణ్

విశాఖపట్నం, అక్టోబర్ 26 ప్రభాతవార్త




స్వంత చెల్లిని తల్లికి న్యాయం చేయ్యాలేని వ్యక్తి రాష్ట్ర మహిళలకు ఏవిధంగా న్యాయం చేస్తారని జనసేన పార్టీ ఉత్తర నియోజవర్గ సమన్వయకర్త ఉషాకిరణ్ అన్నారు. శనివారం సీతంపేటలో గల జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కి సొంతచెల్లి,తల్లి నే కోర్టుమెట్లకించారని ఆమె ఆవదేన వ్యక్తంచేసారు. జగన్‌మోహన్‌రెడ్డి జైలు పాలైనప్పుడు తల్లిచెల్లే కదా రాష్ట్రం అంతటా తిరిగి తన బిడ్డను రక్షించండని వేడుకున్నారని చెల్లి సుమారు 3వేల కిలోమీటర్లు పైడా పాదయాత్ర చేశారని ఆమె గుర్తుచేసారు. అవన్ని మరచిన జగన్‌మోహన్ రెడ్డి అధికారంలో కి వ చ్చిన తరువాత పరదాల మాటున్న తరిగడం మొదలు పెట్టారని ఆమె దుయ్యబట్టారు. దీని వలనే ఆపార్టీకి 11 స్థానాలకు పడిపోయిందని ఇదేవిధంగా ఉంటే రానున్న రోజుల్లో ఒక్కసీటు కూడా దక్కించుకోలేరని ఆమె జ్యోష్యం చెప్పారు. తమ అధినేత పవన్‌కళ్యాణ్ వ్యక్తి గత జీవితం కోసం మాట్లాడారని ,తమ హయాంలో ఏమి చేసారంటే దిశా యాప్ అని అంటారని అసలు ఆయాప్ వలన ఎవరికి లాభం కుదిరిందని ఆమె ప్రశ్నించారు. జగన్ ఎదుగుదల కోసం, తండ్రిని, బాబాయ్‌ని, చెల్లి తల్లిని కూడా వాడుకున్నారని ఆమె ఆరోపించారు. వీర మహిళలు పాల్గొన్నారు.

# గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ ముగుస్తుండడంతో అమేజాన్ పే రాయితీలు

విశాఖపట్నం అక్టోబర్ 26, ప్రభాతవార్త

అమేజాన్ పే ఈ చివరి నిమిషం లావాదేవీలను నిరంతరంగా సరసంగా అత్యంత బహుమానపూర్వకంగా చేయ డానికి ఇక్కడ సిద్ధంగా ఉంది మీరు వేగవంతమైన విహారయాత్ర కోసం బుక్కింగ్ చేయాలని కోరుకున్నా ధనత్రయోధశికి డిజిటల్ గోల్డ్ కొనుగోలు చేయడానికి లేదా కుంటుంబ సభ్యులకు డబ్బులు పంపించడానికి అమేజాన్ పే క్యాష్ బాక్ డిస్కౌట్లు బంపర్ రివార్స్ ను వివిధ శ్రేణులలో అందిస్తోంది ఈపండుగ సీజన్‌లో అమేజాన్ పే నుంచి అత్యంత ప్రయోజానాన్ని మీరు ఏ విధంగా పొందుతున్న, ఏవైనా ఆదాలను మీరు కోల్పోకుండా నిర్ధారించవచ్చు అకర్షణీయమైన డిస్కౌట్లతో ప్రయాణం డిజిటల్ గోల్డ్ పై భారీ ఆదాలు, యాప్స్‌లో అద్భుతమైన ఆఫర్లు అమేజాన్ పే లేటర్ యూజర్ల కోసం ప్రత్యేకమైన రివార్డ్స్ తదితర భారీ రైతులు అందిస్తున్నారు.

# కుటుంబ వారసత్వ ఆస్తిలో సమాన హక్కులు పొందలేకపోతున్న కుమార్తెలు

## -దేశవ్యాప్తంగా సన్‌ఫీస్ట్ నిర్వహించిన సర్వేలో వెల్లడి

విశాఖపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

భారతదేశంలో కుమారుల వలె కుమార్తెలకు కూడా కుటుంబ వారసత్వ ఆస్తిని పొందేందుకు సమాన హక్కులు ఉన్నప్పటికి వాస్తవానికి ఇది సత్య దూరంగానే ఉంటుందని కేవలం ఏడు శాతం కుమార్తెలు మాత్రమే ఆ వారసత్వ హక్కులు పొందుతున్నారని సన్‌ఫీస్ట్ సర్వే వెల్లడించింది ఈమేరకు విల్ ఆఫ్ చేంజ్ ప్రచారం ద్వారా చేసే కార్యక్రమంలో భాగంగా సన్‌ఫీస్ట్ మామ్స్ మా ్యజిక్ పరిశోధన నిర్వహించింది ఐటిసి లిమిటెడ్ ఫుడ్స్ డివిజన్ బిస్కెట్స్ కేక్స్ క్లస్టర్ ఆఫీసర్ అలీ హారిస్షేరీ మాట్లాడుతూ కేవలం 7శాతం కుమార్తెలు మాత్రమే వీలునామా ద్వారా సమాన వారసత్వాన్ని పొందుతున్నారని తమ అద్యయనములో తేలింది అన్నారు. బేటియన్ పరాయధన్ హోతిహైన్ అనే దీర్ఘకాల నమ్మకం ఇప్పటికీ భారతీయ కుటుంబాలలో చాలా ప్రబలంగా ఉందన్నారు. చాలా మంది తల్లులు తమ వారసత్వ ఆస్తి దగ్గరకు వచ్చసరికి తమ తల్లిదండ్రులు నుంచి అన్యాయమైన ప్రవర్తనను వారు ఎదుర్కొన్నారన్నారు. తమ కుమార్తెల కోసం వారు తమ స్వంత కుటుంబాలలో ఇప్పుడు నిజంగా మార్పును ప్రేరేపించగలరని విల్ ఆఫ్ చేంజ్ ప్రచారం ద్వారా కుమార్తెలకు సమాన వారసత్వ హక్కులను నిర్ధారించడానికి మార్పును తీసుకురావటానికి తల్లులను ప్రేరేపించగలమని మేము ఆశిస్తున్నాము అని అన్నారు.

## విశాఖ జిల్లా రెవెన్యూ అధికారిగా

# బాధ్యతలు స్వీకరించిన శ్రీ బి.హెచ్. భవాని శంకర్

విశాఖపట్నం, అక్టోబర్, 26, ప్రభాతవార్త



విశాఖ జిల్లా రెవిన్యూ అధికారి మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ గా శ్రీ బి.హెచ్ భవాని శంకర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ నెల 24 న శ్రీ బి.హెచ్ భవాని శంకర్ ను విశాఖ జిల్లా రెవిన్యూ అధికారిగా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన శనివారం విశాఖ జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ కె. మోహన్ కుమార్ నుండి భాద్యతలు స్వీకరించారు . ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీ బి.హెచ్ భవాని శంకర్ కు కలెక్టరేట్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పని చేస్తున్న కె. మోహన్ కుమార్ చిత్తూరు డిఆర్వోగా బదిలీ అయ్యారు.

# విశాఖలో ఆకట్టుకున్న పోలీస్ హౌస్

విశాఖక్రైమ్ ప్రభాతవార్త

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విశాఖనగరంలోని ఏఆర్ గ్రౌండ్లో పోలీసు శాఖ శనివారం ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ విద్యార్థులను ఆకట్టుకుంది పోలీసుల సేవలు వారు వినియోగించే ఆయుధాలు నేరస్తులను పట్టకోవడంలో వినియోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగించింది. కమ్యూనికేషన్ బాంబ్ డిటెక్షన్, డిస్పోజల్ డ్రోన్స వినియోగం వేలిముద్రల సేకరణ బాడీవార్న్ కెమెరాలు లాక్ హౌస్ మానిటరింగ్ సిస్టం బ్రీత్ ఎనలైజర్స్ సిగ్నల్స్ స్పీడ్ గన్ బాంబ్లను గుర్తించడంలో పోలీసు డాగ్స్ పనితీరును విద్యార్థులకు పోలీస్ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ఇంటర్వెన్షన్ సెంటర్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్

మధురవాడ, అక్టోబర్ 26, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కమిషనర్ హెల్త్ అండ్ ఫా ్యమిలి వెల్ఫేర్ స్టేట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి జగదీశ్వరరావు జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ వారి ఆధ్వర్యంలో విశాఖలో జిల్లాలోగల బ్లైండ్ గర్ల్స్ హైస్కూల్ సాగర్ నగర్‌లో ఆర్‌బిఎస్‌కె జిల్లా బాలల సత్వర చికిత్సా కేంద్రం డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ వైద్యులచే ఈస్క్రీనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించబడింది. దీనిలో భాగంగా 48మది పిల్లలని చిన్న పిల్లల వైద్యులు దంత వైద్యులు కంటి పరీక్ష నిపుణులు పిల్లలని పరీక్షించి వారికి అవసరమయిన చిక్సిత ఇవ్వడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పిజగదీశ్వరరావు, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. యన్ వి సమత, డా.వి సంధ్య రాణి, డా.సిహెచ సౌజన్య, డి భువనేశ్వరి ప్రియాంక పాల్గొన్నారు.

# ఏపీటీడీసీ చైర్మన్ డా. నూకసాని బాలాజీ విశాఖ డివిజన్ రివ్యూ...



విశాఖపట్నం, అక్టోబర్, 26, ప్రభాతవార్త

విశాఖ పర్యటనలో భాగంగా తొలుత "ఎక్స్ ప్లోర్ న్యూ ఆపర్చునిటీస్ అండ్ కొలాబరేట్ ఆన్ ఇన్వెస్ట్మెంట్ పాలసీస్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్" సెమినార్ లో ఏపీటీడీసీ చైర్మన్ డా. నూకసాని బాలాజీ పాల్గొని ప్రసంగించారు. ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్, విశాఖ డెవలప్మెంట్ కౌన్సిల్ మరియు టూర్స్ అండ్ ట్రావెల్స్ ఈ సెమినార్లో పాల్గొన్నారు. గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వ అరాచక పాలన వల్ల పర్యాటక రంగం పడకేసిందని, ప్రస్తుతం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చొరవతో తిరిగి పుంజుకుంటుందని, ఇటీవల పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలే ఇందుకు నిదర్శనమని అన్నారు.ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి గౌరవ ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యమిస్తారని వారి దర్శనికతను అమలు చేయటమే తమ ప్రధాన కర్తవ్యమని అన్నారు. అనంతరం చైర్మన్ విశాఖపట్నం డివిజన్ లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పునరుద్ధరణ పనులపై సమీక్ష నిర్వహించారు. డాక్టర్ ఎన్టీఆర్ బీచ్ రోడ్ లో ఉన్న అప్పుఘర్ టూరిజం హెూటల్ పునరుద్ధరణ పనులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సమీక్ష లో విశాఖపట్నం రీజనల్ డైరెక్టర్ మరియు డివిజనల్ మేనేజర్ పి.శ్రీనివాస్, ఏ పి టి డి సి బోర్డ్ డైరెక్టర్ సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు అనుగుణంగా

# ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా వైద్య సేవలు అందించాలి.

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, అక్టోబర్, 26, ప్రభాతవార్త



విశాఖపట్నం, అక్టోబర్ 26: జిల్లాలో నిబంధనలకు అనుగుణంగా ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా నెట్వర్క్ ఆసుపత్రులలో రోగులకు చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆసుపత్రి యాజమాన్యాలను ఆదేశించారు. శనివారం సాయంత్రం తన ఛాంబర్ లో ఎన్టీఆర్ వైద్య సేవ నెట్వర్క్ ఆసుపత్రులతో డిస్ట్రిక్ట్ డిసిప్లినరీ కమిటీ స్సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా ఆసుపత్రుల ప్రతినిధులను నిబంధనలకు అనుగుణంగా ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా వైద్య సేవలు అందించాలని లేని యెడల తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. విందా క్యాన్సర్ హాస్పిటల్, ఇండస్, మెడికవర్, అనిల్ నీరుకొండ , కిమ్స్ ఐకాన్, దమయంతి దుర్గా , గాజువాక ఆర్కే హాస్పిటల్ ప్రతినిధులు హాజరై డా:ఎన్టీఆర్ వైద్య సేవలు పై వచ్చిన పిర్యాదుల పై కలెక్టర్ కు వివరణ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ పలు ఆసుపత్రులపై వచ్చిన ఫిర్యాదులను విచారించి జరిమానా విధించారు. ఈ సమావేశంలో డా: పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డా: కె.అప్పారావు,ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ పాల్గొనడం జరిగింది.

# తొలి రోజే ప్రేక్షకుల విశేష ఆదరణ

## అందరినీ ఆలోచింపజేసే చిత్రం ఇది

## అందరి మన్ననలు పొందుతున్న ఎంత పని చేసావ్ చంటి సినిమా - హీరో శ్రీనివాస్



విశాఖపట్నం, అక్టోబర్, 26, ప్రభాతవార్త

పి జె కె మూవీ క్రియేషన్స్ బ్యానర్ పై శ్రీనివాస్ ఉలిశెట్టి హీరోగా, శాంతిప్రియ, హీరోయిన్లుగా ఉదయ్ కుమార్ దర్శకత్వంలో లడ్డే బ్రదర్స్ నిర్మించిన చిత్రం "ఎంత పని చేశావ్ చంటి" సినిమాకు తొలి రోజే ప్రేక్షకుల విశేష ఆదరణ పొందడంతో చిత్ర యూనిట్ ఆనందోత్సాహాలతో మునిగిపోయింది. ఈ మేరకు నగరంలోని వేంకటేశ్వర థియేటర్ లో శుక్రవారం సినిమా విడుదల పురస్కరించుకుని హీరో శ్రీనివాస్, దర్శకుడు ఉదయ కుమార్, హీరోయిన్లు నీహారిక, శాంతి ప్రియ, ఇతర నటీనటులు ప్రేక్షకులతో కలిసి సినిమా వీక్షించారు. ఈ సందర్భంగా చిత్ర హీరో శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ, తొలి రోజే ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వచ్చింది. కొత్త పాయింట్ టచ్ చేసి తీసిన సినిమా తొలిరోజే ప్రేక్షకుల ఆదరాభిమానాలను ఊహకు అతీతంగా వున్నాయి అని సంతోషం వ్యక్తం చేశారు. మంచి సినిమాలో అవకాశం ఇచ్చిన నిర్మాతలు లడ్డే బ్రదర్స్ కి ధన్య వాదాలు తెలిపారు. సినిమాలో తనను ఫోటోగ్రాఫర్ శంతోస్ తనను బాగా చూపించారు అని ప్రశంసించారు. నిర్మాత, దర్శకుల నమ్మకం నిలబెట్టుకున్నాను అని ప్రేక్షకుల ఆదరణ తో నిరూపించుకున్నాను. కుటుంబంలో జరిగే సంఘటనలు ఆధారంగా వున్న సినిమా కావడంతో ప్రేక్షకుల మన్ననలు పొందింది అన్నారు. మనిషి లోపల ఇంకోలా వుంటారు. పవన్ సిద్దార్థ్ వీనుల విందుగా సంగీతం అందించారు అని ప్రశంసించారు. అందరి లో కామన్ గా వున్న పాయింట్ తీసుకుని సినిమా వుంటుంది. చంటి పాత్ర వివాహం అయిన వ్యక్తి లో అంతర్గతం గా వుండే లక్షణాలు సినిమాలో చూపించాము అని పేర్కొన్నారు.

# బాలాజీ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రమును సందర్శన

మధురవాడ, అక్టోబర్ 26, ప్రభాతవార్త



బాలాజీ నగర్ పట్టణ ఆరోగ్య కే ంద్రమును సందర్శించి అక్కడ జరుగుతున్న ఆరోగ్య కార్యక్రమాలు గురించి సమీక్ష జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి జగదీశ్వరరావు చేశారు. జిల్లాలో డయేరియా కేసులు రాకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఇంటింటి సర్వే చేసి ఎవరికైనా డయేరియా లక్షణాలు కనిపించినట్లయితే వారికి సత్వర చికిత్స అందించి ముందుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారికీ తెలియజేయవలెను మెడికల అధికారులు ఏ ఎన్ఎంలు, ఇతర ఆరోగ్యసిబ్బంది అందరు కూడా అప్రమత్తంగా ఉండవలెను అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని ఆదేశించారు. తదుపరి వ్యాధి నిరోధక టీకాలు జరిగే ప్రాంతంను సందర్శించారు. అక్కడ గల ప్రజలతో మాట్లాడి బేడికి వేసి వాక్సిన్ అడిగి తెలుసుకున్నారు. తదుపరి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యాదికారి, సిబ్బంది అందరి హాజరు ఈహెచ్ఆర్ ఓపి సేవలు ల్యాబ్ టెస్టు మాతా శిశు ఆరోగ్య సేవలు అందరి హాజరు ఈహెచ్ఆర్ ఓపి సేవలు ల్యాబ్ టెస్ట్ శిశు ఆరోగ్య సేవలు గురించి అడిగి తెలుసుకన్నారు.

# ఘనంగా దేవత మూర్తుల విగ్రహ ప్రతిష్ట -హెూమం నిర్వహించిన పురోహితులు...





నక్కపల్లి, అక్టోబర్, 26, ప్రభాతవార్త

శ్రీ కనకమాలక్ష్మి బంగారమ్మ నూకాలమ్మల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో వందలాది మంది భక్తులు నడుమ పురోహితులు ఘనంగా నిర్వహిస్తున్నారు. అమలాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల సందర్భంగా రెండో రోజు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వందలాదిగా తరలివచ్చిన దంపతులుచే హెూమం నిర్వహించారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

వార్త

ఆదివారం, 27 అక్టోబరు, 2024






## టీడీపీ సభ్యత్వ నమోదును ప్రారంభించిన ఎంపీ భరత్

### తెదేపా సభ్యత్వ నమోదు

# కార్యక్రమం ప్రారంభం

నర్సీపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా రాష్ట్ర స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. శనివారం స్పీకర్ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం మండల నాయకులతో జరిగిన సమావేశం లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంబించారు. మొదటి సభ్యత్వాన్ని స్పీకర్ అయ్యన్న సతీమణి పద్మావతి స్వయంగా నమోదు చేసుకున్నారు. స్పీకర్ అయ్యన్న మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్రం మొత్తం లూటీ అయిందిన తెలుగుదేశం ప్రభుత్వం నాలుగు నెలల్లో నర్సీపట్నం నియోజకవర్గం అభివృద్ధి రూ40కోట్ల చేటాయించినట్లు తెలిపారు. కేటాయించిన పనుల్లో నాణ్యత తప్పనిసరి అని ఆ బాధ్యత గ్రామ నాయకులదేనని ఆయన చెప్పారు. నాణ్యతా ప్రమాణాలు లేకుండా పనులు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నిధులు వృధా కాకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి మండలంలోని 10గ్రామ పంచాయితీలకు స్మశానాల అభివృద్ధికి నిధులు మంజూరు చేశామని తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా కొత్త ఆలయాలు అసంపూర్తిగా ఉన్న ఆలయాలు నిర్మించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. గ్రామాల్లో తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పటిష్టంగా చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రెండేళ్లకి 100రూపాయలు చెల్లిస్తే సభ్యులకు ఇన్సూరెన్స సదుపాయం కూడా ఉంటుందని ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు 5లక్షలు ఇన్సూరెన్స్ ఇస్తామని వివరించారు. గతంలో ఈ మొత్తాన్ని 2లక్షలుగా నిర్ణయించినా ఇప్పుడు దానిన పెంచినట్లు తెలిపారు. మృతిచెందిన వారికి పదివేల రూపాయలు ఖర్చు భారం కూడా తెలుగుదేశం పార్టీ భరిస్తుందని చెప్పారు. సభ్యత్వం కలిగి ఉన్న కుటుంబాల్లో తల్లిదండ్రులు మరణిస్తే పిల్లలకు తెలుగుదేశం పార్టీ విద్య వైద్యం, సదుపాయం కల్పిస్తుందని వివరించారు. బాబు సూపర్ సిక్స్ లో భాగంగా దీపావళి నుంచి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ మొదటి విడతగా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. తాండవ రిజర్వాయర్ కు నాలుగు నెలల్లో రెండు కోట్ల పదిలక్షల రూపాయలు నిధులు తెచ్చినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఐదు సంవత్సరాలకు ఏడు లక్షల రూపాయలు కూడా చేయలేకపోయారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రమణమ్మ మండల ముఖ్యనాయకులు బూత్ కన్వీనర్లు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

పాల్గొన్న స్పీకర్ అయ్యన్న




### కొత్తూరు గ్రామంలో

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్



ఎలమంచిలి, అక్టోబర్ 26, ప్రభాతవార్త

నియోజకవర్గంలోని రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామంలో శనివారం ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలోని సిసి రోడ్లు వాటర్ ప్లాంట్ డ్రైనేజీ స్కూల్ ప్రహరీ గోడలు శంకుస్థాపన చేశారు. అభివృద్ధి జరగాలంటే కూటమి ప్రభుత్వం లోనే జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పవన్‌కళ్యాణ్ ఆంద్రప్రదేశ్న అభివృద్ధి లో రాష్ట్రంలోనే మొదటి వరుసలో ఉండే విధంగా కృషి చేస్తున్నారన్నారు కూటమి ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతూనే రాష్ట్రం అభివృద్ధి చెందుతూనే రాష్టటం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం అధికారులు జనసేన తెలుగుదేశం బిజెపి నాయులు పాల్గొన్నారు.



### తల్లిదండ్రుల ప్రమేయం ఉంటే

# విద్యార్థుల చదువులు బాగుంటాయి

**మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలు విజయవంతం చేయాలి : కలెక్టర్ ఎం.ఎన్.హారేంధిర ప్రసాద్**



విశాఖపట్నం , అక్టోబర్ 26 ప్రభాతవార్త

తరగతి గదిలో చదివే ప్రతి విద్యార్థి పట్ల వారి తల్లిదండ్రుల ప్రమేయం తప్పక ఉండాలని, విద్యార్థి యొక్క చదువు, అలవాట్లు గమనించాలని ఇందు నిమిత్తం జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హారేంధిర ప్రసాద్ విద్యాశాఖ అధికారులకు సూచించారు. నవంబర్ 14న జరుగు మెగా పేరెంట్ టిచర్స్ సమావేశంలో పై జిల్లా విద్యాశాఖ అధికారులతో శనివారం సమీక్షా సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి అపార్ ఐడి క్రియేట్ చేయలని ఆధార్‌తో అనుసంధానం నర్విహించాలని ఈ చర్యను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.నవంబర్ 14న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కొరకు ఉపాధ్యాయుల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని , దీని కోసం ప్రతి రోజు తరగతి గదిలో ప్రార్థన సమయంలో విద్యార్థులకు వివరించాలని అన్నారు. ఈ మెగా పేరెంట్ టీచర్ సమావేశం జరుగు రోజునకు ఉపాధ్యాయులు ముందుగానే పాఠశాల యొక్క సాధించిన విజయాలు, అకాడమిక్ వివరాలు, అడ్మిషన్లు మొదలగునవి సిద్ధం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు.

**విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి..**

ప్రభుత్వ పాఠశాలలో ఆర్థికంగా వెనుకబడిన తల్లిదండ్రులు విద్యార్థులను చేర్పిస్తున్నారని వారిని వారి పిల్లల చదువుల పట్ల సరైన అవగాహన లేనందున ఈ సమావేశం ద్వారా పిల్లల చదువులు, వారి అలవాట్లు పట్ల ఉపాధ్యాయులు అవగాహన లేనందున ఈ సమాశం ద్వారా పిల్లల చదువులు, వారి అలవాట్లు పట్ల ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం తరుపున జరుగుతున్న అన్ని కార్యక్రమాలను ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి యొక్క ప్రవర్తన, చెడు అలవాట్లు, పిల్లల యొక్క హాజరు తదితర విషయాలను గమనించాలని అన్నారు. అదేవిధంగా ఆధార్ అప్డేషన్ కొరకు విద్యార్థులకు ప్రత్యేకంగా ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.ప్రేమ్‌కుమార్, ఉప విద్యాశాఖ అధికారి రవీంధ్రబాబు, పలువురు ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం.. ఆప్యాయంగా పలకరింపులో..'దే'వన్' రెడ్డి

ఘనంగా యువనేత పుట్టినరోజు వేడుకలు
-శుభాకాంక్షలతో ముంచెత్తిన పార్టీశ్రేణులు, అభిమానులు, ప్రజలు -ఎమ్మెల్యేగా చూడాలంటున్న నియోజకవర్గం ప్రజలు
-ప్రజాసేవకు అంకితమంటున్న తిప్పలదేవన్‌రెడ్డి



గాజువాక,అక్టోబర్ 26, ప్రభాతవార్త

ఉన్నత విద్యావంతుడు, తరగని ఆస్తికి వారసుడు, పైగా సినీ హీరో, జనసేనపార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌నే మట్టికరిపించి అసెంబ్లీలో అడుగుపెట్టిన రియల్ హీరో మాజీ ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి తనయుడు. ఎటుచూసిన వెలితిలేని విలువైన జీవితం, బంగారుభవిష్యత్.కానీ అవన్నీ పక్కనపెట్టి ప్రజాసేవకే తన జీవితం అంకితమంటు నిత్యం ప్రజలతో మమేకం అవుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజా శ్రేయస్సే తన శ్రేయస్సుగా భావిస్తూ, ప్రజా నాయకుడిగా ముందుకు సాగుతున్నారు. వైసిపి యువనేత, గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి తనయుడు, గాజువాక వైకాపా పరిశీలకులు తిప్పల దేవన్‌రెడ్డి, బిసిరోడ్డు పెదగంట్యాడప్రాంతంలో నివాసముంటున్న దేవన్‌రెడ్డి నియోజకవర్గంలోనేకాదు, జిల్లా,రాష్ట్రస్థాయిలో పార్టీలకు అతీతంగా మంచి గుర్తింపు ఉన్న వ్యక్తిగా సుపరిచితుడు దేవన్‌రెడ్డి.తండ్రి నుంచి రాజకీయ వారసత్వం పొందిన దేవన్‌రెడ్డి రాష్ట్ర వైకాపా అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అత్యంత సన్నిహితులలో ఒకరు అన్నవిషయం అందరికి తెల్సిందే. తండ్రికి తగ్గ తనయుడిగా నిత్యం ప్రజల అవసరాలను,సమస్యలను తెల్సుకుంటు క్షణాల్సోంఘటన స్థలానికిచేరుకుని తన వంతు సహాయ సహకారాలను అందించడంతో ప్రజా మన్ననలు వర్షం కురిపిస్తున్నారు. నియోజకవర్గం ప్రజలు,కులం,మతం,చిన్నా, పెద్ద, తన,మన,బేధం తేడా లేకుండా పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు పరిష్కరించడంతో ఆర్థిక చేయూత నందించడంతోనియోజకవ్గం ప్రజలలో మంచి గుర్తింపు ఉంది. నియోజకవర్గంలోని అణువణువు అవపోషన పట్టిన వ్యక్తిగా ప్రజల పక్షాన నిలుస్తూ సమస్య పరిష్కరించడంలో ఎంత దూరమైనా వెళ్ళగలిగే మనస్తత్వం దేవన్ సొంతం. అందుకే అపారమైన ప్రేమను, గౌరవాన్ని చూపుతున్నారు. గాజువాక ప్రజలు. అధికారంలో ఉన్నా, ప్రస్తుతం అధికారం కోల్పోయినా ప్రజా సమస్యలు తన సమస్యలుగా భావిస్తు అదే దూకుడు ప్రదర్శించడంతో గాజువాక వైకాపాలో తిరుగులేనిప్రజా నాయకుడిగా ఎదిగారన్నది జగమెరిగిన సత్యం. వైకాపా అధికారం కోల్పోవడంతో ఆ పార్టీలో అన్ని అనుభవించిన నేతలు సైతం పక్కపార్టీలోకి జంప్ అవుతుంటే మిగతా 6లో

## విశాఖలో ఆకట్టుకున్న పోలీస్ హౌస్




## మన్యంలో వెలసిన అందాలు



## పార్టీలో పదవులు పొంది స్వలాభం కోసమే వేరే పార్టీలో చేరారు

**ఒకరిద్దరూ పార్టీని వీడితే నష్టం లేదు: అల్లూరి జిల్లా వైసీపీ కార్యదర్శి కంకిపాటి గిరిప్రసాద్**

గూడెం కొత్తవీధి, అక్టోబర్, 26, ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పదవులతో గుర్తింపు పొంది స్వప్రయోజనాల కోసం ఒకరిద్దరూ పార్టీని వీడితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నష్టమేమి లేదని అల్లూరి జిల్లా వైకాపా కార్యదర్శి కంకిపాటి గిరి ప్రసాద్ అన్నారు.పాడేరు కేంద్రంగా కొంతమంది నాయకులు జనసేన పార్టీలో చేరిన వార్తలపై ఆయన స్పందించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ అంతా పార్టీ పక్షాన ఉన్నారని వైసీపీలో పదవులు పొంది ఈరోజు జనసేనలో చేరి ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తమ సొంత స్వప్రయోజనాల కోసమే పార్టీని వీడారని కార్యకర్తలుగా ఉన్నవారిని ఉన్నత పదవులు ఇచ్చి గౌరవించిన వైకాపా పార్టీని ద్రోహం చేయడంపై పార్టీ మారిన నాయకులు ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు. రోజుకో పార్టీ మారేవారికి భవిష్యత్తు ఉండదని నియోజకవర్గస్థాయిలో ఒక పార్టీలో గెలుపొంది స్వలాభాల కోసం మరో పార్టీని చేరిన వారి పరిస్థితి ప్రత్యక్షంగా చూస్తున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న పరిణామాలను పరిస్థితులను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటడం ఖాయమని పార్టీ మారిన వారికి భవిష్యత్తు ఉండదన్నారు.

## ప్రవీణ్ కుమార్ మృతికి కారకులైన వైస్ ప్రిన్సిపాల్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలి

**ఆ కుటుంబానికి 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి: ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జీవన్ కృష్ణ.**

**గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ.**

పాడేరు, అక్టోబర్, 26, ప్రభాతవార్త



అరుకు ఏపీఆర్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బద్నాయక్ ప్రవీణ్ కుమార్ మృతికి కారణమైన వైస్ ప్రిన్సిపల్ ను కఠిన చర్యలు తీసుకొని అరెస్టు చేయాలి. మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జీవన్ కృష్ణ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండలం జోలాపుట్టు పంచాయితీ పొలిపుట్ గ్రామస్థులు బోద్నాయక్. ఈశ్వర్ నిలమ్మ దంపతుల కుమారుడు ప్రవీణ్ కుమార్ అరుకు ఏపీఆర్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్నాడు గత వారం రోజుల క్రితం అకారణంగా పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రవికిరణ్ పై భౌతిక దాడి చేశారని, తల శరీరం పై గట్టిగా కౌకు దెబ్బలు తగలడంతో సృహతపి పడిపోవడంతో దానితో విషయం తెలుసుకొన్న తల్లి తండ్రుల పాఠశాలకు వెళ్లి గట్టిగా నిలదీయగా అరుకులో వైద్యం అందించి కొన్ని రోజుల పాటు ఇంటికి పంపించారని, అయిన ఆరోగ్యం మెరుగు పడకపోవడంతో విశాఖ కేజీహెచ్ లో చేర్చారు. ఆరోగ్యం విషమించి ఈ రోజు మరణించారు. ఆశ్రమ పాఠశాలలో తరచు విద్యార్థులు మరణిస్తున్న ఐటీడీఏ అధికారులు జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు. విద్యార్థులు చనిపోతున్న కనీసం విచారణ జరపలేని స్థాయిలో అధికారులు ఉన్నారని, ఆశ్రమల్లో హెల్త్ అసిస్టెంట్ నియమించాలి, హెల్త్ అసిస్టెంట్ లేకపోవడం వలన అనేకమంది విద్యార్థులు చనిపోతున్న ఆశ్రమ పాఠశాలలో సరైనవి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయకపోవడం తరచు చనిపోతున్న పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమన్నారు. ప్రవీణ్ కుమార్ మృతి గల కారణాలు వెంటనే విచారణ జరిపించి వైస్ ప్రిన్సిపాల్ పై తక్షణ చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని ఆ కుటుంబానికి 10 లక్షల రూపాయలు నష్టపరిహారం అందించాలని వారు ఒక ప్రకటన డిమాండ్ చేశారు. ఆశ్రమ విద్యార్థుల మృతిపై అధికారులు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంపై భవిష్యత్తులో పెద్ద ఉద్యమాన్ని చేపడతామని వారు హెచ్చరించారు.

## టిడిపి సభ్యత్వం తీసుకో-నీ భవిష్యత్తుకు భరోసా కల్పించుకో..

పాడేరు, అక్టోబర్, 26, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకో-నీ భవిష్యత్తుకు భరోసా కల్పించుకో అని మాజీ మంత్రి కిడారిశ్రావణ్ కుమార్, పాడేరు తెదేపా ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు.శనివారం రాష్ట్రవ్యాప్తంగా తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,జాతీయ కార్యదర్శి నారా లోకేష్, తెదేపా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా తెదేపా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాడేరు నియోజకవర్గం తెదేపా ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అరకు పార్లమెంట్ ఇంచార్జీ కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు జిల్లాకు సంబంధించిన రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, ఎం వి వి ఎస్ ప్రసాద్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ ఇంచార్జ్ కిడారి శ్రావణ్ కుమార్,ఈశ్వరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించుకోవాలని అన్నారు. రూ 100 చెల్లించి సభ్యత్వం తీసుకున్న వారికి గతంలో రూ రెండు లక్షలు గా ఉన్న ప్రమాద భీమను ఇప్పుడు రూ ఐదు లక్షలకు పెంచారని, రూ లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం తెలుగుదేశం పార్టీ అందిస్తుందని, సభ్యత్వ కార్డు ఉన్న వారికి చనిపోయిన రోజే అంత్యక్రియలకు రూ 10,000 అందించి కార్యకర్తల కుటుంబాలకు విద్యా, వైద్యం,ఉపాధి కోసం పార్టీ సాయం అందించి వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నారు.ప్రతి ఒక్క క్లస్టర్ ఇంచార్జీలు,యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, నియోజకవర్గ ముఖ్య నేతలు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, అందరూ సమన్వయంతో పనిచేసే అత్యధిక సంఖ్యలో ప్రజలను చైతన్యపరిచి తెదేపా సభ్యత్వ నమోదు చేయించాలని, చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, అరకు పార్లమెంట్ నాయకులు, పాడేరు నియోజకవర్గం 5 మండలాల మండల అధ్యక్షులు, కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీలు, జెడ్పిటీసిలు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 80వ ఐక్యరాజ్య సమితి అవతరణ ఉత్సవాలు

పాడేరు, అక్టోబర్, 26, ప్రభాతవార్త



సికె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 80 వ ఐక్యరాజ్య సమితి అవతరణ ఉత్సవాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని రాజనీతి శాఖ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డా చిట్టబ్బాయి మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ఆశయాలను వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డా రామ్ మాట్లాడుతూ ఐ రా స గొప్ప తనాన్ని పాటించాలన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు మరియు రాజనీతి శాస్త్ర అధిపతి డా వి. రమేష్ బాబు ఐక్యత రాజ్యసమితి స్థాపన ఆశయాలను, అది సాధించిన విజయాలను వివరించారు. భవిష్యత్తులో అందరూ ప్రతి విద్యార్థి తప్పక సమితి ఆశయాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుమిత్ర ,మత్స్యరాజు, గోవిందరావు, అచ్చుత్, కోటేశ్వర రావు, సౌజన్య , శంకర రావు,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గౌరిశంకర్ గారు వందన సమర్పణ చేశారు.

## మినుములూరు పి.హెచ్.సిజోనల్ మలేరియా అధికారిణి డా. వి.శాంతి ప్రభ ఆకస్మిక తనిఖీలు

పాడేరు, అక్టోబర్, 26, ప్రభాతవార్త



విశాఖపట్నం జోనల్ మలేరియా అధికారిణి డా. వి శాంతి ప్రభ శనివారం పి.హెచ్.సి మినుములూరు ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని వైద్యాధికారిణి డా. సాయి శ్రీ తెలియజేసారు. ఐటీడిఏ పి.హెచ్.సి పరిధిలో నమోదైన మలేరియా కేసులపై ఆరాతీశారు. వారికి అందించిన చికిత్సల(గూర్చి) అడిగి తెలుసు కున్నారు అందుబాటులో ఉన్న మలేరియా మందులను పరిశీలించారు. గ్రామాలలో నమోదైన మలేరియా కేసుల గూర్చి, మలేరియా, డెంగ్యూ వ్యాధి అదుపునకు తీసుకున్న చర్యలపై .జిల్లా మలేరియా అధికారి కార్యాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలికలు) కందమామిడి స్కూల్ ను సందర్శించారు ఐటీఏ నమోదైన మలేరియా కేసులను పరిశీలించడం జరిగింది. సిక్ రూమ్ ను తనిఖీ చేశారు. పి.హెచ్.సి వైద్యాధికారిణి ఆధ్వర్యంలో పనిచేస్తున్న 4 టీమ్స్ గా ఏర్పడి స్కూల్ లో గల 318 మంది విద్యార్థులను మాస్ రక్త పూతలు సేకరించి మలేరియా నిర్ధారణ కొరకు ల్యాబ్ కు పంపించారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి మినుములూరు వైద్యాధికారిణి డా. సాయి శ్రీ, అసిస్టెంట్ మలేరియా అధికారి శేషయ్య కన్సల్టెంట్ శ్రీనివాస్,ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, సబ్ యూనిట్ అధికారి ధనుంజయ్, పి.హెచ్.సి సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తూరు గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్....

ఎలమంచిలి, అక్టోబర్, 26, ప్రభాతవార్త





నియోజకవర్గంలోని రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామంలో శనివారం ఎమ్మెల్యే సుందరపువిజయకుమార్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు గ్రామంలోని సిసి రోడ్లు వాటర్ ప్లాంట్ డ్రైనేజ్ స్కూల్ ప్రహరీ గోడలు శంకుస్థాపన చేశారు . అభివృద్ధి జరగాలంటే కూటమి ప్రభుత్వం లోనే జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లో రాష్ట్రంలోనే మొదటి వరుసలో ఉండే విధంగా కృషి చేస్తున్నారాన్నారు కూటమి ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని గ్రామాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు పాల్గొన్నారు..

## విద్యార్థినిపై లైంగిక వేధింపులు గురిచేసిన కేర్ టేకర్‌పై చర్యలు తీసుకోవాలి.. ఎస్ఎఫ్ఐ

ఎలమంచిలి, అక్టోబర్, 26, ప్రభాతవార్త



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలోఎలమంచిలి మండలం లైను కొత్తూరు గ్రామంలో ఉన్న న్యూ లైఫ్ హాస్టల్ 9వ తరగతి విద్యార్థిని పై లైంగిక వేధింపులకు గురిచేసిన న్యూ లైఫ్ హాస్టల్ కేర్ టేకర్ పై సమగ్రమైన విచారణ నిర్వహించి ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ద్వారా చట్ట ప్రకారం శిక్షించాలని స్థానిక ఎమ్మార్వో కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ డివిజన్ సెక్రెటరీ మణికంఠ డివిజన్ అధ్యక్షుడు కేశవ మాట్లాడుతూ న్యూ లైఫ్ హాస్టల్లో సుమారుగా 50 మంది విద్యార్థులు చదువుతున్నారని విద్యార్థులకు రక్షణ కల్పించేటువంటి కేర్ టేకర్ లైంగిక వేధింపులకు పాల్పడడం చాలా సిగ్గుగా ఉందని మన సమాజంలో ఆడపిల్లలకు పాఠశాలలో కళాశాలలో హాస్టల్లో ఎక్కడ కూడా సరైన భద్రత లేదని ఎప్పుడు ఎక్కడ ఎవరు దాడి చేస్తారో అని భయం భయంగా ఉంటున్నారని ఢిల్లీలో ఒక ఆడపిల్లలపై అత్యాచారం చేస్తే నిర్భయ వచ్చిందని అదేవిధంగా హైదరాబాదులో మరొక అమ్మాయిపై అత్యాచారం చేస్తే దిశా వచ్చిందని అదేవిధంగా మన రాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతంలో ప్రతిరోజు కూడా ఒక సంఘటన జరుగుతోంది కానీ చట్టాలు ఎందుకు బలంగా బలపరచడం లేదు ఆడపిల్లలకి ఎందుకు రక్షణ కల్పించలేక పోతుంది ప్రభుత్వం అంటూ మండిపడ్డారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బలమైన చట్టాలు సమాజంలోకి తీసుకురావాలని ఎవరైనా ఆడపిల్లలపై అత్యాచారం మానభంగాలు వంటివి ఏమైనా చేస్తే వారిని 24 గంటలు మించకుండా ఉరితీయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా న్యూ లైఫ్ హాస్టల్ కేర్ టేకర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రవి శ్యామ్ కిరణ్ సిద్ధు తదితరులు పాల్గొన్నారు

## పశుగణన వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

**పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి రాజశ్రీ**

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 26, ప్రభాతవార్త



పశు పశుగణ ద్వారా గిరిజన గ్రామాల్లో సమగ్ర సమాచారాన్ని రైతులు అందించాలని పశు వైద్యాధికారి రాజశ్రీ కోరారు. శనివారం దుంబ్రిగుడ పశువు సం0వర్ధక శాఖ కార్యాలయంలో సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం, పశు గణాన కార్యక్రమమును వివరించే పోస్టర్లను వైద్యాధికారి రాజశ్రీ చేతుల మీదుగా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ 21 అఖిలభారత పశువు గణన కార్యక్రమంలో భాగంగా పశువుల లెక్కింపు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ఎన్ని పశువులు ఉన్నాయో గుర్తించడం ద్వారా ప్రజా సంక్షేమానికి అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. పశువుల సంఖ్యను లెక్కించడం ద్వారా రైతులకు అవసరమైన పాలు సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టడంలో ఎంతో సహకరిస్తుందన్నారు. దీని ద్వారా పశువుల రంగానికి నూతన పథకాలు రూపకల్పనకు పశువు గణన ఎంతో ఉపయోగపడుతుందని వెంటనే పశుగణన సర్వేను ప్రారంభించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది సుబ్బారావు, సంజీవ్, అప్పారావు, జయరాజు, మనోజ్ కుమార్, మహేష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మన్యంలో వెలసి అందాలు



దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 26, ప్రభాతవార్త

మన్యంలో వెలసి అందాలు ప్రారంభమైంది. పర్యటకులకు ఎంతగానో ఆకట్టుకుంటున్న వెలిసి అందాలు చూపరులకు ఎంతో ఎంతో అందంగా ఆకర్షణమైంది. అరకు పాడారు జాతీయ రహదారికి ఇరువైపులా గిరిజన రైతులు సాగు చేస్తున్న పెరట్లో కలిసి అందాలను పర్యటకుల మనుషులను దోచుకుంటూ ఆందోళనలో కుటుంబ సమేతంగా ఫోటోలు తీసుకుంటూ ఎంతో ఆనందంగా గడుపుతున్నారు.ఈ అందాలు పసుపు రంగులో ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.

## 28న కసింకోట సిఐ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య, రక్తదాన శిబిరం

కశింకోట అక్టోబర్, 26, ప్రభాతవార్త



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా. అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న మార్కెట్ యార్డ్ లో గల కళ్యాణ మండపంలో ఈనెల 28న సోమవారం ఉదయం 7 గంటల నుండి ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు సి ఐ స్వామి నాయుడు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరాన్ని అనారోగ్యంతో బాధపడుతున్న వారు అందరూ వినియోగించుకోవాలని కోరారు. వైద్య పరీక్షలు అనంతరం ఉచిత మందులు సరఫరా చేస్తారని చెప్పారు.అలాగే యువకులు ముందుకొచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలని విజ్ఞప్తి చేశారు. రక్తదానం వలన ప్రమాదాలకు గురైన వారికి ప్రాణాలు నిలబెడతాయని చెప్పారు. ఇంకా రక్తహీనతతో బాధపడిన వారికి రక్తదానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, యువకులు, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొవాలని సిఐ స్వామి నాయుడు విజ్ఞప్తి చేశారు

## పెంజేరువూ ఏరియాలో మాస్ క్లీన్లీనెస్ డ్రైవ్

ఎలమంచిలి, అక్టోబర్, 26, ప్రభాతవార్త



పురపాలక సంఘ ఆధ్వర్యంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛతాహి సేవ-2024 కొనసాగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఆధ్వర్యంలో స్థానిక సైతార్ పేట రోడ్డు పెంజేరువూ ఏరియాలో మాస్ క్లీన్లీనెస్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎలమంచిలి మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా తుప్పలను చెత్తను తొలగించే కార్యక్రమం చేపట్టారు.ఈ ఈ సందర్భంగా కమిషనర్ బి.జె. ఎస్.పి.రాజు మాట్లాడుతూ వారంలో ఒకరోజు ఇటువంటి కార్యక్రమం చేపట్టడం ద్వారా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఇలాంటి కార్యక్రమాలు అనేకం మున్సిపాలిటీలో జరగాలని శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఎలమంచిలి పట్టణంలో ఎక్కడ కూడా మలవిసర్జన చేయరాదని ,మంచినీటి పైపులు ఎక్కడైనా లీకేజీలు ఉంటే వాటిని వెంటనే రిపేర్లు చేసి ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా చూడాలని శానిటేషన్ పరంగా ఏరియా లన్ని పరిశుభ్రంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.పట్టణ ప్రజలకు ముఖ్యంగా తెలియజేయునది కాచి చల్లార్చిన నీటిని త్రాగవలనని, మీ ఇంటి పరిసరాలలో ఉన్నటువంటి వాటర్ ట్యాంకులు ,పూల కుండీలు ,బాత్రూంలోని, ఫ్రిడ్జ్ ల దగ్గర , నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని దాని ద్వారా డెంగ్యూ వ్యాధి నుండి రక్షింపబడుదురని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి మున్సిపల్ కౌన్సిలర్లు సీర సాయి ప్రసన్న చిరంజీవి, కొటరు నాగమణి కొండబాబు, పీల కనకమణి త్రినాథ్ రావు, మజ్జి రామకృష్ణ, మున్సిపల్ సిబ్బంది , ఏఈ గణపతి సుబ్బారావు, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి , ప్రజా ఆరోగ్య శాఖ అధికారి పల్లా శ్రీనివాసరావుమేనేజర్ విజయకుమార్ ,సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రామభక్తుడు అనంతరావుకు సన్మానం

అనకాపల్లి, అక్టోబర్, 26, ప్రభాతవార్త



రామభక్తుడు మళ్ల అనంతరావును నాగులాపల్లి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఏటా వంద రామకోటి పుస్తకాలు రాసిన వీర భక్తుడంటూ పలువురు ప్రసంశించారు. రామకోటి రాసిన 100 పుస్తకాలను ఉదయం 7 గంటల నుండి పల్లకిలో నాగులాపల్లి గ్రామం లో భక్తిశ్రద్దలతో ఊరేగించి రామాలయం లో పెట్టడం పెట్టారు. ఈ కార్యక్రమం లో భాగంగా మధ్యాహ్నం 12గంటలనుండి అన్నసమారణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే రాత్రి రామ భక్తులచే హరిభజన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో హిందూధర్మ పరిరక్షణ సమితి కన్వీనర్ వాసు, రామాప్రభూ, ఈశ్వరరావు, సూర్యప్రభ, నూకరత్నం, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ

అనకాపల్లి, అక్టోబర్, 26, ప్రభాతవార్త



అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో పోలీసు అమర వీరుల వారోత్సవాల సంధర్భంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రారంభించారు. జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ పోలీసుల విధినిర్వహణలో వినియోగించే ఆయుధాలు వివిధ పరికరాలను విద్యార్థులు, ప్రజలకు అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలీసులు విధి నిర్వహణలో భాగంగా వారు వినియోగించే అత్యాధునిక ఆయుధాలు, వివిధ పరికరాలు, కమ్యూనికేషన్ వినియోగం, బాంబు డిస్పోజల్ పరికరాలు తదితర విషయాలను విద్యార్థులకు అవగాహన కల్పించడం, విద్యార్థులు పోలీసుల విధినిర్వహణలో వారి కష్టాన్ని, శ్రమని అర్థం చేసుకొని వారి నుండి స్ఫూర్తిని పొంది, భవిష్యత్తులో పోలీసులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి, పోలీసు శాఖ ప్రజల సేవకై ఉన్నదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పోలీసు విధుల్లో చేరేందుకు ఆసక్తి చూపించాలనే ఉద్దేశంతో ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వారోత్సవాల్లో సమాజ భద్రత, దేశ రక్షణకు విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలైన వ్యాసరచన, వక్తృత్వ పరీక్ష పోటీలను విద్యార్థులకు నిర్వహించడం తోపాటు, అమరులైన పోలీసు కుటుంబాలను పరామర్శించడం, బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఓపెన్ హౌస్ లో బాంబు డిస్పోజబుల్ టీం, కమ్యూనికేషన్స్, ఆయుధాల - విడి భాగాల సమాచారం గూర్చి (ఎకె-47, పిస్టల్, గ్లో 17, కార్బన్ , ఇన్సాస్ రైఫిల్, మల్టీ గ్యాస్ గన్ లాంచర్, గ్రేనేడ్ తదితర ఆయుధాలు), మాబ్ ని కంట్రోల్ చేసే వజ్రా వాహనం, రైట్ గేర్ ఎక్విప్మెంట్ ను ప్రదర్శించారు. జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. నైట్ విజన్, సాటిలైట్ ఫోన్, స్కానర్, వి.హెచ్.ఎఫ్ సెట్, రోబో డ్రెస్ ప్రదర్శనలో ఉంచారు. బాంబ్ డిస్పోజల్ టీం వినియోగించే డీప్ సెర్చ్ మెటల్ డిటెక్టర్, డిఫ్యూజ్ అండ్ సేఫ్టీ ఎక్విప్మెంట్, బాంబ్ సూట్, టెలిస్కోప్ మ్యానిపులేటర్, రిమోట్ వైర్ కట్టర్ లను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. జీవీఎంసీ గర్ల్స్ హై స్కూల్, జూనియర్ కాలేజ్, ఆదిత్య డిగ్రీ కాలేజ్, చైతన్య జూనియర్ కాలేజ్, వివేకానంద డిగ్రీ కాలేజ్ కసింకోట, సెయింట్ జోన్స్ కాలేజ్ కసింకోట, ఆర్.జి.ఆర్.పి పాలిటెక్నిక్ కాలేజ్ కసింకోట విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆనందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహన్ రావు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఇనస్పెక్టర్లు బాల సూర్యారావు, మన్మధరావు, రామకృష్ణారావు, సంజీవరావు, అనకాపల్లి టౌన్ ఎస్.హెచ్.ఓ విజయ్ కుమార్, అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకట రమణ, అనకాపల్లి రూరల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, కసింకోట ఎస్.హెచ్.ఓ స్వామి నాయుడు, ఎస్సైలు ఈశ్వరరావు, ఆదినారాయణ ఇతర అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో పరిశ్రమల పాత్ర అభినందనీయం

**జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణణ్**

అనకాపల్లి, అక్టోబర్, 26, ప్రభాతవార్త



సామాజిక సేవద్వారా జిల్లా అభివృద్ధికి పాటుపడుతున్న పరిశ్రమల ప్రతినిధులను జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణణ్ అభినందించారు. కార్పొరేట్ సామాజిక భాధ్యతగా జిల్లా అభివృద్ధికి పాటుపడుతున్న పరిశ్రమలను అభినందిస్తూ శనివారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పరిశ్రమలు సామాజిక భాధ్యతగా చేపడతున్న కార్యక్రమాలు జిల్లా అభివృద్ధికి తోడ్పడుతున్నాయని, అందుకు పరిశ్రమల యాజమాన్యాలకు అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తికొనసాగించాలని కోరారు. సామాజిక సేవద్వారా చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల జీవనప్రమాణాలు పెంపొందించేందుకు తోడ్పడాలని తెలిపారు. జిల్లాలో గల విద్యార్ధి వసతిగృహాలలో మౌలికసదుపాయాలు కల్పన పనులు చేపట్టాలని తెలిపారు. వివిధ కంపెనీల నుండి సేకరించిన సుమారు యాభై లక్షల రూపాయలు విలువచేసే ముప్పదివేల దోమతెరలను జిల్లాలో గల పి.వి.టి.జి. గ్రామాలు, గిరిజన గ్రామాలు, వసతిగృహాలు, ఆశ్రమ పాఠశాలలకు పంపిణీ చేయడం ద్వారా మలేరియా కేసులను తగ్గించగలిగినట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. జిల్లా ఆర్థికాభివృద్ధికి పరిశ్రమలు కీలకమని, జిల్లా యంత్రాంగం వారికి కావలసిన సహాయ, సహకారాలను ఎల్లవేళలా అందిస్తుం దన్నారు. జిల్లా యంత్రాంగం నుండి ఎటువంటి సహకారం కావాలన్నా నేరుగా సంప్రదించ వచ్చున్నారు. సామాజిక సేవాకార్యక్రమాలు చేపట్టుటకు ప్రతిపాదనలు తయారుచేసి అందిస్తామని తెలిపారు. విజయవాడ వరదబాధితులకు జిల్లానుండి వివిధ పరిశ్రమలు సుమారు కోటి ఎనిమిది లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించినట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి మాట్లాడుతూ పరిశ్రమలు సామాజిక భాధ్యతగా చేపడతున్న కార్యక్రమాలు, అందించే సహాయం ప్రజల జీవితాలలో మార్పుకు కారణం అవుతున్నాయని తెలిపారు. కంపెనీల ప్రతినిధులు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమ భాధ్యత అని, కాని తొలిసారి ప్రభుత్వ యంత్రాంగం ద్వారా అభినందనలు అందుకోవడం తొలిసారని, ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందులకు ఆనందంగా ఉందని తెలిపారు. జిల్లాలో చేపట్టవలసిన సేవా కార్యక్రమాలు వివరాలు అందజేస్తే, తమ వద్ద ఉన్న ఆర్థిక వనరులకు తగిన పనులు చేపడతామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం పరిశ్రమల ప్రతినిధులను జిల్లా కలెక్టరు సన్మానించారు. జ్ఞాపికను, పశంసాపత్రాన్ని అందజేసారు. సామాజిక సేవలో పాల్గొన్న కంపెనీ ప్రతినిధులకు పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి బి. దయానిధి, ముఖ్యప్రణాళిక అధికారి బి.రామారావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు జి. నాగరాజారావు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.బి.పోతురాజు**

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 26, ప్రభాతవార్త



వెలుగు వివో ఏ లా మూడు సంవత్సరాల కాల పరిమితి సర్కులర్ వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ పోతురాజు ప్రభుత్వం డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే మూడు సంవత్సరాల కాలం కాల పరిమితి సర్కులర్ రద్దు చేస్తామని టిడిపి సీనియర్ నాయకులు వర్ల రామయ్య గారు జనవరి 31 -1-2024 నా విజయవాడ జరిగిన ధర్నా వద్ద కు వచ్చి మాట ఇచ్చున్నారని చంద్రబాబు గారు నన్ను పంపించి ఈ మాట చెప్పమని చెప్పి ఉన్నారని గుర్తు చేయడం జరిగింది అధికారంలో వచ్చిన తర్వాత రాష్ట్ర మంత్రి గారైన కొండపల్లి శ్రీనివాసరావు గారు స్వయం శక్తి సంఘాలను మూడు సంవత్సరాలకు మార్చే అవకాశం ఉందని చెప్పడం హాస్యస్పదమన్నారు ఎలా తరబడి పని చేస్తున్నా వివో ఏ లను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా 75 మందిని తొలగించడం దుర్మార్గం అన్నారు ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కాల పరిమితి సర్కిల్ రద్దుచేసి పనిచేస్తున్న వివో ఏ లను ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి శ్రమకు తగ్గ వేతనాలు చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది లేనిపక్షంలో తీవ్రమైన ఆందోళన చేయవలసి ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించడం అయినది.

## రెండు వేల మెట్రిక్ టన్నుల కాఫీ కొనుగోలు లక్ష్యం

పాడేరు, అక్టోబర్, 26, ప్రభాతవార్త



2024-25 ఆర్థిక సంవత్సరంలో చింతపల్లి మాక్స్ సంస్థ ద్వారా 2000 వేల టన్నుల కాఫీ పండ్లను కొనుగోలు చేయడానికి లక్ష్యగా నిర్దేశించామని ఐటిడి ఏ పి.ఓ. వి. అభిషేక్ స్పష్టం చేసారు. ప్రతీ మండలానికి నిర్దేశించిన మేరకు కాఫీ పళ్లను సేకరించాలని కాఫీ సిబ్బందికి దిశా నిర్దేం చేసారు. శుక్రవారం ఐటిడి ఏ సమావేశ మందిరంలో కాఫీ అధికారులు, జిసిసి అధికారులు, కాఫీ లైజాన్ వర్కర్లతో కాఫీ సేకరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడి ఏ పరిధిలో కాఫీని మరింత అభివృద్ధి చేయడానికి రాష్ట్రముఖ్య మత్రి అండగా ఉంటామని చెప్పారని అన్నారు. పూర్తిగా పండిన కాఫీ పళ్లను మాత్రమే రైతులు సేకరించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. బాగా పండిన కాఫీ పళ్లను మాత్రమే స్వీకరిస్తామని, నాణ్యతలు లోపిస్తే తిరిగి వెనక్కి పంపిస్తామన్నారు. మాక్స్ సంస్థ రైతుల సంక్షేమానికి పని చేస్తోందన్నారు. సంస్థకు నష్టం వాటిల్లితే ఉపేక్షించనని చెప్పారు. నూరు శాతం లక్ష్యాలను సాధించిన సిబ్బందికి ప్రోత్సాహకాలను అందిస్తామన్నారు. 85 శాతానికి తక్కువగా కాఫీ పళ్లను సేకరించిన సిబ్బంది నుండి రికవరీ చేస్తామన్నారు. గిరిజన కాఫీని కొనుగోలు చేయడానికి పేర్కొన్నారు. టాటా, ఐటిసి వంటి సంస్థలు ముందుకు వస్తున్నాయని జిసిసి ద్వారా అరబికా పార్చిమెంట్ కాఫీని రూ.285 లకు, అరబికా చెర్రీ రూ.150లు, రొబస్టా ను రూ.80లు కొనుగోలు చేస్తారని అన్నారు. ఐటిడి ఏ నుండి కాఫీ పళ్లు రూ. 40 లకు కొనుగోలు చేస్తామన్నారు. అనంతరం రైతులకు బోనస్ చెల్లిస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం జి.మాడుగుల, జి.కె వీధి పల్పింగ్ యూనిట్ల నిర్మాణానికి ఆర్టికల్ 275 కింద రూ.7 కోట్లు నిధులు మంజూరు చేయడానికి సూత్ర ప్రాయంగా అంగీకరించిందన్నారు. అంచెలంచెలగా ప్రతీ మండలంలో ఒక యూనిట్ నెలకొల్పడానిక జిసిసి ప్రణాళికలు తయారు చేస్తోందన్నారు. అనంతగిరి 50 టన్నుల కాఫీ పళ్లు, అరకువ ్యాలీ 120, డుంబ్రిగుడ 120, హుకుంపేట 120, పెదబయలు 120, ముంచంగిపుట్టు 100, పాడేరు 250, జి.మాడుగుల 350, చింతపల్లి 400, 2.5. 5 250 టన్నులు,కొయ్యూరు మండలానికి 40 టన్నులు కాఫీ పళ్లు సేకరణ లక్ష్యంగా నిర్దేశించామని చెప్పారు. నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని ఆదేశించారు. కాఫీ పళ్లు సరఫరా, సేకరణలో సమస్యలుంటే కాల్ సెంటర్కు సమాచారం అందించాలని చెప్పారు. ఐటిడి ఏ కాల్ సెంటర్ 08935250833, జిసిసి కాల్ సెంటర్ నెంబరు 7013070990 ఫోన్ నంబర్లకుఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, కాఫీ బోర్డు ఉప సంచాలకులు సామల రమేష్, ఐటిడి ఏ కాఫీ సహాయ సంచాలకులు ఎన్. అశోక్, జిసిసి డి. ఎంలు సింహచలం, దేవరాజ్, కాఫీ విస్తరణాధికారులు అప్పలనాయుడు, శ్రీరామ్మూర్తి, జిసిసి మేనేజర్లు, హార్టీ కల్చర్ కన్సల్టెంట్లు, పీల్డు కన్సల్టెంట్లు, లైజాన్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే ప్రజారంజక పాలన సాధ్యం..

## గత సభ్యత్వ నమోదు అధికమించాలి: ప్రగడ నాగేశ్వరరావు





ఎలమంచిలి, అక్టోబర్, 26, ప్రభాతవార్త

:అన్ని వర్గాల ప్రజలకు ప్రజారంజక పాలన అందించడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఆ దిశగా టిడిపి సభ్యత్వ నమోదు అధిగమించాలని ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ నాగేశ్వరరావు అన్నారు.పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎలమంచిలినియోజకవర్గంలో మొట్టమొదటి సభ్యత్వాన్ని మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ ఈ నెల రోజులపాటు సభ్యత్వ నమోదుపై దృష్టి పెట్టి ఎలమంచిలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా ముందుకు తీసుకువెళ్లాలని, ప్రతి గ్రామంలోనూ సభ్యత్వ నమోదును పండుగ వాతావరణంలో జరపాలని, నియోజవర్గ నాయకులు అందరూ ఐక్యమత్యంతో పనిచేసి రాష్ట్రంలోనే ఎలమంచిలి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపాలని, కార్యకర్తలకు ఇన్సూరెన్స్ భరోసాను అందించాలని, తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం కల్పిస్తుందని, మట్టి ఖర్చులకు పదివేల రూపాయలు అధ్యక్ష సాయం చేస్తుందని, కార్యకర్తలకు విద్యా వైద్య రంగాలలో తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు మాట్లాడుతూ ఎలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కంచుకోట అని, 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత అఖండ విజయంతో ప్రజల ముందుకు సభ్యత్వాన్ని తీసుకువెళ్లాలని, తెలుగుదేశం పార్టీ సభ్యత్వం వివరాలను కార్యకర్తలకు రోజువారి వివరించడం జరుగుతుందని, పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచితమైన స్థానం కల్పిస్తామని, తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకు అండదండగా ఉంటుందని, ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని, క్రమశిక్షణ గల పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ సాయికృష్ణ, రాష్ట్ర కార్యదర్శిలు రాజాన రమేష్ కుమార్, ధూళి రంగనాయకులు , మండల పార్టీ అధ్యక్షులు , రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, భూత్ ఇన్చార్జులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఐటీడీపీ సభ్యులు, మహాశక్తి కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు

# గాజువాకలో 'ఒకే ఒక్కడు' వేడుకలు

## అంగరంగ వైభవంగా దేవన్ రెడ్డి జన్మదిన వేడుకలు




విశాఖపట్నం, అక్టోబర్, 26, ప్రభాతవార్త

యువత రాజకీయాల్లోకి వచ్చిన నాడే దేశం పురోభివృద్ధి లో పయనిస్తుందని చెప్పిన మహనీయుల స్ఫూర్తితో ఒక యువకుని రాజకీయ రంగ ప్రవేశం జరిగింది. రాజకీయ రంగ ప్రవేశంతో సంచలనాలు సృష్టించి విశాఖ ఉమ్మడి జిల్లాలో అన్ని రాజకీయ పార్టీల మన్ననలు పొందిన ఒకే ఒక్కడు దేవన్. గాజువాక నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తనయుడు గా కాకుండా తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న యువనేత తిప్పల దేవన్ రెడ్డి జన్మదిన వేడుకలు నియోజకవర్గంలో అట్టహాసంగా జరిగాయి. ఈ ఏర్పాట్లు తిప్పల కుటుంబీకులు చేసారనుకుంటే పొరపాటు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ఈ వేడుకలు జరుపుతుండడం విశేషం. అన్ని ప్రాంతాలలో జన్మదిన కేక్ లు కట్ చేసి ఒక పండుగలా జరుపుకున్నారు. అంతటి క్రేజ్ దేవన్ రెడ్డి కి ఎలా వచ్చింది ? ఏదో ఒక్క రోజులో వచ్చిన క్రేజ్ కాదిది. అధికారంలో ఉన్న, లేకున్నా నిరంతరం ప్రజల మధ్య ఉండడం, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుండడం వంటి కార్యక్రమాలు దేవన్ రెడ్డి ని ఒక ఎత్తు లో నిలిపాయి. గాజువాక నియోజకవర్గంలో ఎవరికైనా కష్టం వస్తే గుర్తుకు వచ్చేది ఒకే ఒక్కడు దేవన్ రెడ్డి అంటే అతిశయోక్తి కాదు. రాజకీయ రంగ ప్రవేశం చేసిన నాటినుంచి ప్రజలతో మమేకమై తనదైన శైలిలో



దూసుకుపోయారు. గత ఎన్నికల్లో దేవన్ కు పార్టీ టిక్కెట్ దక్కకుండా చేయగలిగారు కానీ ప్రజల నుంచి మాత్రం దూరం చేయలేకపోయారు. అయితే టిక్కెట్ దక్కలేదని, అధికారం చేతిలో లేదని నిరుత్సాహం చెందకుండా దేవన్ రెడ్డి తన పని తాను చేసుకు పోతున్నారు. యధావిధిగా ప్రజల మధ్య తిరుగుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న దేవన్ ను అభిమానించే వారి సంఖ్య మరింత పెరిగింది. సహజంగా అన్ని అర్హతలు ఉన్నప్పటికీ టిక్కెట్ దక్కకుంటే ఎవరైనా వేరొక పార్టీ లోకి జంప్ అవుతారు. కాని దేవన్ మాత్రం అధిష్టానం తప్పు చేసినా తాను మాత్రం నమ్మిన సిద్ధాంతం కోసం వైసీపీనే అంటిపెట్టుకుని ఉండడం తన రాజకీయ పరిణతకు నిదర్శనంగా చెప్పవచ్చు.



# అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

## వేగవంతంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



వి.ఆర్.పురం, అక్టోబర్, 26, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమం వి.ఆర్.పురం మండలంలో శరవేగంగా సాగుతుంది. శనివారం వి.ఆర్.పురంలోని అమ్మవారి ఆలయంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా.నరేష్ కుమార్, ప్రత్యేక పూజలు నిర్వహించి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడారు. ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త రూ.100 చెల్లించి, పార్టీ సభ్యత్వాన్ని నమోదు చేయించుకోవాలన్నారు. పాత సభ్యులు తమ సభ్యత్వాన్ని రెన్యువల్ చేయించుకోవాలని కోరారు. టిడిపి కార్యకర్తల ప్రమాద భీమా, గతంలో రూ.2.లక్షలు ఉండగా, ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దాన్ని ఇప్పుడు రూ 5.లక్షలకు పెంచారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఇది కాక పార్టీ సభ్యత్వం కలిగిన కార్యకర్త ఏదైనా ప్రమాదంలో మరణిస్తే, అట్టివారికి తక్షణ సహాయం దహన సంస్కారాలకు రూ. 10.వేలు ప్రకటించారని నరేష్ కుమార్ తెలిపారు.టిడిపి కార్యకర్తలకు,వారి కుటుంబ సభ్యులకు పార్టీ ప్రతినిధిగా భీమా సౌకర్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. రంపచోడవరం నియోజకవర్గంలోనే సభ్యత్వాలు నమోదులో వి.ఆర్.పురం మండలం ముందు వరుసలో ఉండే విధంగా, కార్యాచరణ రూపొందించామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొర్రా.నరసింహారావు, ముత్యాల రామారావు, ముత్యాల సిద్దార్ధ, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సుందరపు..



ఎలమంచిలి, అక్టోబర్, 26, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన తుహిన్ సిన్హా ఎస్పీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే సుందర విజయకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఎస్పీతో నియోజకవర్గంలోని పలు అంశాలపై చర్చించారు ఎమ్మెల్యే సుందర విజయకుమార్ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో జిల్లా ప్రథమ స్థానంలో ఉండేలా చూడాలని అన్నారు గంజాయి నియంత్రణ మీద దృష్టి పెట్టాలని మహిళల మీద జరుగుతున్న దాడులను అరికట్టే విధముగా మీరు చర్యలు తీసుకోవాలని కోరారు జిల్లాలోని ప్రతి స్టేషన్ లోని ఫ్రెండ్లీ పోలీసింగ్ వాతావరణం ఏర్పాటు చేయాలని తెలిపారు

## సాగర్ సిమ్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు


# ప్రోత్సాహక నగదు బహుమతులు..



కలికోట అక్టోబర్, 26, ప్రభాతవార్త

గత రెండు సంవత్సరాలనుండి సాగర్ సిమెంట్ ఆధ్వర్యంలో మండలం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతిలో ప్రథమ,ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు . అదేవిధంగా ఈ ఏడాది ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు కు శనివారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కంపెని సీనియర్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు,జనరల్ మేనేజర్ పాండురంగారావు లు మాట్లాడుతూ మూడు రాష్ట్రాల్లో సాగర్ సిమెంట్ 6 కంపెనీలు వున్నాయని మన రాష్ట్రం లో 3 ఉన్నాయన్నారు. ఈ 6 కంపెనీల్లో ను ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. సంస్థ ద్వారా ఎన్నో ప్రజా హిత కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. మండలం లో 13 ఉన్నత పాఠశాలలు వున్నాయని ప్రతి పాఠశాలకు 3 బహుమతులు చొప్పున అందజేస్తున్నామని తెలిపారు. ప్రథమ బహుమతి 20,000, ద్వితీయ బహుమతి 15,000,తృతీయ బహుమతి 10,000 గా పాఠశాల ఒక్కందికి 45,000 రూ పాయలు చొప్పున 13 పాఠశాలలకు కలిపి 5,85,000 ల రూ...యలు నేడు విద్యార్ధిని విద్యార్థులకు వారి తల్లి దండ్రులు,ఉపాధ్యాయులు సమక్షంలో అందజేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖ అధికారులు పి.వెంకట సురేష్, కే.ఎస్.యెన్.మూర్తి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,తల్లి దండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో స్పోర్ట్స్ మీట్..



ఎలమంచిలి, అక్టోబర్, 26, ప్రభాతవార్త

పట్టణంలోని స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలు ఆవరణలో స్పోర్ట్స్ మీటిలో భాగంగా రన్నింగ్ , బాస్కెట్ బాల్, వాలీబాల్ కోకో మొదలైన పోటీలను నిర్వహించారు ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా యోగా ఆటపాటలతో విద్యార్థులు అందర్నీ అలరించారు. గెలుపొందిన వారికి ఆరే రమణ ,ఏజీఎం సురేష్ , ఏ సి ఓ పట్నాయక్ , పాఠశాల ప్రిన్సిపాల్ రిషికేశ్ దాస్ ,మెడల్స్ తో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ దత్తు, అసిస్టెంట్ డీన్ శ్రీనివాస్, సి బ్యాచ్ ఇంచార్జ్ లోవేశ్వరరావు, ఏవో ప్రకాష్, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ భవాని, ప్రైమరీ ఇంచార్జ్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు

# వెల్లంకిలో మినరల్ వాటర్ ప్లాంట్లు ప్రారంభం



ఆనందపురం, అక్టోబర్, 26, ప్రభాతవార్త

చిప్పాడ లో ఉన్న దివీస్ కంపెనీ ఆర్థిక సాయంతో మండలంలోని వెల్లంకి పంచాయితీ లో ఏర్పాటు చేసిన మూడు మినరల్ వాటర్ ప్లాంట్లులను శనివారం ప్రారంభించారు. వీటిలో బొడ్డపాలెం వై.ఎస్.ఆర్. కాలనీ వద్ద ఏర్పాటు చేసిన ప్లాంట్ ని దివీస్ జనరల్ మేనేజర్ ఎం. ఎస్. రావు, సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు ఎం. పి. టీ. సీ. సభ్యుడు పడాల అప్పలనాయుడు ప్రారంభించారు. వెల్లంకి గ్రామంలో కళ్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన ప్లాంటును ఉప సర్పంచ్ కంచరాపు శ్రీనువాసరావు, భీమిలి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిన్నింటి వెంకట రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా దివీస్ కంపెనీ సిఎస్ఆర్ విభాగం మేనేజర్ దేవళ్ళ సురేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామస్తులు సాధారణ త్రాగు నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల బారిన పడకుండా శుద్ధి చేసిన నీటిని అందిస్తున్నామని ప్రజలు వినియోగించు కోవాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి జి.ఎ.వి.శ్రీరామ మూర్తి మాట్లాడుతూ దివీస్ కంపెనీ ఏర్పాటు చేసిన ఈ ఆధునిక శుద్ధి నీటి ప్లాంట్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ముత్యాలరెడ్డి, ప్రసాద్, గోవింద్, పడాల రాము, బుల్లిరెడ్డి, అప్పలరెడ్డి దివీస్ ప్రతినిధులు శేఖర్ బాబు, పేడినాయుడు తదితరులు పాల్గొన్నారు.


# పాడేరులో ఘనంగా ప్రపంచ అయోడైజ్డు డే



పాడేరు, అక్టోబర్, 26, ప్రభాతవార్త

ప్రపంచ అయోడైజ్ డు డెఫిషియెన్సీ డే , గ్లోబల్ అయోడిన్ డెఫిషియెన్సీ డిజార్డర్స్ ప్రివెన్షన్ డే పాడేరు కాఫీ హౌస్ లో అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ నందజీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ లో వారం రోజుల పాటు ఉమ్మడి జిల్లా లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతూ ఉంటుందని అన్నారు. మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో అయోడిన్ యొక్క ముఖ్యమైన పాత్ర గురించి అవగాహన పెంచడం మరియు అయోడిన్ లోపం యొక్క పరిణామాలను వివరించారు. ఈ రోజులలో పోషణలో అయోడిన్ యొక్క ప్రాముఖ్యతను మరియు అయోడిన్ లోపం రుగ్మతలను నివారించడంలో దాని కీలక ప్రాముఖ్యతను అయన వివరించారు.ఐతే ఉప్పు ఎక్కువ తిన్నటం ముప్పు ఎక్కువ గా ఉంది అని అన్నారు. ఒక్క మనిషి ప్రతి రోజూ సగటున 5 గ్రామాలు తీసుకుంటే మంచిది అని అన్నారు.ప్రతి ఒక్కరూ ఉప్పు వాడటం మంచిది అని అన్నారు.అల్లూరి జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ వ్యాపారి 15 పి.పి.యమ్ శాతం ఉన్న అయోడైజేడ్ ఉప్పు ను మాత్రమే వ్యాపారులు అమ్మల్ని అన్నారు తక్కువ పి.పి.యం ఉన్న ఉప్పు లేదా లోకల్ ఉప్పు ను అమ్మడం జరిగితే చర్యలు తప్పవు అని హెచ్చరించారు.అయోడిన్ లోపం లో పిల్లలు లో చురుకు తన లోపించడం జరుతుందని ప్రతి వ్యాపారి తన వంతు బాధ్యత గా అయోడిన్ ఉప్పు పై కస్టమర్ కు అవగాహన కల్పించాలి అన్నారు.హెూటల్ వ్యాపారాలు ఉప్పు ను లూజుగా ఉంచితే ఆ ఉప్పు లో ఉన్న అయోడిన్ కరిపోయే అవకాశం ఉందని ఉప్పును గాలి వేడి తగలని ప్రదేశాలలో ఉంచి వాడుకోవడం మంచిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ నందజి, అల్లూరి జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, జ్రెష్మ, అనకాపల్లి జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్,డాక్టర్ రమేష్, వర్తక సంఘం సభ్యులు అనిల్, బూరెడ్డి నాగేశ్వరావు, వైస్ సర్పంచ్ బూరెడ్డి రాము,ముకుంద, ఉప్పల వెంకట రత్నం సభ్యులు పాల్గొన్నారు.

# మనిషి ఆరోగ్యానికి యోగా చాలా ముఖ్యం-" కొప్పిశెట్టి"



నక్కపల్లి, అక్టోబర్, 26, ప్రభాతవార్త

అనారోగ్యాలకు దూరంగా ఉండి మనిషి నిత్యం ఆరోగ్యాంతంగా ఉండాలంటే యోగా అనేది చాలా ముఖ్యమని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయిలో మండలంలోని వేంపాడు లో శనివారం నిర్వహించిన యోగ పోటీల్లో ఆయన పాల్గొన్నారు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన యోగ టీం సభ్యులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మూర్తి రాజు ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ వేంపాడు లో ఈ యోగా పోటీలు జిల్లా స్థాయిలో నిర్వహించడం గర్వకారణంగా ఉందని అన్నారు తను ఆరోగ్యంగా ఉండగలిగాను అంటే నా జీవితంలో కూడా యోగ ఎంతో ఉపయోగపడిందని అన్నారు. చిన్న వయసు నుంచే యోగ అభ్యసన పెరిగితే ఎదిగేకొద్దీ సంపూర్ణమైన ఆరోగ్యం పొందగలుగుతామని ఆసుపత్రికి దూరమవుతామని అన్నారు. ఈ పోటీలు కార్యక్రమంలో ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టిబుజ్జి, టిడిపి నాయకులు కురందాసు నూకరాజు మీగడ సత్యనారాయణమూర్తి, అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, గింజల శ్రీనివాసరావు, గింజల లక్ష్మణరావు, స్కూల్ చైర్మన్ పలు ఉపాధ్యాయులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చింతూరు జిజేసిని సందర్శించిన ఏపీ ఓపెన్ స్కూల్ రాష్ట్ర పరిశీలకులు



చింతూరు, అక్టోబర్, 26, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓపెన్ స్కూల్ సొసైటీ రాష్ట్ర పరిశీలకులు గోపికృష్ణ శనివారం చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు.చింతూరు జూనియర్ కళాశాల సిబ్బందితోఆయన మాట్లాడుతూ, చదువుకోవాలని ఆసక్తి కలిగిన విద్యార్థులను, చదవకుండా బడి బయట ఉన్న విద్యార్థులను గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంచే ప్రతిష్టాత్మకంగా నిర్వహించుచున్న ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పదవ తరగతి మరియు ఇంటర్ విద్యను అభ్యసించేలా చేయాలని,అడ్మిషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు.ఏపీ ఓపెన్ స్కూల్ అడ్మిషన్ ప్రక్రియకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దూరవిద్య విద్యా విధానంలో చదివిన వారు కూడా అనేక రంగాలలో ఉద్యోగాలు సంపాదించి మంచి స్థాయిలో ఉన్నారని, కావున మీకు తెలిసిన బంధువులు, ఇరుగు పొరుగువారు ఎవరైనా ఉంటే వారికి ఈ విషయాన్ని తెలియజేసి చదువుకునేలా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సివిక్స్ అధ్యాపకులు దాసరి శ్రీనివాసరావు,ఇంగ్లీష్ అధ్యాపకులు కోఆర్డినేటర్ లాడే శ్రీనివాసరావు,బోటనీ అధ్యాపకులు పప్పుల రాము,విఆర్ పురం జిల్లా పరిషత్ హై స్కూల్ ఓపెన్ కోఆర్డినేటర్ కారం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య సమస్యలతో గిరిజన విద్యార్థి మృతి

## గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జ్ ఉపసంచాలకులు ఎల్ .రజిని

పాడేరు, అక్టోబర్, 26, ప్రభాతవార్త

అరకులోయ గురుకుల బాలుర (పి వి టి జి) ఆశ్రమ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న పదవ తరగతి విద్యార్థి బడ్నాయిని ప్రవీణ్ కుమార్ అనారోగ్య సమస్యలతో మృతి చెందాడని గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జ్ ఉపసంచాలకులు ఎల్ రజిని శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 23 తేదీన ప్రవీణ్ కుమార్ తీవ్రమైన జ్వరం, రక్తపువాంతులు చేసుకోవడంతో స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఏరియా ఆసుపత్రి వైద్యుల సూచనల మేరకు 24వ తేదీన విశాఖపట్నం వైద్య సేవలు అందించారు. కేజీహెచ్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థి కిడ్నీ సమస్యలు, ఊపిరితిత్తుల సమస్యలు, తీవ్రమైన లివర్ సమస్యతో బాధపడుతున్నాడని గుర్తించి మెరుగైన వైద్యం అందించారు. వైద్యం పొందుతూ 25వ తేదీన విద్యార్థి మృతి చెందాడు. విద్యార్థి తల్లిదండ్రులు ఉపాధ్యాయుడు కొట్టడంతోనే మృతి చెందాడని ఆరోపించడంతో విద్యార్థిని ఉపాధ్యాయుడు కొట్టడం నేరంగా భావించి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్. గురుకుల ఆశ్రమ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ వై రామ నరసింహ సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థి మృతి పై సమగ్రమైన విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత - ప్రతి ఏడాది 15శాతం వృద్ధి రేటు


## జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు, అక్టోబర్, 26, ప్రభాతవార్త

క్షేత్ర స్థాయిలో సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులు, సబ్ కలెక్టర్లు, జిల్లా అధికారులతో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ప్రాజెక్ట్ అధికారుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజల ఆకాంక్షల మేరకు జిల్లా అభివృద్ధిలో ఐటిడిఎలు భాగస్వాములు కావాలని సూచించారు. ఇక నుండి ప్రతి నెలా నాల్గవ శనివారం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారుల సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రానున్న ఐదేళ్లలో ప్రతి ఏడాది 15శాతం వృద్ధి రేటు సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి ప్రభుత్వ శాఖలో లక్ష్యాలను మండల, ఐటిడిఎ స్థాయిలో నిర్ణయించాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్, పాడేరు రంపచోడవరం ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు వి. అభిషేక్, కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్లు సౌర్యమన్ పటేల్, కల్పశ్రీ, డిఆర్ఓ బి. పద్మావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షలలో కె.కె.ఆర్.గౌతమ్ విద్యార్థుల ప్రతిభ



ఆనందపురం, అక్టోబర్, 26, ప్రభాతవార్త

మ్యాథమేటిక్స్ టీచర్స్ అసోసియేషన్(ఇండియా) ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఇండియన్ ఒలింపియాడ్ క్వాలిఫయర్ ఇన్ మ్యాథమేటిక్స్ పోటీ పరీక్షల్లో కేకేఆర్ గౌతమ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ పి. వైకుంఠ రావు తెలిపారు. సెప్టెంబర్ 8వ తేదీన నిర్వహించిన పోటీ పరీక్షలో యం.బాలకృష్ణ మనోహర్, బి.షాలిని మంచి ఫలితాలు సాధించి నవంబర్ 3వ తేదిన జరగనున్న రెండవ స్థాయి పోటీపరీక్షలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం శనివారం అభినందించింది. ఈ కార్యక్రమంలో డీన్ శేషుబాబు, జోనల్ హెచ్. ఓ. డి. లు కె. వి. ఆర్, మూర్తి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

# టిడిపిలో సభ్యత్వం పొందామంటే గర్వకారణమే-" కొప్పిశెట్టి"



నక్కపల్లి, అక్టోబర్, 26, ప్రభాతవార్త

నిర్దేశించిన సిద్ధాంతం ప్రకారం నడుచుకొని క్రమశిక్షణ కలిగిన ఎంతోమంది మేధావులు నడిపించే తెలుగుదేశం పార్టీలో సభ్యులుగా ఉండడం పార్టీ సభ్యత్వం పొందడం ఎంతో గర్వకారణమని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. శనివారం రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద అట్టహాసంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వందలాది మంది కార్యకర్తలు నడుమ ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నక్కపల్లి మండలంలో లక్ష్యాన్ని దాటి సభ్యత్వ నమోదు పూర్తి చేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండేటట్లు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. నక్కపల్లి మండలం టిడిపికి కంచుకోటని ఆ మాట సభ్యత్వ నమోదు ద్వారా వెల్లడి కావాలని వెంకటేష్ సూచించారు. రాష్ట్ర మంత్రిగా వంగలపూడి అనిత నాయకత్వంలో నక్కపల్లి మండలంలో సభ్యత్వ నమోదు విషయంలో ఏ ఒక్కరు కష్టపడి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా మండల పార్టీ నాయకులు కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, కొప్పిశెట్టి బుజ్జి, మీగడ సత్యనారాయణమూర్తి, గోసల చిన్నదాతారావు గింజల లక్ష్మణరావు ,కర్రీ వెంకట సత్యనారాయణ (కేవీ) ,వైబోయిన వెంకటరమణ ,అద్దూరి లోవరాజు, నానేపల్లి రాఘవులు, కక్కిరాల సురేష్, కొత్త శ్రీను ,పెద్దిరెడ్డి రమేష్, అల్లాడ సన్యాసిరావు, తాతారావు, రాము, కొప్పిశెట్టి వీరబాబు, పచ్చిపులుసు నాగేశ్వరరావు, పెదకాపు, దేవవరపు లోవరాజు, కర్రీ ఆంజనేయులు, రాగిణి వెంకటరమణ ,పిక్కి గంగరాజు, కోదండరావ్, నడిగట్ల వెంకటరమణ మీసాల ఉమామహేశ్వరరావు, మడత రాంబాబు తదితరులు ఉన్నారు.

# సీతం కళాశాలలో "పట్టభద్రులకు అవసరమైన నైపుణ్యాలు, వ్యూహాలు" పై కార్యశాల



మాధవదార, అక్టోబర్, 26, ప్రభాతవార్త

గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో "గ్రాడ్యుయేట్స్ కోసం అవసరమైన నైపుణ్యాలు మరియు వ్యూహాలు" అనే అంశంపై అవగాహన కల్పించేదుకు కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బెంగళూరుకు చెందిన వి.ఎన్.చైతన్య, సీనియర్ క్వాలిటీ ఇంజనీర్, ఓపెన్ టెక్స్ట్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, "తరగతి గదుల్లో నేర్చుకునే సూత్రాలు మరియు వాస్తవ ప్రపంచంలో వినియోగించే నైపుణ్యాల మధ్య ఉన్న అంతరాన్ని తొలగించడానికి అవసరమైన నైపుణ్యాలు చాలా కీలకం అని,విద్యార్థులు తమ భవిష్యత్తులో ముందడుగు వేయాలంటే ఈ నైపుణ్యాలపై దృష్టి పెట్టాలి" అని సూచించారు.సీతం డైరెక్టర్ డాక్టర్ మజ్జి.శశి భూషణరావు మాట్లాడుతూ విద్యార్థులకు వృత్తి నైపుణ్యాలు,కెరీర్ లక్ష్యాలను నిర్ధారించుకోవడంలో సహాయపడుతుందని తెలిపారు."ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు అవసరమైన ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి మరియు వారిలో ప్రాక్టికల్ నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయి" అని అన్నారు.సీతం ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంపై మరింత అవగాహన కల్పిస్తుందని మరియు గ్రాడ్యుయేట్స్ కి ఉన్నత స్థాయి ఉద్యోగావకాశాలను సులభతరం చేస్తుందని" పేర్కొన్నారు.కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ జి.వేణు మాధవ రావు మాట్లాడుతూ, "ఈ వర్క్షాప్ ద్వారా విద్యార్థులు పరిశ్రమలో అవసరమైన ప్రస్తుత నైపుణ్యాలను నేర్చుకుంటారు. ఇది వారి ప్రాక్టికల్ జ్ఞానాన్ని పెంచడానికి మరియు కెరీర్ యొక్క ప్రారంభ దశలోనే శక్తివంతమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంలో దోహదపడుతుంది" అని అభిప్రాయపడ్డారు.

# వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన



ఆనందపురం, అక్టోబర్, 26, ప్రభాతవార్త

ఆనందపురం మండలం కణమాం పంచాయతీ పరిధిలో గోరింట, గొల్లల కణమాం కాలనీలలో నిర్మించనున్న రక్షిత మంచినీటి పథకం నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. వీటి నిర్మాణం కోసం రూ.41 లక్షల జల జీవన మిషన్ నిదులు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ ఆబోతు అప్పల రాము, కార్యదర్శి కుమార్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సాయి కృష్ణ, పినిశెట్టి సింహాచలం నాయుడు, ఎంపిటీసి సభ్యుడు గొలగాని కృష్ణ, యర్రా రాము, పల్ల రమణ పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘించిన 1383 డ్రైవింగ్ లైసెన్సెస్‌లు తాత్కాలిక రద్దు



మాధవదార, అక్టోబర్, 26, ప్రభాతవార్త

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా మరియు వెనుక కూర్చున్న వ్యక్తులు కూడా హెల్మెట్ ధరించకుండా తిరుగుతున్న వాహనదారుల పై పోలీస్ శాఖ వారు కేసులు నమోదు చేసిన వాటిలో 1383 డ్రైవింగ్ లైసెన్సెస్ లు 3 నెలలు సస్పెండ్ చేయడం జరిగిందని ఉప రవాణా కమీషనర్ జి. ఆదినారాయణ తెలిపారు. సెప్టెంబర్ 20 తేది నుండి సెప్టెంబర్ 26 వ తేది వరుకు 5104 వాహనాలు పైకేసులు నమోదు చేయడం జరిగిందని వాటిలో 1383 డ్రైవింగ్ లైసెన్సెస్ లు తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని తెలిపారు.అలాగే డ్రైవింగ్ లైసెన్సె లేకుండా వాహనాని నడిపితే మోటార్ వాహనాల చట్టం సెక్షన్ 207 ప్రకారం వాహనాని సిజ్ చేయబడుతుందని తెలియజేయడమైనది అని అన్నారు. ఇక పై కూడా ఈ తనిఖీలు నిర్వహించబడతాయని ద్విచక్ర వాహనం నడిపిన వారు వెనుక కూర్చున్న వ్యక్తులు కూడా హెల్మెట్ ధరించాలి, అలా ధరించకపోతే వారిపై కేసులు నమోదు చేసి డ్రైవింగ్ లైసెన్సెస్ లు తాత్కాలికంగా రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు.

# టిడిపి సభ్యత్వ నమోదును ప్రారంభించిన ఎంపీ భరత్



మాధవదార, అక్టోబర్, 26, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన టిడిపి సభ్యత్వ నమోదును జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అధ్యక్షతన 49 వ వార్డు ఏఎస్ఆర్ నగర్ బర్మా క్యాంపు దగ్గర జరిగిన కార్యక్రమంలో విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం శ్రీ భరత్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, తెలుగుదేశం నాయకులు వెల్లంకి భరత్ ,49 వార్డ్ అధ్యక్షులు మురళి , వార్డు ప్రధాన కార్యదర్శి సంగి వాసు తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలను నడిపిన పది మందికి జైలు జరిమానా



విశాఖ క్రైం, అక్టోబర్, 26, ప్రభాతవార్త

మద్యం తాగి వాహనాలు నడుపుతూ తనిఖీల్లో పట్టుబడిన 18 మందిని ఫోర్త్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ జడ్జి పి.నారాయణమూర్తి ముందు హాజరు పరచగా, 15మందికి రూ. 10 వేలు చొప్పున జరిమానా విధించారు. ఇద్దరికీ 15 రోజులు జైలు శిక్ష, ఒకరికి పది రోజులు జైలు శిక్ష విధించినట్లు హార్బర్ సబ్ డివిజన్ ట్రాఫిక్ సీఐ షణ్ముఖరావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులపై కఠిన చర్యలు తప్పవని వాహనదారులను హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవ్వడం లేదా ఇతర వాహనాలను ఢీ కొట్టి ప్రమాదాలకు వారు కారకులవుతున్నారన్నారు. ఇటువంటి వాహనదారులను కట్టడి చేసేందుకు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు ప్రతి రోజు నిర్వహిస్తున్న విజిబుల్ పోలీసింగులో ప్రత్యేకంగా డ్రైవ్ చేపడుతున్నామని సీఐ షణ్ముఖరావు పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రమాదాల నివారణే లక్ష్యంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని హార్బర్ ట్రాఫిక్ అదనపు ఎస్ఐ పక్కి గణేష్ బాబు తెలిపారు. నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతుందని, మూడుసార్లు పట్టుబడితే లైసెన్స్ రద్దు అవుతుందని ఆయన హెచ్చరించారు.

# మద్యానికి బానిసై అప్పలపాలైన ప్రభుత్వ ఉద్యోగి అదృశ్యం



విశాఖ క్రైం, అక్టోబర్, 26, ప్రభాతవార్త

మద్యానికి బానిసై అప్పుల పాలైన ప్రభుత్వ ఉద్యోగి అదృశ్యం అయిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. స్థానిక కైలాసపురంలో ఉంటున్న అగ్రహారపు శ్రీనివాసు ప్రభుత్వ ఉద్యోగం చేస్తుండగా సస్పెండ్ అయ్యాడు. మూడేళ్ల తర్వాత మరల శ్రీనివాస్ కు ఉద్యోగం వచ్చింది. ఇటీవల మద్యానికి బానిసై శ్రీనివాసు అప్పుల పాలయ్యాడు. అంతేకాక ఇంట్లోని భార్య రత్నానికి చెందిన మూడు తులాల బంగారు గొలుసును శ్రీనివాసు తీసుకెళ్ళిపోయాడు. శ్రీనివాస్ ఈ ఏడాది ఆగస్టు నెల నుండి ఇంటికి రాకపోవడంతో డ్యూటీకి వెళ్తున్నాడని రత్నం భావించింది. భర్త శ్రీనివాస్ డ్యూటీకి కూడా వెళ్లడం లేదని తర్వాత భార్యకి తెలిసింది. వీరికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. ఈ మేరకు భార్య రత్నం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సీఐ గంగాధర్ నేతృత్వంలో కంచరపాలెం అదనపు ఎస్ఐ జి రాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామసభలతోనే సమస్యల పరిష్కారం : వీఆర్వో శెట్టిరవి

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 26, ప్రభాతవార్త



గ్రామసభలతోనే సమస్యల పరిష్కారానికి గ్రామసభలు కీలకమని వీఆర్వో శెట్టి రవి అన్నారు, శనివారం సోవ్వా పంచాయతీ మాలివలస గ్రామంలో రీసర్వే గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్వో రవి మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో చేపట్టిన రీసర్వే లో ఎటువంటి అభ్యంతరాలు ఉన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు దరఖాస్తు చేసుకుంటే ఆ సమస్యలకు పరిష్కారం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. పంచాయతీలో నిర్వహించిన రీ సర్వేలో సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకుని మీ ఒక సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ సంజీత, రైతులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వాన్ని ప్రతీఒక్కరూ చేయించుకోండి.. ఎమ్మెల్యే శిరీషాదేవి





రాజవొమ్మంగి అక్టోబర్, 26, ప్రభాతవార్త

టిడిపి సభ్యత్వ నమోదు ను ప్రతీ ఒక్కరూ చేయించుకోవాలని.రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. శనివారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో మొట్టమొదటగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా టిడిపిపార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్. టి రామారావు చిత్రపటానికి ఎమ్మెల్యే శిరీషాదేవి పులమాలలను వేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన టిడిపి కార్యకర్తలకు పార్టీ అన్యాయం చేయదని అన్నారు. గతంలో టీడీపీ సభ్యత్వం పొందిన వారికి ఆపద సంభవిస్తే రూ.2 లక్షలు ఇవ్వడం జరిగేదన్నారు. ఇప్పుడు రూ.100లు సభ్యత్వం పొందినవారికి ఆపద సంభవిస్తే రూ.5 లక్షలను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సభ్యత్వ నమోదుకు ప్రత్యేకంగా టీమ్ వచ్చిందని, ప్రతీ గ్రామంలో సభ్యత్వ నమోదుకు ప్రతీ ఒక్కరూ సహకరించి నమోదులో రాజవొమ్మంగి మండలం ప్రధమ స్థానంలో నిలవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్, నియోజకవర్గ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాస్, అరకు పార్లమెంట్ టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, మండల టీడీపీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, ముప్పన సావిత్రి, మాజీ సర్పంచులు లోతా లక్ష్మణరావు, చీడిపల్లి అప్పారావు, మాకాడ బుల్లమ్మ, కొంగర సావిత్రి, పెదిరెడ్ల సత్తిబాబు, బారంగి అనుదీప్, వాసంశెట్టి గంగాధర్, గట్టు మాణిక్యం, గంగిరెడ్ల బుజ్జి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. దూసరపాము గ్రామానికి చెందిన బుజ్జి అనే టిడిపి కార్యకర్తతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడటం జరిగింది. 1982 సం. నుండి బుజ్జి పార్టీలో సభ్యత్వం పొంది కొనసాగుతున్నాడు.

## వాతంగిలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం

రాజవొమ్మంగి అక్టోబర్, 26, ప్రభాతవార్త




వాతంగి గ్రామంలో శనివారం ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. వాతంగి యం.ఎల్.హెచ్.పి.సరస్వతి 56 మందికి వైద్య పరీక్షలు చేసి మందులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యం.ఎల్.హెచ్. పి.సరస్వతి, ఎంపి హెచ్.ఇ.ఓ కె.లక్మణరావు, హెల్త్ అసిస్టెంట్లు కె.శ్యామ్యూల్, రాంబాబు, ఏ. ఎన్. యం.లీలావతి, 104 డి.ఇ.ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశ వర్కర్లు బి.బాలమ్మ, బి.చంద్రకళ, కె.మల్లీశ్వరి, యం.లోవకుమారి పాల్గొన్నారు.

## ఉపాధిహామీ ద్వారా ఇంటింటా ఇంకుడు గుంటలకు ప్రోత్సాహం : ఏపిఓ సురేష్ కుమార్



రాజవొమ్మంగి అక్టోబర్, 26, ప్రభాతవార్త

ప్రతీ ఇంటా ఇంకుడు గుంటలను ఏర్పాటుకు ఉపాధిహామీ పథకం ద్వారా ఒక ఇంకుడు గుంటను రెండు విభాగాలు తయారు చేసుకోవడానికి రూ.6 వేలు ఇస్తున్నట్లు ఏ. పి.ఓ సురేష్ కుమార్ తెలిపారు. రూ.550లు వేతనాలు, మిగతా రూ.5,450లు మెటల్ వివిధ సైజులో నింపి, గొట్టం, ఇసుక ఏర్పాటుకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రెండు విభాగాల్లో ఒకటి నిత్యం వాడే వృధా నీరు, రెండో దానిలో వర్షపు నీరు భూగర్భంలోకి వెళ్ళడానికి ఉపయోగకరమని వెల్లడించారు. భూగర్భ జలాలు అభివృద్ధికి, వృధా నీరు వల్ల దోమలు పెరగకుండా ఉపయోగకరమని తెలిపారు. రాజవొమ్మంగి మండలానికి 1000 ఇంకుడు గుంటలు నిర్మాణానికి అవకాశం ఉందని, ప్రతీ ఒక్కరూ ఇంకుడు గుంటల తోడ్పాటును వినియోగించుకోవాలని ఏ. పి.ఓ సురేష్ కుమార్ తెలియజేస్తున్నారు.

## పశుగణన సర్వేకు సిద్ధం : డాక్టర్ తరుణ్ కుమార్

రాజవొమ్మంగి అక్టోబర్, 26, ప్రభాతవార్త



పశుగణన సర్వేకు సిద్ధంగా ఉన్నామని యాప్ ఓపెన్ అయిన వెంటనే ప్రారంభించడం జరుగుతుందని రాజవొమ్మంగి పశుగణన సర్వే సూపర్ వైజర్, పశువైద్యాధికారి డా.తరుణ్ కుమార్ తెలిపారు. 2018..19 సం. సర్వే ప్రకారం తెల్ల, నల్ల జాతి పశువులు 12 వేలు, మేకలు, గొర్రెలు కలిపి 4,800లు, కోళ్లు 42 వేలు ఉన్నాయి. సర్వే ఫిబ్రవరి 25 తేదీకి పూర్తి చేయడం జరుగుతుందని సూపర్ వైజర్, పశువైద్యాధికారి డా.తరుణ్ కుమార్ అన్నారు. ఎన్యుమరేటర్లు, సచివాలయ పశువైద్య సహాయకులు సర్వే అయిన ఇంటికి స్టిక్కర్లను అంటించడం జరుగుతుందని తెలిపారు. సర్వే వివరాలను సచివాలయ పశు వైద్య సహాయకులు యాప్ లో వివరాలను తనకు పంపుతారని అన్నారు. తాను పరిశీలన అనంతరం జిల్లాస్థాయి అధికారులకు సర్వే వివరాలను పంపుతామని అన్నారు. ఈకార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావు, ఎన్యుమారేటర్లు నిమ్మల ఏసుబాబు, చప్పా వీరబాబు, పాయం వెంకన్నబాబు, పాయం వెంకటేష్, పుల్లి సుబ్బరాజు, చిచ్చాడి రాజు, కలుముల చిన్నయ్య, కాక ప్రవీణ్ కుమార్, సోముల కిషోర్ కుమార్, వెంకటేష్, గొంది రమణ, తమదాల రవికుమార్ పాల్గొన్నారు

## గురుకుల కళాశాల ప్రిన్సిపాల్‌పై తక్షణం చర్యలు చేపట్టాలి

### గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రామారావు



రాజవొమ్మంగి అక్టోబర్, 26, ప్రభాతవార్త

గిరిజన విద్యార్థినులకు వండి పెట్టాల్సిన బియ్యాన్ని అక్రమంగా తలించేందుకు నిల్వచేసిన రాజవొమ్మంగి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ పై ఉన్నత అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు శనివారం డిమాండ్ చేశారు. శనివారం రామారావు బృందంతో కళాశాలను సందర్శించారు. విద్యార్థినుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ తమచే బియ్యం బస్తాలు మోయించారని, పూర్తిస్థాయిలో అధ్యాపకులు లేరని, ప్రాక్టికల్ కు సంబంధించిన నోటు పుస్తకాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, ఆర్వో ప్లాంట్ పనిచేయక నీటి సమస్యను ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ విద్యార్థులతో బియ్యం బస్తాలు మోయించడం ఏమిటని ప్రశ్నించారు. విద్యార్థినులకు సక్రమంగా మెనూ అమలు అవ్వడం లేదని, కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులు బాగోగులు చూసుకునే దాంట్లో పూర్తిగా విఫలమయ్యారని. తక్షణం ప్రిన్సిపాల్ పై చర్యలు చేపట్టాలని లేకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. గిరిజన సంఘం మండల అధ్యక్షులు కుంజం జగన్నాథం, టి. శ్రీను పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీగౌరీ పరమేశ్వరుల మహోత్సవం

కశింకోట అక్టోబర్, 26, ప్రభాతవార్త

మండలంలోని జమాదుల పాలెం, పరవాడపాలెం గ్రామాలలో శనివారం శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవ మూర్తు లకు భక్తులు గ్రామ ప్రజలు అతి వైభవంగా పూజలు నిర్వహించారు. శ్రీ గౌరీ పరమేశ్వరులను రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. రాత్రికి గ్రామాలలో పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వహకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## టీడీపీ పూర్వ వైభవమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు



దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 26, ప్రభాతవార్త

తెదేపా బలోపేతంతోపాటు పూర్వ వైభావానికి లక్ష్యంగా సభ్యత్వ నమోదు ప్రక్రియను చేపట్టనున్నామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు అన్నారు. మండల కేంద్రంలోని తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తత పరిచారు. అరకు నియోజకవర్గంలో తెదేపా పూర్వ వైభావం సంతరించేలా కార్యకర్తలను సిద్ధం చేయడమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు చేపడతామన్నారు. సభ్యత్వం పొందిన ప్రతిఒక్కరికి బీమాతోపాటు సాదర మరణానికి ఆదుకోవాలనే లక్ష్యంతో పార్టీ అధినేత పూనుకోవడం అభినందనీయమన్నారు. సభ్యత్వ నమోదులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు, టీఎస్టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి, మాజీ అధ్యక్షుడు సుబ్బారావు, నాయకులు ఆనందరావు, చినగెన్ను, సింహాద్రి, భాస్కరరావు, కుమార్, దనుర్జాయ్ తదితరులు పాల్గొన్నారు.

## కస్టమర్ల కష్టాన్ని దోచేస్తున్న బిఎస్ఎన్ఎల్.!

### సెల్ టవర్లు ఉన్నా లేనట్టే - టిడిపినేత బి.శివరామరాజు ధ్వజం

కొయ్యూరు, అక్టోబర్, 26, ప్రభాతవార్త



నెల తిరగకముందే రీఛార్జిలంటూ, చార్జిలంటూ వినియోగదారుల నుంచి రూ. లక్షలాది కొల్లగొడుతున్న బిఎస్ఎన్ఎల్, ఆ స్థాయిలో సేవలను మాత్రం అందించడం లేదని, బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్లు ఉన్నా, లేనట్టేనని టిడిపినేత బి.శివరామరాజు ధ్వజమెత్తారు. శనివారం వినియోగదారులు బొజ్జా లక్ష్మి నాగేశ్వరరావు, పూతిక సత్తిబాబులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ - గత కొన్ని రోజులుగా మండలంలో ఏ ఒక్క బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నుండి సక్రమంగా సెల్ సిగ్నల్స్ రావడం లేదని, దీనివలన వినియోగదారులు సమాచార రాకపోకలకు ఇబ్బంది పడడమే కాక, ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుల తరబడి సెల్ సంకేతాలు నిలిచిపోయినప్పటికీ, ఏ ఒక్క బిఎస్ఎన్ఎల్ అధికారి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కేవలం జియో వంటి ప్రైవేటు సంస్థలను పరోక్షంగా ప్రోత్సహించేందుకే, బిఎస్ఎన్ఎల్ అధికారులు తాత్సారం చేస్తున్నారేమో?నని అనుమానం కలుగుతుంది అన్నారు. కస్టమర్ల కష్టాన్ని దోచేస్తున్న బిఎస్ఎన్ఎల్ సంస్థ పై స్థానిక పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేయనున్నట్టు ఆయన హెచ్చరించారు. సెల్ సంకేతాలు వెలువడని సెల్ టవర్లు తమకు ఎందుకు? అంటూ ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా బిఎస్ఎన్ఎల్ అధికారుల తీరు మారకపోతే వినియోగదారుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు.

## ఉపమాకలో 100 మందితో గీతా యజ్ఞం

నక్కపల్లి, అక్టోబర్, 26, ప్రభాతవార్త



ఉపమాక వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో ఈ నెల 27 ఆదివారం ఏకాదశి సందర్భంగా గీతా యజ్ఞం కార్యక్రమం జరుగుతుంది. కాకినాడ శ్రీకృష్ణ పరివార్ వ్యవస్థాపకులు పెద్దిబోట్ల మాధురి రామకృష్ణ, ఉపమాక దుర్గాభవానీ సేవా సొసైటీ వ్యవస్థాపకులు , గురు భవానీ దవరసింగి రాంబాబు ఆధ్వర్యంలో 100 సేవకులతో గీతాపారాయణం చేపట్టనున్నారు. ఇప్పటికే శ్రీకృష్ణ పరివార్ నేతృత్వంలో అన్నవరం, తిరుపతి, శ్రీకాళహస్తి, పాలకొల్లు, భీమవరం, కురుక్షేత్రం, మంత్రాలయం, సర్పవరం, మామిడివాడ, చాగంటి వారి గోశాల, పిఠాపురం, మధుర, ఢిల్లీ, యాగంటి, అహోబిలం, అమరావతి, మంగళగిరి, అమలాపురం,తదితర దేవాలయాల్లో గీతా పారాయణం జరిగినట్లు పెద్దిబొట్ల మాధురీ రామకృష్ణ చెప్పారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి ఉపమాక వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో గీతా పారాయణం జరుగుతుందని చెప్పారు..

## కొమరాపురంలో ప్రకృతి వ్యవసాయ కషాయాల షాపు ప్రారంభం

రాజవొమ్మంగి అక్టోబర్, 26, ప్రభాతవార్త





కొమరాపురం గ్రామంలో శనివారం ప్రకృతి వ్యవసాయ కషాయాలు షాపును ప్రారంభించారు. ప్రకృతి వ్యవసాయ పర్యవేక్షకులు, సిద్దా లోవరెడ్డి ఎన్ పి యం షాప్ ను ఏర్పాటు చేశారు. ఈ షాపులో కషాయాలను నిర్ణీత ధరకు ఇవ్వడం జరుగుతుందని యం.సి.ఆర్.పి.కోసూరి అప్పలరాజు అన్నారు. దస పర్ణకషాయం, కోడిగుడ్డు నిమ్మకాయ ద్రావణం , మీనామృతం, జిల్లేడు ద్రావణం, వావిలాకు కాషాయం, కసివింద కాషాయం, పొగాకు కషాయాలు షాపులో సిద్ధంగా ఉన్నాయని అప్పలరాజు అన్నారు. ప్రక్రుతి వ్యవసాయ పంచాయతీ లుగా వాతంగి లొదొడ్డి లో ప్రకృతి వ్యవసాయ బోర్డులు ఏర్పాట్లు చేశారు. ఈకార్యక్రమంలో ఐసిఆర్పిలు లోవరెడ్డి పాపారావు, సత్యనారాయణ, చిన్నారి , రైతులు తుంపాటి పెంటయ్య , కంచెం నాగరాజు, శేటిపల్లి సత్యనారాయణ, కంచెం రాంబాబు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు గన్నెల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు

అరకులోయ, అక్టోబర్, 26 ప్రభాతవార్త




ఉమ్మడి విశాఖ జిల్లా బోగాపురంలో వచ్చే నెల నవంబర్ 9వ తేదీన జరగనున్న రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు అరకులోయ మండలం లోని గన్నెల ఆశ్రమ పాఠశాల కు చెందిన ఇద్దరు విద్యార్థినీ లు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి జానకమ్మ, పి డి కొండబాబు తెలిపారు. శనివారం విలేకరుల తో వారు మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లా బాగాపురం లో జరిగే రాష్ట్రస్థాయి పోటీ ల నిమిత్తం , కేడి పేటలో అండర్ 14 బాలికల వాలీబాల్ టోర్నమెంట్ ఎంపిక పోటీలు జరిగాయన్నారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో గన్నెల ఆశ్రమ పాఠశాలకు చెందిన 9వ తరగతి చదువుతున్న అదారి ఈశ్వరి , 7వ తరగతి చదువుతున్న కొర్ర దీపిక విద్యార్థినీ లు ఎంపికైనట్లు తెలిపారు. కాగా రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైన ఇద్దరు విద్యార్థినీలను హెచ్ఎం జానకమ్మ, పిడి కొండబాబు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## సభ్యత్వంతో బీమా.. కార్యకర్తలకు ధీమా..!

### మండల కేంద్రంలో అట్టహాసంగా టిడిపి సభ్యత్వ నమోదు

కొయ్యూరు, అక్టోబర్, 26, ప్రభాతవార్త



సభ్యత్వ నమోదుతో బీమా సౌకర్యం కల్పించి, కార్యకర్తలజీవితాలకు దీమానిచ్చిన ఏకైక రాజకీయ పార్టీ టిడిపి మాత్రమేనని మండల పార్టీ అధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ- ఈ సభ్యత్వం చేసుకున్న ప్రతి కుటుంబానికి ఇన్సూరెన్స్ సౌకర్యం వర్తిస్తుందన్నారు. ఈ సభ్యత్వం లో చేరిన వారికి విద్య వైద్య ఉపాధి అవకాశాలు కూడా సహాయం చేయడం జరుగుతుందన్నారు. ప్రమాదవశాత్తు చనిపోయినట్లయితే మట్టి ఖర్చులకు రూ.పదివేల వెంటనే ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ప్రమాద బీమా రూ.రెండు లక్షల నుంచి 5 లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు.కావున కార్యకర్తలందరూ సభ్యత్వం నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్రు రామమూర్తి, సీనియర్ నేత వరహాలుబాబు, సర్పంచ్ పీట సింహాచలం, తెలుగునాడు విద్యార్థి విభాగం అధ్యక్షులు పొటుకూరి సన్యాసిరావు, సర్పంచ్ పనసల రాము, క్లస్టర్ ఇన్చార్జి స్వామినాయుడు, సీనియర్ నేత భాస్కరరావు, మాజీఎంపిటిసి బాలరాజు బూత్ కన్వీనర్ ప్రసాద్, చిన్నాలదొర,అబ్బులు బాలయ్య, మచ్చకొండ నాగేష్ సంజీవరావు, కోనసత్తిబాబు మెడికల్ షాప్ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం

### ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ - పట్టాసి చలపతిరావు

అరకులోయ, అక్టోబర్, 26 ప్రభాతవార్త



క్రీడలతోనే శారీరక మానసిక ఆరోగ్యం లభిస్తుందని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు అన్నారు . శనివారం అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నూతనముగా సమకూర్చిన క్రీడా సామగ్రి ని కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతి రావు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలతోనే శారీరక మానసిక ఆరోగ్యం చేకూరుతుందని అన్నారు. విద్యార్థులందరూ విధిగా ప్రతిరోజూ క్రమం తప్పకుండా ఆటలను ఆడాలని సూచించారు. వివిధ ఆటల పోటీలలో పాల్గొని కళాశాలకు మంచి పేరు, గుర్తింపు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల క్రీడా ఇంచార్జ్ డాక్టర్ సుభాన్, కళాశాల అధ్యాపకులు ధర్మారావు, బాలరాజు, డాక్టర్ మురళి, సరస్వతి, అన్నపూర్ణ, లాలికుమారి, శోభన్, అఖిల్ మహిళా వసతి గృహం సంక్షేమ అధికారి విజయ ఫిజికల్ డైరెక్టర్ అప్పారావు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## 'గంజాయి' అనర్థాల పట్ల అవగాహన కల్పించాలి..!

### అంగన్వాడీ కార్యకర్తలతో సిడిపిఓ విజయకుమారి

కొయ్యూరు, అక్టోబర్, 26, ప్రభాతవార్త



గంజాయి సాగు, రవాణా వలన కలిగే అనర్థాలు, చట్టపరమైన ఇబ్బందులు పట్ల గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని అంగన్వాడి కార్యకర్తలను ఐసిడిఎస్ సిడిపిఒ విజయకుమారి కోరారు. శనివారం కేడీపేట అల్లూరి సీతారామరాజు స్మారక పార్కులో మండలంలోని శరభన్న పాలెం, నడింపాలెం సెక్టార్ల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాఖా పరంగా చేపట్టాల్సిన పనులు గూర్చి వివరించడంతోపాటు ఉన్నతాధికారుల ఆదేశం మేరకు గంజాయి పై ప్రత్యేకంగా వివరించారు. ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి వాడటం, సాగు చేయడం, రవాణా చేయడంవంటి పనులు చట్టవిరుద్ధమని గ్రామస్తులకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. గంజాయి వలన కలిగే నష్టాలను, దుష్ప్రభావాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ మేరకు గ్రామాలలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో పలువురు సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు విరివిగా మొక్కలు నాటాలి

### ప్రిన్సిపల్ - డాక్టర్ భరత్ కుమార్ నాయక్



అరకులోయ, అక్టోబర్, 26 ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో శనివారం విశాఖకు చెందిన నెహ్రూ యువ కేంద్రం ఏక్ పేడ్ మా కా నాం (తల్లి పేరుతో మొక్క నాటే) కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే భరత్ కుమార్ నాయక్ మరియు అధ్యాపకులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగంగా విరివిగా మొక్కలు నాటాలన్నారు . ఎన్ఎస్ఎస్ పిఓలు పి నాగబాబు, వై విజయలక్ష్మి ,ఎం అనిత కుమారి మాట్లాడుతూ యువత గ్రామాల్లో సైతం పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలన్నారు. బొటనీ అధ్యాపకులు బి లచ్చన్న మాట్లాడుతూ నాటిన మొక్కలను విద్యార్థులు సంరక్షించాలి అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే పుష్పరాజు, ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అన్న సమారాధనకు పోటెత్తిన భక్తులు..







నక్కపల్లి, అక్టోబర్, 26, ప్రభాతవార్త

మండలంలోని జాతీయ రహదారిని అనుకుని ఉన్న దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో ధర్మకర్త అల్లాడ సత్యనారాయణ సారధ్యంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమానికి వేలాది మంది భక్తులు పోటెత్తారు సంత వద్ద ఉన్న అమ్మవారి ఆలయానికి ఉదయం నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమానికి పట్నం నర్మల్ నుంచి వేలాది మంది భక్తులు హాజరై ప్రసాదాలు స్వీకరించారు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ తో పాటు పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం అనంతరం సంఘ సేవకులైన నవర నూకరాజు శర్మను ధర్మకర్త అల్లాడ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ వీసం రాజు తోపాటు పట్టణ టిడిపి అధ్యక్షులు అడ్డూరి లోవరాజు, చిన్న, టిడిపి నాయకులు అల్లాడ తాతారావు, పట్టణానికి చెందిన ముద్ద శ్రీను, పండు, బొడ్డ రంగబాబు, ముసలి, మహేష్, అడ్డూరి శీను తదితరులు ఘనంగా సత్కరించారు.

## ఉపమాకలో స్వచ్ఛతహే సేవ



నక్కపల్లి, అక్టోబర్, 26, ప్రభాతవార్త

ప్రతి గ్రామం ఆరోగ్యవంతం మైన గ్రామంగా తీర్చిదిద్దాలనే ఏకైక లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ సారాధ్యంలో జరుగుతున్న స్వచ్ఛత హే సేవ కార్యక్రమం రాష్ట్ర హోం మంత్రివర్యులు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో శనివారం ఉపమాక గ్రామంలో పెద్ద ఎత్తున నిర్వహించారు ఉపమాక గ్రామపంచాయతీ పరిధిలో సానిటేషన్ స్వచ్ఛత హే సేవ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొని గ్రామంలో ఉన్న చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో సీతారామరాజు , సర్పంచ్ ప్రగడ వీరబాబు ,మాజీ జడ్పిటిసి సభ్యులు కొప్పిశెట్టి కొండబాబు , నక్కపల్లి మండలం టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కొప్పిశెట్టి బుజ్జి , గ్రామపంచాయతీ కార్యదర్శి జయప్రకాష్ , ఉపమాక పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు పాము గణేష్. మాజీ సర్పంచ్ మన బాల తాతారావు. .సచివాలయ సిబ్బంది వి ఆర్ పి శ్రీను. ఎలమంచిలి శ్రీను. పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అరకులో ఉత్సాహంగా టీడీపీ సభ్యత్వ నమోదు

అరకులోయ, అక్టోబర్, 26 ప్రభాతవార్త



అరకులోయ మండల కేంద్రంలో శనివారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా ప్రారంభమైంది. తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి సియ్యారి దొన్నుదొర ఆదేశాల మేరకు ఆ పార్టీ మండల అధ్యక్షులు శెట్టి బాబురావు , పెదలబుడు సర్పంచ్ లిపెట్టెలి దాసు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నాయకులు బాబురావు, దాసు బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ మాదిరిగా తెలుగుదేశం బలమైన శక్తిగా అవతరించిందో భవిష్యత్తులో అరకు నియోజకవర్గంలో కూడా పార్టీకి కంచుకోటగా మారబోతుందని అన్నారు. కేవలం రాజకీయపరంగా మాత్రమే కాకుండా ప్రతి కుటుంబానికీ తెలుగుదేశం పార్టీ అండగా ఉండాలనే ఉద్దేశంతో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకునేందుకు వేలాదిమంది ఆసక్తి చూపుతున్నారని, పార్టీ ఇచ్చిన లక్ష్యాల్ని అధిగమించి సభ్యత్వ నమోదు చేసేందుకు శ్రేణులంతా ముందుకు నడుస్తున్నారన్నారు. మిగిలిన పార్టీ వాళ్లు కూడా తెలుగుదేశం పార్టీలో చేరాలని, సభ్యత్వం తీసుకొవాలనే ఆసక్తిని కనబరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాదల సర్పంచ్ వంతల శ్రీనివాసరావు, మాజీ ఉప ఎంపీపీ పొద్దు అమ్మన్న, అసెంబ్లీ మహిళ అధ్యక్షురాలు లికళావతి, అసెంబ్లీ ఆర్గనైజేషన్ నూకరత్నం, మండలంమహిళ అధ్యక్షులు ద్రౌపతి, వార్డ్ సభ్యులు శెట్టి దీన, టీడీపీ నాయకులు అరుణ, బొరి బొరి లక్ష్మి, మాదల వార్డ్ సభ్యులు గంగమ్మ, తులావతి, అర్జున్, టీడీపీ నాయకులు పాడి చందు, ఎంపీటీసీ లిభీమరాజు, వార్డు సభ్యులు త్రినాథ్, మాజీ వార్డ్ సభ్యులు లిదామోదర్, పెదలబుడు పంచాయతీ అధ్యక్షులు లిఅడకట్ల అర్జున్, టీడీపీ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికులతో పని చేయిస్తే చర్యలు...

ఎలమంచిలి, అక్టోబర్, 26, (ప్రభాతవార్త)



బాల కార్మికులతో ఎక్కడైనా వెట్టి చాకిరి చేయించినట్లు తెలిస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎలమంచిలి సహాయ కార్మిక అధికారి ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఎలమంచిలి పట్టణంలోని ఉన్న పలు బేకరీలు హోటల్స్ బట్టల షాపు వ్యాపార సంస్థల్లో శనివారం వెంకటేశ్వరరావు సిబ్బందితోపాటు బాల సంరక్షణ ప్రతినిధి ఆధ్వర్యంలో చైల్డ్ లేబర్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఆయా కేంద్రాల్లో బాల కార్మికుల ఎవరైనా ఉన్నారా లేదా అనే దానిపై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు

# మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ సిమెంట్ ఫ్యాక్టరీకి ప్రశంసాపత్రం

ఎలమంచిలి, అక్టోబర్, 26, (ప్రభాతవార్త)



పట్టణంలో గవర్నమెంట్ బీసీ హాస్టల్ అభివృద్ధి పనులు చేసినందుకు గాను మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ సిమెంట్ ఫ్యాక్టరీ జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సి ఎస్ ఆర్ నందు భాగంగా హాస్టల్లో అభివృద్ధి పనులు చేశారు ఈ ప్రశంసా పత్రం అందుకున్నట్లు ఫ్యాక్టరీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వర్క్స్ విహెచ్ చౌదరి తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ డిజిఎం ఎల్ శ్రీనివాసరావు మై హోమ్ సిమెంట్ ఫ్యాక్టరీ సిబ్బంది పాల్గొన్నారు

# గిరిజన మ్యూజియం వద్ద స్వచ్ఛత భారత్



అరకులోయ, అక్టోబర్, 26 ప్రభాతవార్త

భారత ప్రభుత్వ ఆదేశాలమేరకు ప్రత్యేక ప్రచారం – 4 లో భాగముగా శనివారం స్థానిక గిరిజన మ్యూజియం వద్ద పర్యాటక శాఖ ఆధ్వర్యములో, ఐ టి డి ఏ సహాయముతో స్వచ్ఛత భారత్ కార్యక్రమము జరిగింది. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖకు చెందిన సహాయ సంచాలకులు రావిపాటి కృపాకర్, ఆంధ్రప్రదేశ్, పర్యాటక అధికారి కే ప్రవీణ్ కుమార్, తెలంగాణ పర్యాటక అధికారి జి దాసు, ముఖ్య అతిధి లు గా పాల్గొని, ఏపీటీడీసీ సిబ్బంది, ఐటీడీఏ సిబ్బంది , స్థానిక స్కిల్ డెవలప్మెంట్ స్కూల్ మేనేజర్ రామరత్నం, ప్రిన్సిపల్ కిరణ్ వర్మ, విద్యార్థులతో కలిసి మ్యూజియం ప్రాంగణంలో చెత్తాచెదారిని తొలగించారు.

# టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం...

ఎటపాక,అక్టోబర్, 26, ప్రభాతవార్త



ఎటపాక గ్రామంలో ఎంఎల్ఏ మిరియాల శిరీష దేవి సూచనాల మేరకు సీనియర్ నాయకులు పాటి చలపతిరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. దీనిలో భాగంగా మొదటి సభ్యత్వం సీనియర్ నాయకులు పాటి చలపతి రావు సభ్యత్వాన్ని నమోదు చేయడం జరిగింది. తర్వాత సభ్యత నమోదు వలన మన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఎటువంటి ప్రయోజనాలు ఉన్నాయో వాటి గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా ఎమ్మెల్సీ రంపచోడవరం నియోజకవర్గం ఇన్చార్జి భాచినేని శ్రీకాంత్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓట్ ఎన్రోల్మెంట్ గురించి సభ్యత్వ నమోదు గురించి కూలంకషంగా కార్యకర్తలకు నాయకులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాటి చలపతి రావు వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వర రావు జిల్లా నాయకులు కిలారి వెంకటేశ్వరావు జిల్లా తెలుగు యువత కార్యదర్శి నలజాల శ్రీకాంత్ ఏటపాక మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు పాటి సంపత్ దాడి ప్రవీణ్ దుద్దుకూరి రాము అరకు పార్లమెంట్ పార్టీ కార్యదర్శి పెనుబల్లి సాయి చేకూరి కృష్ణయ్య గౌరీదేవిపేట సర్పంచ్ శివ కనక రాజు నెల్లిపాక సర్పంచ్ కోర్స బద్రమ్మ నెల్లిపాక గ్రామ కమిటీ అధ్యక్షులు ఏలూరు వెంకన్న మాజీ వైస్ ఎంపీపీ రావి మాధవరావు సీనియర్ నాయకులు పూరేటి వెంకటేశ్వరరావు బొల్లా పుల్లయ్య మాధినేని రమేష్ ఎటపాక మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు శ్రీమతి రూప దానే రాజు సర్పంచ్ మోసం రాజులు పెనుబల్లి వెంకన్న చేకూరి సత్యనారాయణ బానోత్ అశోక్ బాణోత్ సక్రు పోటు వెంకన్న కరి బుజ్జి మాచినేని కోటయ్య చింతకాయల వెంకటేశ్వర్లు ఎడారి శ్రీను చింతకాయల సత్యనారాయణ సరిహద్దు వెంకన్న రాసాల మధు బాబు రాసాల చంటి సగ్గుర్తి ప్రసాద్ పాలడుగు నవీన్ బండారుపల్లి హరి బాబూ దాడి కిట్టయ్య దాడి శ్రీను లంకిపల్లి రమణయ్య లంకపల్లి సత్యం బంటు వెంకన్న చింతకాయల శ్రీను చిక్కాల సత్యం సిలివేరు ఆంజనేయులు కొత్తూర్తి కోటయ్య లంకపల్లి భాస్కర్ గుమ్మడి నరసింహారావు కొత్తుర్తి గోపాల కృష్ణ కోతుర్తి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి యోగా పోటీలకు విశేష స్పందన..





నక్కపల్లి, అక్టోబర్, 26, ప్రభాతవార్త

:మండలంలోని వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థా యి యోగా పోటీలు రసవత్తరంగా జరిగాయి. ఉమ్మడి విశాఖ జిల్లాల పరిధిలో పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలు, గురుకులాలకు చెందిన బాల, బాలికలు ఉత్సాహంగా యోగా పోటీల్లో పాల్గొన్నా రు. అండర్ -17, అండర్ -14 విభాగాల్లో బాల, బాలికలకు యోగా పోటీలు నిర్వహించారు. వేంపాడు "హైస్కూల్ హెచ్ఎం మూర్తి రాజు, పీఈటీ రామ్ కుమార్, వేంపాడు సర్పంచ్ ఏడిద నూకరత్నం, ఉ ప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, గ్రామపెద్దలు అయినంపూడి మణిరాజు, సురేష్ రాజు,పల్లా రాంబాబు ఈ పోటీలను ప్రారంభించారు. ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి 219 బాల, బాలికలు, పీఈ టీలు 35 మంది హాజరయ్యారు.

**విజేతలు వీరే**

అండర్ -17 బాలుర విభాగంలో పీ పవన్ కుమార్, పీ యువరాజు, ఎస్.అభిరాం, ఎన్.అనిల్ కార్తీక్, ఎల్దీ వినయ్, జీ గణేశ్, కె.జశ్వంత్, టీ హేమ వర్ధన్, డీఎల్ నర్సింహ, ఎస్. పవన్ కుమార్ విజేతల గా నిలిచారు. అండర్ -17 బాలికల విభాగంలో జీ భవిత, కె.ప్రణతి, బీ శ్రీముఖి, కె.వెంకట వైష్ణవి, టీ శరణ్యశ్రీ, పీ శైలజ, జే యశస్విని, పీ తబిత జ్యోత్స, వై దేవి విజేతలుగా నిలిచారు.

అండర్ -14 బాలికల విభాగంలో ఎస్ జాన్సీలక్ష్మి, డీ హర్షిత, బీ వైష్ణవి, ఎస్. కౌశిక, బీ యశస్విని, జే ఇంద్రజ, ఏ గీతిక, బీ జయశ్రీ, హర్షవర్ధిని, జీ ప్రన్షి, విజేతలుగా నిలిచారు. అండర్ -14 బాలుర వి భాగంలో కె.వెంకట్, పీ గోపాలరావు, బీ' బంగారురాజు, పీ క్రాంతి సాగర్, కె.నవనీత్, కె.సందీప్, ఎం. హర్ష, పి.నిఖిల్, ఎం.శేషగిరి, ఆర్ వినయ్ యశ్వంత్ గెలిచారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బ హుమతులు అందజేశారు

# పంచకర్ల రమేష్ బాబును కలిసిన ఎగ్జిక్యూటివ్ మెంబర్ వీర వెంకట్

## మండలంలో నెలకొన్న సమస్యలపై వివరణ

గూడెం కొత్తవీధి, అక్టోబర్, 26, ప్రభాతవార్త



మండలంలో నెలకొన్న వివిధ సమస్యలపై అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్తున్నామని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ అన్నారు.శనివారం ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ ఇన్చార్జి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. గిరిజన ప్రాంతలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.జీకేవీది మండలంలో మారుమూల గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాలు నోచుకోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పరిస్థితిని వివరించారు. గిరిజన ప్రాంతాలలో పరిస్థితులపై సానుకూలంగా స్పందించిన విశాఖ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ఏజెన్సీ గిరిజన ప్రాంతాలలో సమస్యలపై ప్రత్యేకంగా జనసేన అధినేత డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టి సారించి శ్రద్ధ తీసుకుంటున్నారని త్వరలో సమస్యల పరిష్కారానికి నాంది పలుకుతామన్నారు. పార్టీ అధినేత మార్గదర్శకాలకనుగుణంగా సిద్ధాంతాలను ఆచరిస్తూ ప్రతీ కార్యకర్త పనిచేయాలని సూచించారు.సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

# విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసతరగతులు



నక్కపల్లి, అక్టోబర్, 26, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం ఉద్దండపురం హైస్కూలులో శనివారం పదవతరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసతరగతులను నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.సత్యారావు తెలిపారు.ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు జరజాపు సురేష్ విద్యార్థులకు పలు అంశాలను వివరించారు.పదవతరగతిలో మెరుగైన ఫలితాల సాధనకు ఎటువంటి ఆందోళన లేకుండా ఎలా కృషిచేయాలో తెలపడంతో పాటు, చక్కని ఆరోగ్యం కలిగేలా అనేకవిషయాలను తెలియజేశారు. పదవతరగతి అనంతరం విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉండాలంటే వారి ఆసక్తి మేరకు ఏరంగంలో రాణించాలంటే ఏయే కోర్సులను ఎలా సంసిద్ధులు కావాలో ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ వెలగా శ్రీను, కో ఆప్షన్ సభ్యులు రమణ, పాడగట్ల వీరబాబు లతో పాటు ఉపాధ్యాయులు శేఖర్, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# హోంమంత్రి వంగలపూడి అనితను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ

నక్కపల్లి, అక్టోబర్, 26, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శుక్రవారం రాత్రి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హోంమంత్రి ఎస్పీకి పలు సూచనలు చేశారు. నేరాల నియంత్రణలో జిల్లా ప్రథమ స్థానంలో ఉండేలా చూడాలని ఆదేశించారు. గంజాయి నియంత్రణ మీద దృష్టి పెట్టాలని సూచించారు. మహిళల మీద దాడులను అరికట్టే విధంగా పనిచేయాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ వాతావరణం ఏర్పాటు చేయాలని అన్నారు.

# కామ్రేడ్ దేముడు సేవలు మరువలేనివి

## వర్ధంతి వేడుకల్లో సీపీఐ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ



కొయ్యూరు, అక్టోబర్, 26, ప్రభాతవార్త

ప్రజల పక్షాన పోరాడుతూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఒక పక్కపార్టీని బలోపేతం చేస్తూ, మరోవైపు ఎమ్మెల్యేగా గ్రామాల్లో అభివృద్ధిని ముందుకు నడిపించటమే ప్రధాన ధ్యేయంగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే, దివంగత గొడ్డేటి దేముడు లేని లోటు ఈ ప్రాంత గిరిజనులకే కాక సీపీఐ పార్టీకి తీరనిదని, ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని జిల్లా సీపీఐపార్టీ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. స్వర్గీయ దివంగత, మాజీ ఎమ్మెల్యే గొడ్డేటి దేముడు 9వ వర్ధంతి వేడుకలు శనివారం స్వగ్రామం వెలగలపాలెంలో సీపీఐపార్టీ, అలాగే కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో దేముడు విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ నాయకులు బాలేపల్లి వెంకటరమణ , మేకా సత్యనారాయణ, సుర్ల బాబ్జీ,మాకిరెడ్డి రామునాయుడు,స్థానిక సర్పంచ్ భర్త ఇరువాడ సత్యనారాయణ, కుటుంబ సభ్యులు గొడ్డేటి మహేష్,గిరిబాబు, దేముడు సతీమణి చెల్లయ్యమ్మ,తదితరులు నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యేగా దేవుడు చేసిన కార్యక్రమాలను, సేవలను పలువురు వక్తలు కొనియాడారు.

# విద్యార్థి మృతికి కారకులైన వైస్ ప్రిన్సిపాల్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి

**మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి**

**ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలదేవ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్తిక్ డిమాండ్**

**అరకులోయ, అక్టోబర్ 26, ప్రభాత వార్త :-**




అరుకు లోయ ఏపీఆర్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి ప్రవీణ్ కుమార్ మృతికి కారణమైన వైస్ ప్రిన్సిపల్ పై కఠిన చర్యలు తీసుకొని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని, మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలని 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ఆదివాసీ గిరిజన సంఘం, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో శనివారం మండలం కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు కార్తీక్ మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండలం జోలాపుట్టు పంచాయితీ పొలిపుట్ గ్రామస్థులు బోడ్నాయక్ ఈశ్వర్, నీలమ్మ దంపతుల కుమారుడు ప్రవీణ్ కుమార్ అరుకులోయ ఏపీఆర్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్నాడని, గత వారం రోజుల క్రితం పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ పై భౌతిక దాడి చేశారన్నారు, దీనివలన విద్యార్థి తల పైన, శరీరం పై గట్టిగా కౌకు దెబ్బలు తగలడంతో స్పృహ తప్పి పడిపోవడంతో, విషయం తెలుసుకొన్న తల్లి తండ్రుల పాఠశాలకు వెళ్లి వైస్ ప్రిన్సిపాల్ ను గట్టిగా నిలదీయగా అరుకు లో వైద్యం అందించి, మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్ లో చేర్చారని చెప్పారు. అయితే విద్యార్థి ఆరోగ్యం విషమించి శుక్రవారం మరణించి నట్లు తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో తరచు విద్యార్థులు మరణిస్తున్నా, ఐటీడీఏ అధికారులు, జిల్లా అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు. ప్రవీణ్ కుమార్ మృతి గల కారణాలు పై వెంటనే సమగ్ర విచారణ జరిపించి, వైస్ ప్రిన్సిపాల్ పై తక్షణ చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని, ఆ కుటుంబానికి 10 లక్షల రూపాయలు నష్టపరిహారం అందించాలని, కుటుంబానికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశ్రమ విద్యార్థుల మృతిపై అధికారులు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంపై భవిష్యత్తులో పెద్ద ఉద్యమాన్ని చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జీవన్ కృష్ణ , జిల్లా నాయకులు ఐసు బాబు, విజయ్, చందు, మృతి చెందిన విద్యార్థి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# చెత్త సంపద కేంద్రాలు పరిశీలన- దేవవరంలో స్వచ్ఛతహే సేవ...



నక్కపల్లి, అక్టోబర్, 26, ప్రభాతవార్త

శుభ్రత పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతహే సేవా కార్యక్రమాన్ని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఇన్చార్జి ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు ల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. గ్రామములను చెత్త చదరాన్ని తొలగించారు. సర్పంచ్ గొర్ల నరసింహమూర్తి రాఘవ కుమారి సారధ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు ఉన్నారు. ఇదిలా ఉండగా నక్కపల్లి మండలము ఉప్మాక గ్రామపంచాయితీ యందు చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించిన ఎండిఓ దెందుకూరు సీతారామరాజు కేంద్రం తాలూక ప్రాధాన్యత వివరించారు. షెడ్ విజిట్ ,వర్మి పిట్స్ తణిఖీచేసి వాటరింగ్ చేయమని సూచించారు, వర్మి రిలీజ్ తేది డిష్ ప్లై చేయమని చెప్పుట తెలియజేశారు.

# భ్రష్టు పట్టిన విద్యారంగాన్ని గాడిలో పెడుతున్న లోకేష్

అనకాపల్లి, అక్టోబర్, 26, ప్రభాతవార్త



వైసిపి హయాంలో భ్రష్టు పట్టిన విద్యారంగాన్ని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గాడిలో పెడుతున్నారని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ధ నాగ జగదీశ్ అన్నారు. నిరుద్యోగ నిర్మూలన కోసం నారా లోకేష్ నైపుణ్యాభివృద్ధి కీలకమైనదిగా గుర్తించి నైపుణ్య శిక్షణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నిరుద్యోగ యువకులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాలను ప్రపంచ విశ్వవిద్యాలయాల పక్కన నిలబెడతామని ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో విద్యా వ్యవస్థను నిలువునా ముంచిందని అన్నారు. రాష్ట్రంలో యువతను నిర్వీర్యం చేసి, ఉద్యోగ అవకాశాలు రాకుండా చేశారని, ప్రభుత్వం కూడా ఆదుకోవడానికి ఎటువంటి ప్రయత్నాలు చేయలేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత రాష్ట్రంలో 13% నిరుద్యోగ సమస్య ఉన్నట్లుగా గుర్తించిందని, దీనికి తగిన విధంగా ఎన్నికలకు ముందు 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ విద్యాశాఖ మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు. ఉద్యోగాలు వచ్చే విధంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చినట్లయితే ఉద్యోగాలు కల్పనకు అవకాశం ఉంటుందని, పరిమిత జనాభాకు మాత్రమే అందుబాటులో ఉన్న నాణ్యమైన ఉన్నత విద్యను ఎక్కువ మందికి చేరవేయాలని కూటమి ప్రభుత్వం ఇప్పటికే నడుం బిగించిందని అన్నారు. ఉత్పాదక రంగాన్ని వేగంగా అభివృద్ధి చేసేందుకు తగిన సంఖ్యలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో నిపుణుల అవసరాన్ని గుర్తించి ఊహ రచనకు పూనుకుందని తెలిపారు. అమరావతిలో యూట్యూబ్ అకాడమీ, ప్రతి జిల్లాలోనూ నైపుణ్య శిక్షణ కేంద్రాలను, ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటున్నారని, నాలుగు మాసాల్లో అనేక మంది దేశ విదేశాల్లో ఉన్న పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చారని, దీనికి చంద్రబాబు లోకేష్ కృషి అద్భుతమని అన్నారు. దీనిలో భాగంగా విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా చేయడంతో పాటు ఐటీ హబ్ గా తీర్చిదిద్దడానికి నారా లోకేష్ అనేక ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రముఖ ఐటీ కంపెనీ టిసిఎస్ విశాఖపట్నంలో తమ కార్యక్రమాలు మొదలు పెడతామని ఇప్పటికే యాజమాన్యం ప్రకటన చేసిందని అన్నారు. 16 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం శుభపరిణామని నాగ జగదీష్ ఆశాభావం వ్యక్తపరిచారు.

# మాకవరపాలెంలో పారిశుద్ధ్య పనులు పాల్గొన్న ప్రత్యేక అధికారి



మాకవరపాలెం అక్టోబర్, 26, ప్రభాతవార్త

మండల కేంద్రం మాకవరపాలెంలో పంచాయతీ కార్యదర్శి సేవా బాలరాజు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమం ముమ్మరంగా చేపట్టారు. ఈ మేరకు మాకవరపాలెంలో పలు శాఖలకు చెందిన సిబ్బంది పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొని చెత్తాచెదారం తొలగించారు. మాకవరపాలెంలో జరిగిన పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి మనోరమ మాట్లాడుతూ ప్రజలు నివాసాలు ఉండే ప్రధాన రహదారులు ఎప్పుడూ శుభ్రంగా ఉండాలన్నారు. పారిశుధ్య పనులు మెరుగుపడాలి అంటే ప్రజల సహకారం ఉండాలన్నారు. పారిశుధ్య మెరుగుకు ప్రజల భాగస్వామ్యం కావాలని, పంచాయతీ వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదేశాల్లో మాత్రమే చెత్తాచెదారం వేయాలన్నారు. కార్యక్రమంలో మాకవరపాలెం పంచాయతీ కార్యదర్శి సేవ బాలరాజు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలతో పంచాయతీ పరిధిలోని ప్రతి వీధిలోను శనివారం పారిశుధ్య కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సీతామహాలక్ష్మి పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొని ఇబ్బందితోపాటు చెత్తాచెదారం తొలగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. పారిశుధ్య కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఆరోగ్య, ఆశ కార్యకర్తలు గృహనిర్మాణ శాఖ నుంచి జగన్నాథం అంగన్వాడి కార్యకర్తలు మంగ, సత్య,వెలుగు సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# డొంకరాయిలో తేదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం

మోతూగూడెం,అక్టోబర్, 26, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా డొంకరాయి గ్రామం లో స్థానిక ఎంపీటీసీ కరకా వెంకటరమణ సారథ్యంలో స్థానిక ఎన్టీయర్ భవన్ వద్ద తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైనది.ఈ సందర్భంగా రమణ మాట్లడుతూ తెలుగుదేశం పార్టీ కి బలం కార్యకర్తలేనని క్రమశిక్షణకు చిత్తశుద్ధికి మారుపేరు తెలుగుదేశం శ్రేణులని అటువంటి కార్యకర్తలను ప్రాణసమానంగా భావించి అధినాయకులు నారా చంద్రబాబు సభ్యత్వం రుసుము కేవలం 100 రూపాయలు కే రెండేళ్ల కాలపరిమితితో సభ్యత్వం ఇవ్వడమే కాకుండా ఐదులక్షల రూపాయల ప్రమాద భీమా సౌకర్యం చనిపోయిన కార్యకర్తకు మట్టి ఖర్చు క్రింద తక్షణమే 10 వేలు ఇచ్చే ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని దేశం లో ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా కార్యకర్తలకు ఇటువంటి రక్షణ ఇవ్వలేదని కార్యకర్తలను ఉదేశించి మాట్లాడారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్త ఒక సైనికుని వలే క్షేత్ర స్థాయిలో పోరాడి పార్టీ ని ముందుకు నడిపించాలని పిలుపునిచ్చారు.

# పాము కాటు గురైన రైతు- పరిస్థితి విషమం..



నక్కపల్లి, అక్టోబర్, 26, ప్రభాతవార్త

మండలంలోని పెద్దొడ్డిగల్లు శివారు సీతంపాలెం గ్రామానికి చెందిన మేకల రమణ పాము కాటు గురయ్యాడు సీతంపాలెం గ్రామంలో ఉన్న కొందరు కూలీలతో కలిసి శనివారం తోటలో చెత్త తొలగించే ప్రయత్నంలో పాము కాటు గురయ్యాడు. గాయపడిన కూలీని నక్కపల్లి ఆస్పత్రికి తరలించుగా అక్కడ చికిత్స అందించి పరిస్థితి విషమంగా ఉండడంతో అనకాపల్లి ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు విషయం తెలిసిన వెంటనే గ్రామ నాయకులు గొర్ల నగప్పలరాజు, గోవిందు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

# టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

నక్కపల్లి, అక్టోబర్, 26, ప్రభాతవార్త





పాయకరావుపేట నియోజకవర్గంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం అట్టహాసంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో ఆ పార్టీ శ్రేణులు మండల పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు శనివారం ప్రారంభించారు . పాయకరావుపేట,నక్కపల్లి,యస్ రాయవరం,కోటఉరట్ల మండలాల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, అమలకంటి అబద్ధం ,పెద్దిరెడ్డి చిట్టిబాబు, జానకిశ్రీనుల ఆద్యర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. సభ్యత్వ నమోదును ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నేతలు, కార్యకర్తలు రికార్డు స్థాయిలో నిర్వహించాలని హోంమంత్రి వంగలపూడి అనిత పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



# ప్రశాంతంగా రెవెన్యూ సదస్సు

నక్కపల్లి, అక్టోబర్, 26, ప్రభాతవార్త

మండలంలోని గునుపూడి గ్రామంలో తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించిన గ్రామసభ శనివారం ప్రశాంతంగా జరిగింది. గ్రామం లో జరిగిన సర్వే వివరాలను సర్వేర్ సత్తిబాబు తెలియజేశారు. రెవెన్యూ సదస్సు వివరాలను ఇన్చార్జ్ ఆరై కన్నబాబు వివరించగా పలు సర్వేలకు పాసుబుక్కులకు సంబంధించి 36 దరఖాస్తులు స్వీకరించారు. వీఆర్వో రాంబాబు తదితరులు ఉన్నారు.

# శ్రీ రుద్ర కోటేశ్వర స్వామి వారి ఆలయంలో దుండగులు దుశ్చర్య

## వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి విగ్రహం ధ్వంసం



వి.ఆర్.పురం, అక్టోబర్, 26, ప్రభాతవార్త

మండలంలోని వడ్డిగూడెం గ్రామంలోగల చరిత్రాత్మక శ్రీ రుద్ర కోటేశ్వర స్వామి వారి ఆలయంలో దుండగులు దుచ్చర్యకు పాల్పడ్డారు. ఆలయం ప్రాంగణంలో ప్రతిష్టించిన శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి రాతి విగ్రహాన్ని శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. దుండగులు పగల గొట్టిన విగ్రహం ముక్కను సైతం అక్కడి నుండి తీసుకొని వెళ్ళారు. శనివారం ఉదయం ఆలయానికి వెళ్ళిన ఆలయ అర్చకులు వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాన్ని ధ్వంసం చేసి ఉండటాన్ని గుర్తించారు. వెంటనే ఆలయ పాలక మండలి కమిటీ వారికి, దేవాదాయ ధర్మాదాయ ఇఒ కు సమాచారం అందించారు. జరిగిన ఘటన పై ఇఒ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ సంతోష్ కుమార్ పోలీస్ సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.స్వామివారి విగ్రహం ధ్వంసమైన సమాచారం తెలుసుకున్న భక్తులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు.

**చరిత్రాత్మక ఆలయాల్లో వరస ఘటనలు......**

శ్రీ రామగిరి శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ఈ ఏడాది జూన్ మాసంలో విగ్రహల చోరీ జరిగింది. ఆఘటనలో దుండగులు అశ్వము, గరుత్మంతుడు,నాగేంద్ర స్వామి పంచలోహ తొడుగులను అపహరించారు. ఆ ఘటన మరువక ముందే, తాజాగా మరో చరిత్రాత్మక ఆలయమైన ఒడ్డిగూడెం శ్రీ రుద్రకోటేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారి విగ్రహం ద్వసం కావటాన్ని భక్తులు జీర్ణించుకోలేకపోతున్నారు.

**సమరశత సేవ ఫౌండేషన్ కమిటి ఖండన.......**

వడ్డిగూడెం ఆలయంలో వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి విగ్రహం ధ్వంసమైన ఘటన పై సమరసత సేవ ఫౌండేషన్ కమిటి వారు తీవ్రంగా ఖండించారు. సమరసత సేవ ఫౌండేషన్ మండల కన్వినర్ సవలం.రాజేంద్రప్రసాద్, వడ్డిగూడెం గ్రామ కన్వినర్ ముత్యాల.సత్యనారాయణ, వి.ఆర్.పురం సహ కన్వినర్ పెట్టా.రాంబాబు, మండల ధర్మ ప్రచారక్ ముత్యాల.శ్రీ రామకృష్ణయ్య లు ఆలయాన్ని సందర్శించారు. పోలీసులు కేసును త్వరగా చేదించి, నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

**దేవాదాయ శాఖ పర్యవేక్షణ లేకపోవటమే ఆలయాలకు శాపం........**

మండలంలోని శ్రీరామగిరి శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి ఆలయం, వడ్డిగూడెం గ్రామంలోని శ్రీ రుద్ర కోటేశ్వర స్వామి వారి ఆలయాలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణ కురవడిందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ పని చేస్తున్న ఇఒ భద్రాచలంలో నివాసముంటు, నెలకు ఒకటి లేదా రెండు సార్లు వచ్చిపోతుంటారని భక్తులు అంటున్నారు. ఆలయ పాలక మండలి వారు అందుబాటులో ఉన్నప్పటికీ, అత్యంత కీలకమైన ఇఒ పర్యవేక్షణ లేకపోవటమే ఈ దుర్ఘటనలకు కారణమని భక్తులు ముక్త కంఠంతో ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఇఒ సాంబాబను ప్రభాతవార్త వివరణ కోరేందుకు ప్రయత్నించగా, ఆయన అందుబాటులో లేరు.



## ప్రజల హృదయాలను గెలుచుకున్నారు :టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సుధారాజు



**శృంగవరపుకోట, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహించి గ్రామ ప్రజల హృదయాలను గెలుచుకున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఏపీ టూరిజం డైరెక్టర్ ఇందుకూరి సుధారాజు తెలిపారు. బదిలీపై వెళ్లిన మూలబొడ్డవర గ్రామ కార్యదర్శి ఎం.బంగారునాయుడు, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ సి.హెచ్.వినోద్‌లకు శనివారం బొడ్డవర గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సుధారాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి సేవలందించడంలో బంగారునాయుడు, వినోద్‌లు సఫలీకృత మయ్యారని వారు అందరికీ ఆదర్శంగా నిలిచారని ఆమె కొనియాడారు. ఎంపిపి ఎస్.సోమేశ్వరరావు, మాట్లాడుతూ ఉద్యోగులు ఏప్రాంతానికి బదిలీపై వెళ్లినా సక్రమంగా విధులు నిర్వహించి గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు అధికారుల నుంచి మెప్పు పొందాలని ఆయన తెలిపారు. అనంతరం బంగారునాయుడు వినోద్‌లకు శాలువ కప్పి పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవాపురపు మీనా, ఉప సర్పంచ్ ఆడారి అప్పారావు, గ్రామ పెద్దలు ఐ.శ్రీనురాజు, డి.దేముడు, బి.మురళీరాజు, కేత వీరనన, డి.శ్రీరాములు కె.ప్రసాద్, కె.సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది పెద్దఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఒలింపియాడ్‌లో శ్రీ చైతన్య అధిపత్యం

**బొబ్బిలి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



శ్రీ చైతన్య విద్యార్థులు ఒలింపియాడ్ నాలెడ్జ్ టెస్టులో మొదటి లెవిల్ నుంచి రెండో లెవిల్‌కు 245 మంది విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఎజిఎంను రీజనల్ కో ఆర్డినేటర్ బాలరాజు విద్యార్థులను అభినందనలు తెలియజేశారు. ప్రిన్సిపాల్ మురళీధర్ వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, డీన్ దుర్గా ప్రసాద్, సి బ్యాచ్ ఇన్‌చార్జి ప్రసాద్ పాల్గొన్నారు.

## క్వీన్స్ ఎన్ఆర్ఐ హాస్పటల్లో ఆరోగ్యశ్రీ వైద్యసేవలు



**రామభద్రపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఉన్న క్వీన్స్ ఎన్ఆర్ఐ హాస్పిటల్‌కు ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ సేవలు మంజూరు చేయడం పట్ల బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన, చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షులు మజ్జి సిరిసహస్ర హర్షం వ్యక్తం చేశారు. శనివారం కామభద్రపురం మండల కేంద్రంలో గల క్వీన్స్ ఎన్ఆర్ఐ హాస్పిటల్‌లో నూతనం ప్రారంభం చేస్తున్న ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ వైద్య సేవలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. బొబ్బిలి చుట్టుపక్కల గల గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉన్న క్వీన్స్ ఎన్ఆర్ఐ హాస్పిటల్‌లో ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ వైద్య సేవలు అందించడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యవర్గం కార్యదర్శి చింతల రామకృష్ణ, టీడీపీ ఎంపిపి కరణం విజయబాస్కరరావు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మడత తిరుపతిరావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలు మెరుగు పరచాలి

**గరుగుబిల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త :**



ప్రతీ గ్రామానికి సంబందించిన ఆరోగ్య నివేదికలు ఎప్పటికప్పుడు పున: పరిశీలించి ప్రజల ఆరోగ్యం మెరుగుకై అవసరమైన చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా పొగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు సూచించారు. రావివలస పిహెచ్‌సి శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వస్తున్న రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసి సీజనల్ వ్యాధులు ఏ మేరకు నమోదు అవుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ప్రతీరోజూ నమోదవుతున్న ఓపి, ఐపి అదేవిధంగా పాముకాటు, కుక్కకాటుతో ఎవరైనా ఆసుపత్రికి వస్తున్నారా చికిత్స వివరాలు రికార్డుల్లో పరిశీలించారు. పిహెచ్‌సిలో ప్రతి విభాగాన్ని తనిఖీ చేసి వైద్య పరికరాల పనితీరు నిర్వహిస్తున్న పరీక్షలపై ఆరా తీశారు. పార్మసీలో మందుల లభ్యత, కాలపరిమితి వివరాలు, వ్యాక్సిన్ నిల్వలు వినియోగిస్తున్న తీరు, నిర్వహణ పరిశీలించి సంబందిత రికార్డులు తనిఖీ చేశారు. గర్భిణీ, బాలింతలు, శిశువులు, కిశోర బాలికల్లో హిమోగ్లోబిన్ శాతం వద్ధి చెందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కె.కార్తీక్, డిఎస్ఒ శంకర్, సూపర్‌వైజర్ ప్రకాష్, సన్యాసమ్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభల ద్వారా రైతు సమస్యలకు శాశ్వత పరిష్కారం

**గుర్ల, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



ప్రభుత్వ హయాంలో అపరిష్కృతంగా ఉన్న రైతు సమస్యలను గ్రామ సభల ద్వారా శాశ్వతంగా పరిష్కరించే విధంగా రైతుల వద్దకే అధికారులను తెప్పించే బృహత్తర కార్యక్రమం చేపట్టిన చంద్రబాబు నాయుడు తీసుకున్న చర్యలకు ఉత్తరాంధ్ర విద్యార్థి సేవ అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సుంకరి రమణమూర్తి అభినందనీయమన్నారు. మండలంలో పాలవలస గ్రామంలో శనివారం జరిగిన రెవెన్యూ గ్రామ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత ఐదు సంవత్సరాలుగా రైతుల సమస్యలపై దృష్టి పెట్టని గత ప్రభుత్వం తీరును ఎండగడుతూ, ప్రస్తుతం రైతు సంక్షేమం కోసం వ్యవసాయ అభివృద్ధి కోసం ఒక ప్రణాళిక బద్ధంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు రైతు పక్షపాతిగా కొనియాడారు. గ్రామ సభల ద్వారా రైతులకు ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ గ్రామ సభలు ఒక మంచి పరిణామమని పేర్కొంటూ ప్రతి రైతు సోదరుడు ఈ అవకావశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని రైతు సోదరులందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల హెచ్‌డిటి నారాయణమ్మ, మండల సర్వేయర్ శివ, పంచాయతీ సెక్రటరీ చిన్నారావు, గ్రామ రెవెన్యూ అధికారి చిరంజీవి, తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లూరు బాస్కరరావు, వల్లూరు పైడితల్లి, సంచాన అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహం భద్రపరిచే ఫ్రీజర్ కొనుగోలుకు జడ్పీటీసీ వేతనం విరాళం

**గరివిడి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



గరివిడి మండల జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు తనకు పది నెలలకు లభిచంప అరవై వేల రూపాయల గౌరవ వేతనాన్ని మృతదేహం భద్రపరిచే ఫ్రీజర్ కొనుగోలుకు విరాళం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. సహాయ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఉప్ప శ్రీనివాసరావు ఇతర సభ్యులు సమక్షంలో ఆ పైకాన్ని అందించారు. రెండు రోజుల క్రితం మహాప్రస్థానం వాహనాన్ని గరివిడి ప్రాంత వాసులకు అందుబాటులో ఉంచిన వాకాడ శ్రీనివాసరావు ఆయన సోదరుడు వాకాడ గోపి మృతదేహం భద్రపరిచే పరికరానికి తన గౌరవ వేతనానిన అరవై వేలు అందివ్వడం ముదావహం. ఫ్రీజర్ కొనుగోలుకి పైకం అందించే కార్యక్రమంలో ఎస్.ఎం.ఎన్ డైరెక్టర్ వాకాడ గోపి, సహాయ్ అధ్యక్షుడు ఉప్పు శ్రీను, కోశాధికారి బడిగంటి సీతారాం, ప్రతినిధులు శివుకు కాంతరావు, మహమ్మద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్య కూరగాయల ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయి

**పాచిపెంట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :**



ప్రకృతి సేద్య కూరగాయలు వినియోగించడం వల్ల ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని ఎంపిడివో జనార్ధన్ పాత్రో అన్నారు. మండలంలో తెల్లాడువలస గ్రామంలో 20 సెంట్లు ఏటీఎం మోడల్ పద్దతిలో ప్రకృతి సేద్య కూరగాయలు పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో పెరటి కూరగాయల తోటలు ఉండాలని రక్తహీనత నివారణకు ఉపయోగపడతాయని ఆయన అన్నారు. వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావుతో ఆయన కలిసి స్థానిక హై స్కూల్లో కూరగాయల విత్తనాలు నాటారు స్థిరమైన ఆదాయం వచ్చే విధంగా కాయగూరలు దుంప జాతి కూరలు తీగ జాతి కూరలు వేసుకోవాలని తక్కువ భూమిలో ఎక్కువ రకాలు వేసి సాంద్ర పద్దతిలో పండించినప్పుడు ఎక్కువ దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారి తెలిపారు. ఆరోగ్యవంతమైన పంటలకు ఏటీఎం మోడల్ ఎంతగానో ఉపకరిస్తుందని ప్రతి రోజు సంవత్సరాంతరం ఆదాయం వస్తుందని ఈ పద్దతి అచరించగలిగితే రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బందని సంప్రదించాలని ప్రకృతి సేద్య శ్రీరాములునాయుడు అన్నారు. సిఆర్పీలు కర్రి శ్రీనివాసరావు, ఐసిఆర్‌పి సుమలత పాల్గొన్నారు.

## పదోతరగతి విద్యార్థులకు గణిత మెటీరియల్ పంపిణీ

**తెర్లాం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ మ్యాథ్స్ ఫోరం వారు తయారు చేసిన మెటీరియల్ పదోతరగతి విద్యార్థులకు జిల్లా ఉప విద్యాశాఖాధికారి కె.మోహనరావు చేతుల మీదుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందబలగ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మెటీరియల్ మంచి ఫలితాలు సాధనకు చక్కగా ఉపయోగపడుతుందని బి.సి గ్రేడ్ విద్యార్థులకు మరింత ఉపయుక్తంగా ఉంటుందన్నారు. మండల విద్యాశాఖాధికారి జె.త్రినాధరావు మాట్లాడుతూ గత సంవత్సరం మండలంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి ఫలితాలలో నందబలగ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు సీతారాం, గణిత ఫోరం సభ్యుడు టి.ఈశ్వరరావు, గణిత ఉపాధ్యాయుడు గంట సత్యనారాయణ, వి.కృష్ణమూర్తి, బి.వేణు, రామకృష్ణ, తిరుపతిరావు, పి.సాంబశివరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రాణదాతలు కావాలి

**చీపురుపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**




స్వచ్ఛంద రక్తదానం చేసి ప్రతి ఒక్కరూ ప్రాణదాతలు కావాలని చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండ్ డాక్టర్ సుదీర్ అన్నారు. శనివారం నాడు చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో సుమారు 20 మంది యువకులు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వారిని ఉద్దేశిస్తూ ఆసుపరతి సూపరింటెండెంట్ డాక్టర్ సుదీర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం వల్ల ఇతరులకు ప్రాణదానం చేయగలరనానరు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బి.వి గోవిందరాజులు, డాక్టర్ ఎంపిపి నాయక్, డాక్టర్ తిరుపతిరావు, డాక్టర్ ఎం.వి సత్యనారాయణ, స్థానిక ప్రభుత్వాసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నగదు చెల్లింపులు ఉపాధి హామీ బ్యాంకు అకౌంట్ ద్వారా ఇవ్వాలని వినతి



**బలిజిపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :**

ఇటీవల ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన పులకు గ్రామ పంచాయతీ ద్వారానే పనులు చేపట్టి వాటి బిల్లులు, నగదు చెల్లింపులు కూడా గ్రామ పంచాయతీ ఉపాధి హామీ బ్యాంకు అకౌంట్ ద్వారా ఇవ్వాలని ఎంపిపి గుడివాడ నాగమణి, జడ్పీటీసీ అలజంగి రవికుమార్‌లు ఎంపిడిఒ విజయలక్ష్మికి వినతి పత్రాన్ని అందించారు. అదేవిధంగా కాంట్రాక్టర్లకు దోచిపెట్టడం సరైన పద్దతి కాదన్నారు. వెండర్ పేరుతో బిల్లులు చెల్లించేటప్పుడు సదరు వ్యక్తి సంబందిత మెటీరియల్ వ్యాపారంలో ఉన్నాడో లేదో పరిశీలించుకోవాల్సిన బాద్యత మీదేనన్నారు. గ్రామ పంచాయతీ తీర్మానించిన వెండర్‌ను ఎంపిక చేయలేనిచో న్యాయపరమైన ఇబ్బందులను ఎదుర్కొవాల్సి ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రకమంలో సర్పంచ్‌లు కూడా పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు టార్గెట్ యాభై వేలు : మంత్రి

**సాలూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త :**



సీఎం చంద్రబాబు ఆదేశాల ప్రకారం ఈ నెల 26వ నుంచి టీడీపీ నాయకులు కార్యకర్తలు సభ్యత్వ నమోదు ప్రారంభిస్తున్నామని నియోజకవర్గంలో నెల రోజుల పాటు అందరూ కృషి చేసి యాభై వేలు సభ్యత్వ నమోదు లక్ష్యం పూర్తి చేయాలని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యురాలు, మంత్రి సంధ్యారాణి దిశా నిర్దేశం చేశారు. శనివారం ఉదయం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద సంధ్యారాణి టీడీపీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ ఏ ముహూర్తన పార్టీ స్థాపించారో టీడీపీ పసుపు జెండా పేదలకు అండగా ఉంటుందన్నారు. అంతేకాకుండా గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో లేనప్పుడే 60 లక్షలు పార్టీ సభ్యత్వ నమోదు చేసిన పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క తెలుగుదేశంపార్టీ అని గర్వంగా చెప్పగలమన్నారు. అలాగే టీడీపీ పోలిట్ నెంబర్‌గా పార్టీ జీవితకాలం సభ్యత్వం తీసుకుంటానని స్పష్టం చేశారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్, చిట్టి, పరమేషు, యుగంధర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వందరూపాయల సభ్యత్వంతో ఐదు లక్షల బీమా

**దత్తిరాజేరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త :**



వంద రూపాయలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే అయిదు లక్షలు బీమా పొందవచ్చని తెలుగుదేశంపార్టీ ప్రదాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు అన్నారు. మండలంలోని వియరాంపురం, షికారుగంజి, రామచంద్రపురం గ్రామంలో శనివారం పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రూపాయలు సాధారణ సభ్యత్వం పొందడం వల్ల ఐదు లక్షల బీమాతో పాటు పది వేలు రూపాయలు మట్టి ఖర్చులకి ఇస్తారన్నారు. కష్టకాలంలో కుటుంబానిక ఆసరాగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి శ్రీనివాస్ ధ్యేయమన్నారు. అందుకోసం ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ సభ్యత్వం తీసుకోవాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో జగన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో జిల్లాను అభివృద్ధి చేద్దాం : మంత్రి

**పార్వతీపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**




సమిష్టి కృషితో జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ళాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి జిల్లా అధికారులతో అన్నారు. జిల్లా నుంచి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకుంటున్న జిల్లా యంత్రాంగానికి అధికారులకు ఆమె అభినందనలు తెలిపారు. శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ జిల్లా ప్రగతిని, చేపట్టబోయే కార్యక్రమాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. అనంతరం వాఖలవారీగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, సాగునీరు వంటి పలు అంశాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు చెప్పారు. జిల్లా కేంద్రంలో మల్టీ హాస్పటల్ కోరడం జరిగిందని త్వరలో మంజూరు కాగలదని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రతీ గ్రామంలో తాగునీటిని అందించాలని అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిచంఆరు. ఇప్పటికే 85శాతం పూర్తిగాను, ఐదు శాతం పాక్షికంగాను గ్రామాల్లో తాగునీటిని అందిస్తున్నారని మిగిలిన పదిశాతం రానున్న 30 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. డ్రోన్ సహాయంతో రహదారులు ఆసుపత్రులు బారీ వర్షాల సమయంలో జరిగిన నష్టాలను గుర్తించి, వాటికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను కోరారు. ఈ సమావేశంలో కురుపాం ఎమె ్మల్యే తోయక జగదీశ్వరి, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీ వాస్తవ, జిల్లా రవెన్యూ అధికారి జి.కేశవనాయుడు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు

**విజయనగరం (డెంకాడ)', అక్టోబరు 26 ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీని దేశంలోనే అతి పెద్ద ప్రాంతీయ పార్టీగా తయారుచేసేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ఆయన నెల్లిమర్ల నియోజక వర్గ పరిధిలోని డెంకాడ మండలం పినతాడివాడలో శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో బంగార్రాజు మాట్లాడారు. దేశంలోనే ప్రాంతీయ పార్టీలో అత్యంత ప్రతిష్ట కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరేందుకు యువత ఉవ్విళ్లూరుతున్నదని అన్నారు. సభ్యత్వ నమోదులో యువతపై దృష్టి సారించాలని అన్నారు. తాజాగా టిడిపి అధిష్టానం సభ్యత్వ ం తీసుకున్న వ్యక్తులకు కల్పించ 5 లక్షల భీమా సదుపాయం ఎంతో ప్రయోజన కరంగా ఉందని, ఈ విషయాన్ని ప్రజల్లోనికి తీసుకువెళ్లాల్సిన బాద్యత నాయకులు, కార్యకర్తలపై ఉందని అన్నారు. సభ్యత్వ నమోదులో నెల్లిమర్ల నియోజక వర్గాన్ని జిల్లాలో ముందంజలో ఉంచేందుకు ప్రతి నాయకుడు కష్టపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖరరావు, మహంతి చిన్నంనాయుడు, సువ్వాడ రవిశేఖర్,పతివాడ తమ్మినాయుడు, పల్లె భాస్కరరావు, పాణి రాజు,పతివాడ అప్పలనారాయణ, కడగల ఆనంద్‌కుమార్,మహంతి శంకరరావు, కర్రోతు సత్యనారాయణ,కర్రోతు రాజు, కాళ్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు అండగా ఉంటాను



**లక్కవరపుకోట, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు అన్ని విధాల అండగా ఉంటానని తెలుగుదేశ పార్టీ ర్రాష్ట కార్యనిర్వాహఖ కార్యదర్శి ఎస్‌కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి భర్త అయిన కోళ్ళ అప్పల రాంప్రసాద్ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. శనివారం ఎల్.కోటలో తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అలాగే పార్టీ శాశ్వత సభ్యత్వానికి లక్ష రూపాయలు చెల్లించి తీసుకున్నారు. తెలుగుదేశంపార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త వంద రూపాయలు చలెల్లించి సభ్యత్వాన్ని నమోదు చేసుకుంటే ఐదు లక్షల రూపాయల వరకు వారికి జీవిత బీమా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపిపి కొల్లి రమణమూర్తి, తెలుగుదేశం, పార్టీ ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా నియోజక వర్గ స్థాయి ఖోఖో పోటీలు

**గజపతినగరం, అక్టోబరు 26 ప్రభాతవార్త**



మండలంలోని మరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నియోజక వర్గ స్థాయి అండర్–14, అండర్–17 బాల, బాలికల ఖోఖో పోటీలు ఉత్సాహంగా, ఉల్లాసంగా జరిగాయి. నియోజక వర్గంలోని గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి , మెంటాడ, గంట్యాడ మండలాలకు చెందిన అండర్–14, అండర్=17 బాలుర, బాలికల జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. ఈ జట్ల మద్య జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రదర్శన చూపిన క్రీడాకారులు నియోజక వర్గ స్థాయి జట్లను ఎంపిక చేశారు. ఈ పోటీలను ప్రధానోపాధ్యాయురాలు నాగమణి ప్రారంభించారు. ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో వ్యాయామ ఉపాధ్యాయులు బైరెడ్డి శ్రీనివాసరావు, ప్రసన్నకుమార్, ఉత్తమ ప్రదర్శన చూపిన క్రీడాకారులను ఈజట్లకు ఎంపిక చేశారు. ఈ నెల 29న జరిగే జిల్లా స్థాయి పోటీల్లో ఈ జట్లు పాల్గొంటారని తెలిపారు

## మెప్మా బజార్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా మెప్మా పిడి శ్రీనివాసరావు



**నెల్లిమర్ల, అక్టోబరు 26 ప్రభాతవార్త :**

మెప్మా బజార్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మెప్మా ప్రోజెక్టు డైరెక్టర్ కె.శ్రీనివాసరావు అన్నారు.నెల్లిమర్ల నగర పంచాయితీ మెప్మా ఆధ్వర ్యంలో స్థానిక రామతీర్థం జంక్షన్‌లో శనివారం ఏర్పాటుచేసిన మెప్మా బజార్‌ను మెప్మా జిల్లా పి.డి శ్రీనివాసరావు, నగర పంచాయితీ కమీషనర్ కె.అప్పలరాజు తదితరులు సందరి ్శంచారు. వివిధ రకాల వస్తువులను అమ్మకానికి పెట్టిన మెప్మా మహిళలతో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా పి.డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థిక ంగా బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ ఆశయమని అన్నారు. మహిళలను ఆర్థిక భరోసా కల్పించేందుకే ప్రభుత్వం తక్కువ వడ్డీతో రుణాలను మంజూరు చేస్తున్నదని అన్నారు. ఈ రుణాల సొమ్మును మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మెప్మా బజార్‌ను నెల నెలా విస్తరింపజేయాలని, బజార్ లో వస్తువులు, ఉత్పత్తుల సంఖ్య పెరగాలని ఆయన సూచించారు.ఈ బజార్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ అప్పలరాజుతో పాటు సిఎంఎం దన్నాన గోవిందరావు, గేదెల రాము, అప్పలనాయుడు ,సిఓలు, ఆర్‌పిలు,మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా రెవెన్యూ అధికారిగా బాద్యతలు చేపట్టిన శ్రీనివాసమూర్తి

**విజయనగరం, అక్టోబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి :**



జిల్లా రెవెన్యూ అధికారిగా ఎస్.శ్రీనివాసమూర్తి శనివారం కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు పని చేసిన ఎస్.డి అనిత శనివారం బాద్యతల నుంచి రిలీవ్ అయ్యారు. శ్రీనివాస్‌మూర్తి గతంలో విజయనగరం ఆర్డీవోగా, విశాఖ జిల్లా రెవెన్యూ అధికారిగా, ఇటీవల కాలం వరకు సింహచలం దేవస్థానం కార్యనిర్వహణ అధికారిగా పని చేశారు. డిఆర్‌ఒగా బాద్యతలు చేపట్టిన శ్రీనివాసమూర్తి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, జాయింట్ కలెక్టర సేతు మాధవన్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇంతకముందు ఆయన శ్రీపైడితల్లి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

## నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో తెదేపా పార్టీ సభ్యత్వ నమోదు



**విజయనగరం, అక్టోబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి :**

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు విజయనగరం నియోజకవర్గం పార్టీ కార్యాలయం అశోక్‌బంగ్లాలో పండుగ వాతావరణంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ప్రారంభించారు. ముందుగా ఆమె సభ్యత్వం స్వీకరించారు. అనంతరం నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ గ్రామం నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు డివిజన్, గ్రామాల వారీగా ఏర్పాటు చేసిన టేబుల్స్ వద్ద సభ్యత్వాన్ని స్వీకరించారు.

## తెలుగుదేశంపార్టీ శాశ్వత సభ్యత్వ కార్యక్రమాన్ని తీసుకున్న మంత్రి

**విజయనగరం, అక్టోబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి**



గంట్యాడ మండలం జగ్గాపురం గ్రామంలో జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శాశ్వత సభ్యత్వాన్ని లక్ష రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకున్నట్లు ప్రకటించారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజల శాంతి భద్రతలే ముఖ్యం : సిఐ



**శృంగవరపుకోట, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

పోలీస్ వృత్తిలో ప్రజల శాంతి భద్రతలే ముఖ్యమని సిఐ వి.నారాయణమూర్తి తెలిపారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా గతంలో మావోయిస్టుల దాడిలో మండలం లోని కొట్టాం గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ చిట్టి పంతులు చిరంజీవి ప్రాణాలు కోల్పోయారు. ఈ సందర్భంగా ఆయనకు స్మరిస్తూ శనివారం సిఐ నారాయణమూర్తి కొట్టాం గ్రామంల ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటం వద్ద శ్రద్దాంజలి ఘటించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగ నిర్వహణ సమాజానికి చేస్తున్న సేవలు విద్యార్థులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ బాస్కరరావు, గంగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, Undersigned BATTA RAVI ( Old Name) S/o Late Kalidasu R/o Flat No.214, Block No.24, Vasanth Vihar, Near Railway Station, Vizianagaram - 535002, Andhra Pradesh changing my name from **BATTA RAVI** (Old Name) to **BATTA RAVI KUMAR** ( New Name) shall hence forth I am being called as BATTA RAVI KUMAR (New Name) S/o Late Kalidasu for all purposes.

# ఉచిత ఇసుక ముసుగులో అక్రమ రవాణా

## చోద్యం చూస్తున్న అధికారులు



**ఆముదాలవలస, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

ఆముదాలవలస మండలంలో అనుసరించి నాగావళి, వంశధార నదులు అనుసంధానం ఉండటం వల్ల ఇసుక అక్రమ వారులకు పంట పండింది. ఎటు చూసిన ఇసుక అక్రమ రవాణా రెండు నదులు అనుసంధానంగా ఉన్న గ్రామ ప్రజలు ఇసుకను అక్రమంగా తరలించుకుపోతున్నారు. ఈ ఇసుక అక్రమ రవాణా అరికట్టడానికి అధికారులకు నిర్దిష్టమైన ఆదేశాలు లేకపోవడంతో అధికారులు చేసేది లేక మౌనం వహిస్తున్నారు. నదుల్లో ఇసుకను ఉచితంగా గృహ అవసరాలకు తీసుకుని వెళ్లాలని ప్రభుత్వం ఆదేశ్శాలు ఉన్నప్పటికీ ఇసుక ఆక్రమణదారులు పగలు నదుల్లో ఇసుకను తరలించి నిర్దిష్ట ప్రదేశాల్లో ఉంచి సాయంత్రం 6 గంటలకు యధేచ్ఛగా తెల్లవారు వరకు ఇసుకను లారీల్లో తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఉచిత ఇసుక ప్రవేశపెట్టడంతో ఇసుక అక్రమణదారులు ఇసుకను లారీల ద్వారా అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఒక్కొక్క లారీ సుమారు రూ.20వేలు నుంచి 25వేలు వరకు ధర పలకడంతో ఇసుక అక్రమణదారులు బరితెగించి రాత్రి సమయంలో లారీల్లో ఇసుకను విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ తదితర ప్రాంతాలకు ఇసుకను తరలించుకుపోతున్నారు. ఇసుకను రాత్రి సమయంలో తరలించడానికి ఇరుపార్టీ వర్గీయులు పోటీలు పడి లారీల్లో ఇసుకను లోడింగ్ చేసి పంపిస్తున్నారు. మండలంలో ఎంత జరుగుతున్న అధికారులు తెలిసినప్పటికీ వారికి నిర్దిష్ట ఆదేశాలు లేకపోవడంతో ఏమి చేయలేక నిస్సహాయ స్థితిలో అధికారులు ఉన్నారు. ఉచిత ఇసుక ప్రభుత్వ ఉద్దేశం ప్రకారం ట్రాక్టర్ల ద్వారా నాటు బండ్ల ద్వారా తరలించాలని స్వచ్ఛమైన ఆదేశాలు ఉన్నాయి. లారీల్లో ఇసుక తరలించడానికి ఎటువంటి అనుమతులు లేనప్పటికీ ఇసుక అక్రమణదారులు వాల్టా చట్టం ఉల్లంఘించి లారీల్లో ఇసుక తరలించి ఇతర ప్రాంతాలకు పంపిస్తున్నారు. మండంలో రాత్రి సమయంలో ఉచిత ఇసుక ముసుగులో లారీల్లో రామచంద్రాపురం, చిట్టివలస, జగనన్న కాలనీ, అక్కివరం, దూసి, పాత నిమ్మతొర్లాడ, పాతూరు, మునగవలస, జొన్నవలస, రొట్టవలస, బుద్ధి విగ్రహం, తదితర ప్రాంతాల్లో నిరంతరంగా రాత్రి సమయంలో ఉచిత ముసుగులో లారీల్లో అక్రమ రవాణా జరుగుతుందని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఇక్కడ జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టాలని పరిసర ప్రాంత ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు చేద్దాం : మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు రమేష్

**కోటబొమ్మాళి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



మండలంలో రికార్డుస్థాయిలో సభ్యత్వ నమోదు చేద్దామని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బోయిన రమేష్ అన్నారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ భవనంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించి రూ.100 చెల్లించి తన సభ్యత్వ నమోదును రెన్యువల్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.100లు చెల్లించి టీడీపీ సభ్యత్వం తీసుకున్న వారికి గతంలో రూ.2లక్షలుగా ఉన్న ప్రమాదబీమాను రూ.5లక్షలకు పెంచారని, సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి చనిపోయిన రోజే అంత్యక్రియలకు రూ.10వేలు అందించనున్నదన్నారు. అలాగే కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తుందని ఈ నేపథ్యంలో సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకుని నేతలు, కార్యకర్తలు రికార్డుస్థాయిలో చేయాలని ఆయన కోరారు. పలువురు కార్యకర్తలకు సభ్యత్వ నమోదు చేశారు. ఆయనతో పాటు టీడీపీ పట్టణ అధ్యక్షుడు కోరాడ గోవిందరావు, లాడి దాలప్పన్న, కోరాడ చిన్న గోవింద పాల్గొన్నారు.

# సామ్‌సంగ్ హెల్త్ నుంచి మెడికేషన్స్ ప్రకటించిన సామ్‌సంగ్

**అరసవిల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

వినియోగదారులు తమ ఆరోగ్యాన్ని మరింత సమగ్రంగా నిర్వహించడంలో సహాయపడటానికి వీలుగా సామ్‌సంగ్ హెల్త్ యాప్ 2నకు మెడికేషన్స్ ట్రాకింగ్ ఫీచర్ 1ని జోడించినట్లు భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ ప్రకటించింది. ఈ ఫీచర్ వినియోగదారులకు వారికి సిఫార్సు చేయబడిన లేదా ఓవర్ది కౌంటర్ మందుల విధానాన్ని ట్రాక్ చేయడానికి వీలు కల్పించడమే కాకుండా ముఖ్యమైన వైద్య సమాచారం, చిట్కాలను కూడా అందిస్తోంది. రక్తపోటు, మధుమేహం, పిసిఓఎస్, పిసిఓడిస్ ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించి చికిత్సలో ఉన్న వారికి సాంసంగ్ మందులకు కట్టుబడి ఉండే స్థిరత్వాన్ని ట్రాక్ చేయడంలో ఈ ఫీచర్ సహాయపడుతుంది.

# పోగొట్టుకున్న 154 మొబైల్ ఫోన్లు బాధితలకు అందజేసిన జిల్లా ఎస్పీ

**శ్రీకాకుళం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



గత రెండు నెలల వ్యవధిలో జిల్లాలో పోగొట్టుకున్న 154 మొబైల్ ఫోన్లు జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి శనివారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎవరైతే వారి యొక్క ఫోన్లును పోగొట్టుకున్నారో వాళ్ళ సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్యుప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ ద్వారా వెబ్ సైట్లో ఫోన్‌ను తిరిగి పొందుటకు గాను, బ్లాకింగ్ రిక్వెస్ట్‌ను రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. ఇలా వచ్చిన ఫిర్యాదుల మేరకు గత రెండు నెలల వ్యవధిలో 154 ఫోన్లను రికవరీ చేయడం జరిగింది. వాటి యొక్క విలువ సుమారు మొత్తంగా 24 లక్షల రూపాయలు ఉంటుందని ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు మొత్తంగా 618 ఫోన్లు రికవరీ చేసి బాధితులకు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. మొబైల్స్ ఎవరికి వారు తప్పనిసరిగా ఫోన్లకు సెక్యూరిటీ లాక్ ఉపయోగించాలని, వ్యక్తిగత, విలువైన సమాచారాన్ని మొబైల్స్‌లో ఉంచకుండా జాగ్రత్త వహించాలని ఎస్పీ సూచించారు. అతి తక్కువ కాలంలోనే పోగొట్టుకున్న ఫోన్లు రికవరీ చేసి తమకు అందజేయడంతో బాధితులు సంతోషం వ్యక్తపరిచి జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. పోగొట్టుకున్న దూర ప్రాంతాల్లో ఉన్న ఫోన్లుతో పాటు అతి విలువైన మొబైల్ ఫోన్లు అతి తక్కువ కాలంలోనే చేధించడంలో ప్రతిభ కనబర్చిన సైబర్ సెల్ సీఐ టి.శ్రీను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలి

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**శ్రీకాకుళం/టెక్కలి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



ఆయా ప్రాంత ప్రజలు బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ అభివృద్ధి మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శనివారం టెక్కలిలో పోలీస్ స్టేషన్ దగ్గర ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సర్వీసులను పూజలు నిర్వహించి అనంతరం జెండా ఊపి ఏడు బస్సులను ఆయన ప్రారంభించారు. ఈ బస్సులు శ్రీకాకుళం-1, 2 మరియు టెక్కలి డిపోలకు చెందిన వివిధ రూట్లలో సర్వీసు అందిస్తాయన్నారు. టెక్కలి-శ్రీకాకుళం-అమలాపురం, టెక్కలి, విశాఖపట్నం-ఇచ్ఛాపురం, టెక్కలి-విశాఖపట్నం- ఇచ్ఛాపురం, శ్రీకాకుళం-విజయవాడ, శ్రీకాకుళం-విజయనగరం, శ్రీకాకుళం-బత్తిలి, శ్రీకాకుళం- విశాఖపట్నం రూట్లలో ప్రజలకు సర్వీసులు అందిస్తాయన్నారు. ఇందులో మూడు బస్సులు అదైవి, నాలుగు ప్రభుత్వం కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రజలు బస్సుల సర్వీసులను వినియోగించుకోవాలని తెలిపారు. మరిన్ని సర్వీసులు ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, ఆర్ఎం, శ్రీకాకుళం 1, 2 మరియు టెక్కలి డిపో మేనేజర్లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సభ్యత్వంతోనే కార్యకర్తలకు భరోసా

**ఆముదాలవలస, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో కార్యకర్తలకు భరోసా లభిస్తుందని స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి, మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. ఆముదాలవలస పట్టణంలో గల టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉంటేనే ధైర్యం, భరోసా లభిస్తుందన్నారు. కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి చూసే ఏకైక రాజకీయ పార్టీ దేశంలో తెలుగుదేశం పార్టీనని అన్నారు. 100 రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే 5లక్షల రూపాయల ప్రమాదబీమా, విద్య, వైద్యం, ఉపాధి సాయం అందిస్తుందని అన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం టీడీపీ ప్రవేశపెట్టిన సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని టీడీపీ నాయకులను సూచించారు. గ్రామాల్లో, వార్డుల్లో సభ్యత్వ నమోదు మరుగు చేపట్టి తెలుగుదేశం నియోజకవర్గంలో అత్యధికంగా నమోదు చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తమ్మినేని గీత, విద్యాసాగర్, కూన వెంకట రాజ్యలక్ష్మి, తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని అమర్నాథ్, మొదలవలస రమేష్, వైద్య ఢిల్లేశ్వరరావు, నూకరాజు, నాగళ్ళ మురళీధర్, కూన అంజనేయులు, ఎన్ని శ్రీదేవి, గొర్ల సూర్యం, జీడి ప్రసాద్, ఎంఎ అప్పలనాయుడు, తాండ్ర హరి, కార్యకర్తలు, రవికుమార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం పార్టీకి చెక్కు చెదరని ఆదరణ : ఎమ్మెల్యే అశోక్

**కవిటి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



దేశం పార్టీకి చెక్కు చెదరని ఆదరణ ఉందని ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. శనివారం మండలం రామయ్యపుట్టుగలోని స్వగృహంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ పందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి నాడు నేడు ఆదరణ తగ్గలేదని, క్రమశిక్షణకు మారుపేరు తెలుగుదేశం పార్టీ అని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదని అన్నారు. పార్టీ సభ్యత్వం పుచుకోవడానికి తమకు తాముగా ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బెందాళం రమేష్, పొందల కృష్ణారావు, నేతలు కొర్రాయి వాసుదేవు, మణించద్ర ప్రకాష్, బార్ల చిన్నబాబు, ఆరంగి మధు, వజ్జ రంగారావు, పుల్లట రాజుతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చొట్రాయిపురం ఎంపీపీ పాఠశాలలో వార్షిక తనిఖీ

**కంచిలి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



కంచిలి మండలం చొట్రాయిపురం ఎంపీపీ పాఠశాల వార్షిక తనిఖీ సందర్భంగా ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంకు మండల విద్యాశాఖాధికారులు సప్పటి శివరాంప్రసాద్, కుంబిసి చిట్టిబాబు హాజరై విద్యార్థుల యొక్క విద్యాసామర్థ్యాలు, ప్రతిభా పాటవాలు మరియు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ, విద్యార్థుల వర్క్‌బుక్ కరెక్షన్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. 2వ తరగతి విద్యార్థిని దుబ్బ తిరుమలకు చతుర్విద ప్రక్రియలో 45,76,845ను 18చే భాగించే లెక్క ఎంఈఓ ఇవ్వగా ఆ విద్యార్థి చేసిన విధానం చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సప్పటి శివరాంప్రసాద్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు ఇంకా రుచికరంగా ఉండాలని సూచించారు. ప్రతి తరగతిలోని ప్రతి విద్యార్థి తెలుగులో చదవడం, రాయడం, గణితంలో చతుర్విద ప్రక్రియలు పైన పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మద్దు తిరుపతిరావు, చల్ల లింగమూర్తి మాస్టర్, సిఆర్‌పిలు యారడి దీనబందు, జగన్నాధరావు, శేఖర్ పాల్గొని రికార్డులు తనిఖీ చేశారు.

# కంచిలి ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

**కంచిలి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

కంచిలి ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పాఠశాల హెచ్ఎం కామరాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో 2023-24 విద్యా సంవత్సరంలో కంచిలి పాఠశాల నుంచి నవోదయకు ఎంపిక కాబడిన నర్తు రామ్ రన్వీర్, కంబాల మహేష్‌రెడ్డి ఇంటివెనుక కౌశిక్‌లను వక్తలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నవోదయ సాధించిన ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు చొప్పున మొత్తం 15వేల రూపాయలు కంచిలి పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు షావుకారి సోమేశ్వరరావు విద్యార్థులకు అందించారు. అలాగే కొత్తపుట్టుగ గ్రామానికి చెందిన ఎనలాగ్ డిజైన్ ఇంజనీర్ నర్తు రాము 5వేల రూపాయలు విలువ చేసే నవోదయ మెటీరియల్ ప్రస్తుతం చదువుతున్న 5వ తరగతి విద్యార్థులకు అందించారు. అనంతరం నవోదయకు శిక్షణ ఇచ్చిన నల్లాన రవిని తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఎంఈఓలు శివరాంప్రసాద్, చిట్టిబాబు, కంచిలి స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ సీతారామనాయుడు, పాఠశాల కమిటీ చైర్మన్ రమా, భీష్మ జగదీష్ పట్నాయక్, బంగారు కురయ్య, ఉపాధ్యాయులు మునకాల కృష్ణమూర్తి, సర్పంచ్ ప్రతినిధి లండ లోకనాథం, ఉపాధ్యాయులు భగవతిరావు, శంకరరావు, ఢిల్లీరావు, బసంతి, నాగరత్నం, సంతోష్‌పండా పాల్గొన్నారు.

# టీడీపీ పార్టీ సభ్యత్వం ఆత్మ గౌరవాన్ని పెంపొందిస్తోంది

**వీరఘట్టం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం ఆత్మ గౌరవాన్ని పెంపొందించి, ఆత్మ విశ్వాసానికి నాందిగా నిలుస్తుందని పాలకొండ టీడీపీ ఇన్‌చార్జ్ పడాల భూదేవి అన్నారు. శనివారం మండల కేంద్రం వీరఘట్టంలోని 11, 15 వార్డుల పరిధిలో నియోజకవర్గంలో మొదటిసారిగా టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూసుకుపోతున్నారని అన్నారు. తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని వివరించారు. గతంలో రెండు లక్షలు రూపాయలు ఉన్న బీమా ప్రస్తుతం 5 లక్షలకు పెంచారని వివరించారు. పార్టీ సభ్యత్వం ద్వారా ఆర్థిక భరోసాకు, భవిష్యత్ భరోసా నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా ఎన్నో ఆర్థిక, విద్యా ఆరోగ్య భరోసా కార్యక్రమాలు అమలు చేస్తున్నారని ఆమె తెలిపారు. పార్టీ సభ్యత్వం కార్యక్రమంలో అన్ని వర్గాల వారు సభ్యత్వం తీసుకుని టీడీపీ మరింత బలోపేతం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు పోరెడ్డి వెంకటనాయుడు, జంపు శేఖర్, శిర్లాపు సుదర్శనరావు, సాసుబిల్లి బుజ్జి, పక్కి రవి, చుక్కా శ్రీను, జీవరత్నం, అప్పలరాజు, బూర్లె కృష్ణ, పిన్నింటి వెంకటరమణ, ముఖలింగం, సాయి వెంకి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమమే తెదేపా ధ్యేయం : ఎమ్మెల్యే కొండ్రు

**రేగిడి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



మాజీ మంత్రి, రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ రాజాం తెదేపా కార్యాలయం వద్ద పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే తన సభ్యత్వ నమోదును రెన్యువల్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజాం నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వాలను తెదేపా నేతలు అత్యధికంగా చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. వంద రూపాయల సభ్యత్వంతో ఐదు లక్షల ప్రమాదబీమా దేశంలో ఎక్కడా లేదన్నారు. సహజ మరణం పొందితే పదివేలు అన్నారు. వారి కుటుంబ సభ్యుల కోసం విద్య, వైద్యం, ఉపాధి కోసం తెదేపా సాయం అందిస్తుందన్నారు. రాజాం పురపాలక సంఘం కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మెప్మా బజార్‌ను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. మెప్మా బజార్‌లో వస్త్ర, కథ ఆభరణ్, ఆహా కేటగిరీలలో ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నంది సూర్య ప్రకాశరావు, సుమల వెంకట మన్మధరావు, గురవాన నారాయణరావు, పిన్నింటి మోహనరావు, గట్టి భాను, టంకాల కన్నంనాయుడు, సాశపు రమేష్‌కుమార్, వంగా వెంకటరావు, దూబ ధర్మారావు, లచ్చుభుక్త కృష్ణమూర్తి, కర్నేన మహేష్, ముగడ శ్రీనివాసరావు, హరి, మరిపి జగన్మోహన్ తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మున్సిపల్ కమిషనర్ సిబ్బంది తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# భక్తి ద్వారానే గ్రామాల్లో ప్రశాంతత

**కోటబొమ్మాళి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



గ్రామాల్లో ప్రజలు భక్తిభావం అలవర్చుకున్న నాడే గ్రామాల్లో ప్రశాంత వాతావరణంతో పాటు బంధుత్వ భావాలు పెరుగుతాయని మాజీ పీఏసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ అన్నారు. ఆయన శనివారం మండలం చిట్టేవలస గ్రామంలో జరుగుతున్న శ్రీసత్యసాయిబాబా ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొని సత్యసాయి బాబాకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కాసేపు ముచ్చటించారు. ఆయనతో పాటు పలువురు టీడీపీ శ్రేణులు ఉన్నారు.

# జగన్మోహన్‌రెడ్డికి జైలుకు పంపేందుకే షర్మిళ ఆస్తి డ్రామా : టెక్కలి నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జ్ పేరాడ

**కోటబొమ్మాళి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని జైలుకు పంపించి టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు రాష్ట్రంలో ఎదురు లేకుండా చేయడానికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సూచనల మేరకే షర్మిళ ఆస్తి డ్రామా ఆడుతున్నారని టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పేరాడ తిలక్ అన్నారు. ఆయన శనివారం మండలం జర్జంగి గ్రామంలో పార్టీ సీనియర్ నాయకుడు అన్నెపు రామారావు స్వగృహంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన వ్యక్తులతో, పార్టీలతో షర్మిళ స్నేహం చేసి సొంత అన్నకే జైలుకు పంపించాలని చూస్తుందని ఈడీ కేసులో అటాస్‌మెంట్ ఉన్న ఆస్తులను వాటా కింద రాయమంటున్నారని, ఇప్పుడు ఆ ఆస్తిని రాసిస్తే బెయిల్ రద్దు అయ్యేపరిస్థితి ఉందని షర్మిళకు తెలిసి కూడా పదేళ్లు గుర్తుకు రాని ఆస్తి ఇప్పుడు అడగటం చూస్తే ప్రతి ఒక్కరికి అర్థమవుతుందన్నారు. ఎవరి ఇంటిలో కుటుంబ గొడవలు లేవు, ఆస్తి పంపకానికి, రాజకీయానికి సంబంధం ఏమిటి? దీనికి టీడీపీ మంత్రులు రాజకీయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోవడంతో ప్రజలు దృష్టి వీరిపై పడకుండా వాటిని మళ్లించేందుకే షర్మిళకు తెరపైకి తెచ్చి ఆస్తిడ్రామా ఆడుతున్నారని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో స్థానిక ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, పార్టీ సీనియర్ నాయకుడు పేడాడ వెంకటరావు, తదితరులు ఉన్నారు.

శ్రీకాకుళం వార్త



# పది కిలోల గంజాయితో బెంగాలీ యువకుడు అరెస్ట్

**ఇచ్ఛాపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



స్థానిక రైల్వేస్టేషన్ వద్ద పది కిలోల గంజాయితో వెస్ట్ బెంగాల్‌కు చెందిన యువకుడిని అరెస్ట్ చేసినట్లు సీఐ ఎం.చిన్నంనాయుడు చెప్పారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వెస్ట్ బెంగాల్ ముసిదాబాద్ జిల్లా ఫటాపూర్‌నకు చెందిన రెహన్‌ఆలీ (28) అనే యువకుడు ప్రశాంతి ట్రైన్‌లో బెంగుళూరు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా టౌన్ ఎస్సై చిన్నంనాయుడుకు వచ్చిన సమాచారం మేరకు అరెస్ట్ చేసి గంజాయి సీజ్ చేసినట్లు చెప్పారు. కేరళలో తిరూర్‌పట్నం వద్ద సెంట్రింగ్ పనులు చేసుకుంటూ అక్కడ రాఖి అనే వ్యక్తితో పరిచయమై ఒడిశా సరగడ నుంచి గంజాయిని తీసుకు వెళితే పది వేల రూపాయలు వస్తాయని చెప్పడంతో రాహుల్ అనే వ్యక్తి వద్ద 4వేల రూపాయలకు గంజాయి కొని కేరళ తీసుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా అరెస్ట్ చేసినట్లు చెప్పారు. విలేకర్ల సమావేశంలో టౌన్ ఎస్సై చిన్నంనాయుడు పాల్గొన్నారు.

# వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

**ఇచ్ఛాపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి అప్పన్నపేటకు చెందిన నీలాపు కీర్తి (30) అనే వివాహిత ఈ నెల 19 నుంచి కనిపించడం లేదంటూ భర్త నీలాపు హరిప్రసాద్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 2017లో వివాహం కాగా వీరికి ఒక పాప, బాబు ఉన్నట్లు చెప్పారు. ఉపాధి నిమిత్తం కోల్‌కత్తాలో ఎలక్ట్రికల్ పనులు చేసుకునేందుకు వలస వెళ్లినట్ల చెప్పారు. అత్తమామలతో కలిసి తన భార్య పిల్లలను అప్పన్నపేటలో నివాసం ఉంచినట్లు చెప్పారు. ఈ నెల 19న సురళ స్కూల్‌కు వెళ్తానని చెప్పి తర్వాత నుంచి ఫోన్ స్విచ్‌ఆఫ్ వస్తుందని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు టౌన్ ఎస్సై చిన్నంనాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# మండల సమావేశంలో వైకాపా సభ్యులు వాకౌట్



**ఆముదాలవలస, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల్లో వైకాపా సర్పంచ్‌లను, ఎంపీటీసీలను కూటమి ప్రభుత్వం విస్మరిస్తుందని తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణి ఆరోపించారు. శనివారం ఎంపీపీ తమ్మినేని శారదమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముందుగా ఏఓ మెట్ట మోహనరావు రైతులకు అందిస్తున్న పథకాలను గురించి చెబుతుండగా తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణి కల్పించుకుని మా గ్రామంలో ఒక్క రైతుకు కూడా ఎరువులు, విత్తనాలు అందించలేదని గత వైకాపా ప్రభుత్వంలో రైతులందరికీ ఆర్‌బికేల ద్వారా సరఫరా చేయడం జరిగిందని కనీసం ఎరువులు కూడా అందించలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఇప్పుడున్న ప్రభుత్వం ఉందని అన్నారు. అనంతరం సభ్యులు మాత్రమే మండల సమావేశంలో ఉండాలని మిగతా ఇతర నాయకులు ఎవరు సమావేశంలో ఉండరాదని, అసలు ఈ సమావేశానికి ఇతరులు ఎందుకు వచ్చారని, సభ్యులు కాని వారిని బయటకు పంపించాలని కోరారు. ఎంపీడీఓ రోణంకి వెంకటరావు స్పందించకపోవడంతో వెంటనే వైకాపా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సమావేశం నుంచి బయటకు వచ్చేసారు. ఒకానొక సందర్భంలో ఇరు పార్టీల వారు బాహిబాహి దిగడంతో సమావేశంలో ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణితో పాటు వైకాపా ఎంపీటీసీలు, సర్పంచ్‌లు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని చిరంజీవి నాగ్, ఎన్ని రామచంద్రరావు, తాండ్ర లక్ష్మి, మానుకొండ ధనలక్ష్మి, చల్లా సింహాచలం, సైలాడ దాసునాయుడు, మానుకొండ వెంకటరమణ, కూటికుప్పల ఉషారాణి, సన్యాసిరావు, సురేష్, జి.నీలారావు, తదితరులు పాల్గొన్నారు.

# తప్పెటగుళ్లు ప్రదర్శనే వారికి పంచప్రాణాలు

## -పెన్షన్లు కోసం ఎదురు చూస్తున్న అసలైన కడకెల్ల కళాకారులు



**వీరఘట్టం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

అక్కడ అందరూ కష్ట జీవులే.. రెక్కల కష్టంపై ఆధారపడినవారే. కానీ తప్పేట గుళ్లు కళా ప్రదర్శన ఉందంటే చాలు.. ఆరోజు వచ్చే కూలీ డబ్బులను సైతం వదులుకుని మరీ ముచ్చట పడి పరుగులు పెడుతుంటారు. అదేదో డబ్బుల కోసం అనుకుంటే పొరపాటే మరి. ఆ తప్పేటగుళ్లు ప్రదర్శనపై మక్కువే అలా వెళ్లేలా చేస్తుందని చెబుతుంటారు వారు. వారే మండలంలోని కడకెల్ల గ్రామంలోని యాదవ కులానికి చెందిన తప్పెటుగుళ్లు కళాకారులు. అసలైన కళాకారులుగా గుర్తింపు పొందినా నేటికీ వారికి పెన్షన్లు అందక వేయి కళ్లతో ఎదురు చూస్తున్న దయనీయ పరిస్థితి వారిది. ఈ గ్రామంలోని తప్పేటగుళ్లు కళాకారులు గత 40 సంవత్సరాల నుంచి తప్పెటగుళ్లు ప్రదర్శనలు ఇస్తున్నారు. రాష్ట్రం నలుమూలలా తమ ప్రదర్శనలతో ప్రేక్షకులను అకట్టుకుంటున్నారు. తాత తండ్రుల నుంచి వారసత్వంగా ఈ తప్పెటగుళ్లు కళను నేర్చుకుంటున్నామని చెబుతున్నారు. తమ ప్రదర్శనలతో ఈ బృందాలు ఎన్నో ప్రశంసలు, సన్మానాలు అందుకున్నాయి. వీరంతా యాదవ నిరుపేద కుటుంబాలకు చెందిన వారే. కళా ప్రదర్శన లేని రోజుల్లో పొలం పనులకు, గొర్రెల కాపలాకు వెళతారు. ప్రదర్శనలో వచ్చిన మొత్తం ఆ రోజు ఖర్చులకే సరిపోతుందని చెబుతున్నారు. అయినా ఈ ప్రదర్శన అంటే తమకు ఎంతో ప్రాణమని చెబుతున్నారు. ప్రభుత్వం తమలాంటి తప్పెట గుళ్లు కళాకారులకు పింఛన్లు అందజేసి ఆదుకోవాలని వీరు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ఇకపై ఇరుముడితో విమాన ప్రయాణం

## అయ్యప్ప భక్తుల కోసం నిబంధనలు సడలించిన పౌర విమానయాన శాఖ

## -సద్వినియోగం చేసుకోవాలని సూచించిన కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు




**శ్రీకాకుళం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

ఏటా ఎన్నో కఠిన నియమ నిష్టల మధ్య అయ్యప్ప దీక్షలు చేపట్టే లక్షలాది మంది భక్తులకు కేంద్ర పౌర విమానయాన శాఖ శుభవార్త తెలిపింది. ఎంతో పవిత్రంగా భావించే పవిత్ర ఇరుముడితో నేరుగా విమాన క్యాబిన్‌లోనే ప్రయాణం చేయవచ్చని వెల్లడించింది. భక్తుల వినతులను దృష్టిలో పెట్టుకుని నిబంధనలు సడలించామని కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు. దీనికి అనుగుణంగా బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ డీజీ ఉత్తర్వులు వెల్లడించినట్లు తెలిపారు. ఈ మేరకు స్థానిక క్యాంపు కార్యాలయం నుంచి ఆయన వీడియో సందేశం శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రతా కారణాల రీత్యా విమానాల్లోకి కొబ్బరికాయతో కూడిన ఇరుముడిని ఇన్నాళ్లు అనుమతించడం లేదన్నారు. దీంతో అంతా రైళ్లు, బస్సులు, ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు.

### మకరజ్యోతి వరకు అవకాశం.

మండ దీక్ష చేపట్టే అయ్యప్ప భక్తులకు ఇరుముడి ఎంతో ప్రత్యేకమైనది. అయితే భద్రతా కారణాల దృష్ట్యా ఇన్నాళ్లు లక్షలాది మంది భక్తులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. తాజా ఉత్తర్వులతో ఎయిర్‌పోర్ట్ సిబ్బంది స్కానింగ్ చేసిన తర్వాత ఇరుముడితో నేరుగా విమాన క్యాబిన్‌లోనే ప్రయాణం చేయవచ్చని తెలిపారు. వెంటనే అమలులోకి వచ్చే ఈ సౌలభ్యం మకరజ్యోతి దర్శనం ముగిసి జనవరి 20 వరకు భక్తులకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. అయ్యప్ప భక్తులంతా దీనిని గమనించి తనిఖీ సమయంలో సిబ్బందికి సహకరించాలని కోరారు.

# టెక్కలపాడు ఎత్తిపోతల పథకాన్ని పునః ప్రారంభించిన ఎమ్మెల్యే రమణమూర్తి



**జలుమూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

జలుమూరు మండలం, టెక్కలపాడు ఎత్తిపోతల పథకాన్ని పునః ప్రారంభించి గత కొద్ది రోజులు క్రితం ట్రాన్స్‌ఫార్మర్ దొంగలు ఎత్తుకెళ్లారని రైతులు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి దృష్టికి తెచ్చి దానికి స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు తెలియజేసి 6లక్షల 50వేల రూపాయలతో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించి ప్రారంభించడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతాంగాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా రైతులు సంతోషం వ్యక్తపరిచారు. అనంతరం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్రనాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు వెలమల చంద్రభూషణ్, బైరి భాస్కరరావు, సర్పంచ్‌లు, దుంగ స్వామిబాబు, బగ్గు గోవిందరావు, కింజరాపు సత్యం, గుండ మన్మధరావు, పిరియా వెంకటరావు, తాన్ని అసిరినాయుడు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

27-10pg10.qxdo/p[:27-10pg10.qxd 1/1/02 7:00 AM Page 1



# ఐదుగురు ప్లేయర్లకు షాక్



## షమీ నుండి దూబే వరకూ ఔట్

## ఆస్ట్రేలియా టూర్‌కు టీమిండియా ఖరారు

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా టూర్‌లు టీమిండియా ప్లేయర్ల పీకకు చుట్టుకుంది. ఈ టూర్‌లో పాల్గొనే టీమిండియాలో పలువురు స్టార్లకు సైతం స్థానం దక్కలేదు. ఈ విధంగా ఆస్ట్రేలియా సిరీస్, దక్షిణాఫ్రికాతో జరిగే టీ20 సిరీస్‌కు టూర్‌లో పాల్గొనే భారత్ జట్టులో 5 గురు ప్లేయర్లను తొలగించి, వారి స్థానంలో యువ ఆటగాళ్లకు అవకాశం కల్పిస్తూ భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రెండు జట్లలోనూ కొందరు కీలక ఆటగాళ్లకు అవకాశం ఇవ్వలేదు.

ప్రస్తుతం మహ్మద్ షమీ నుండి శివమ్ దూబే వరకూ ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాతో తలపడే జట్లలో స్థానం కల్పించకుండా పక్కనపెట్టింది. స్టార్ బౌలర్ మహ్మద్ షమీ ఆస్ట్రేలియా టూర్‌కు వస్తాడని అనుకున్నారు. అయితే టీమిండియా జట్టులో షమీ దూరమయ్యాడు. మోకాలి గాయంపై సెలక్టర్లు ఎలాంటి రిస్క్ తీసుకోలేదు. ఏడాది పాటు టీమిండియాకు దూరంగా ఉన్నాడు. ఆయన స్థానంలో ప్రసీద్ కృష్ణకు అవకాశం దక్కింది. అలాగే కుల్దీప్ యాదవ్ ఆస్ట్రేలియా పర్యటన కోసం టీమిండియా జట్టులో భాగం కాలేకపోయాడు. న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు.

న్యూజిలాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ ముగిసిన తర్వాత ఎడమకాలు పైభాగంలో సమస్య తలెత్తింది. ఇది దీర్ఘకాలికంగా కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో అతడిని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు సూచించడంతో ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక చేయడానికి కుల్దీప్ అందుబాటులో రాలేదు. ఇక దక్షిణాఫ్రికాతో జరిగే టీ20 సిరీస్‌కు తుఫాన్ ఆల్ రౌండర్ శివమ్ దూబే ఔటయ్యాడు. గాయం కారణంగా బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20 సిరీస్‌కు కూడా దూరమయ్యాడు. దూబే ఇంకా పూర్తి ఫిట్‌గా లేదు.

అలాగే యువ బ్యాట్స్‌మెన్ రియాన్ పరాగ్ కూడా దక్షిణాఫ్రికాతో జరిగనున్న టీ20 సిరీస్‌లో స్థానం దక్కలేదు. భుజం గాయం కారణంగా భారత్ క్రికెట్ బోర్డు అతడిని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు సిఫార్సు చేసింది. ఇక టీమిండియా ఫాస్ట్ బౌలర్ మయాంక్‌యాదవ్ కూడా గాయం కారణంగా సిరీస్ నుండి వైదొలగాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో మయాంక్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. కానీ గాయం కారణంగా ఈ అకాశాన్ని కోల్పోయాడు.

**ఆస్ట్రేలియా సిరీస్‌లో పాల్గొనే టీమిండియా**

రోహిత్‌శర్మ (కెప్టెన్), జస్ప్రిత్ బుమ్రా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, అభిమన్యు ఈశ్వరన్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), సర్ఫరాజ్ ఖాన్, ధృవ్ జురెల్ (వికెట్ కీపర్), ఆర్ అశ్విన్, ఆర్ జడేజా, మహ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్, ప్రసిద్ధ కృష్ణ, హార్షిత్ రాణా, నితీస్ కుమార్‌రెడ్డి, వాషింగ్టన్ సుందర్.

**దక్షిణాఫ్రికా టీ20కు భారత్ జట్టు**

సూర్య కుమార్‌యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), రింకూ సింగ్, తిలక్ వర్మ, జితేష్ శర్మ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రమణదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అర్షదీప్ షింగ్, విజయకుమార్ వైషాక్, అవేష్, యష్ దయాళ్.



# టీమిండియా ఘోర పరాజయం

## 113 పరుగుల తేడాతో ఓటమి

## టెస్ట్ సిరీస్ న్యూజిలాండ్ సొంతం

**న్యూఢిల్లీ:** స్వంతగడ్డ మీద టీమిండియాకు న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయం ఎదురైంది. పుణే వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టెస్టులో 113 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి పాలైంది. దీంతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0 తేడాతో భారత్ కోల్పోయి, న్యూజిలాండ్ సొంతం చేసుకుంది. 359 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా 245 పరుగులకే ఆలౌట్ అయింది. మరోసారి న్యూజిలాండ్ స్పిన్నర్లు టీమిండియా బ్యాటర్లకు చుక్కలు చూపించారు. ముఖ్యంగా మిచెల్ శాంట్నర్ రెండో ఇన్నింగ్స్‌లో కూడా 6 వికెట్లు పడగొట్టి టీమిండియా పతనాన్ని శాసించాడు అతడితో పాటు, అజాజ్ పటేల్ 2 వికెట్లు, ఫిలిఫ్స్ 1 వికెట్‌ను దక్కించుకున్నారు. భారత్ బ్యాటర్లలో యశస్వీ జైస్వాల్ 77 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిగిలిన బ్యాటర్లంతా దారుణంగా విఫమయ్యారు. అంతకు ముందుకు న్యూజిలాండ్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 232 పరుగలకు ఆటౌట్ అయింది. న్యూజిలాండ్ సెకండ్ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ టామ్ లాథమ్ 86 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో తొలి ఇన్నింగ్స్‌లో లభించిన 103 పరుగుల ఆధిక్యాన్ని జోడించి భారత్ ముందు 359 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ ఉంచింది ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించడంలో రోహిత్ శర్మ సేన చతికిలపడింది. కాగా ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో భారత్ బ్యాటర్లు దారుణ ప్రదర్శన కనపరిచారు. మొదటి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ స్పిన్నర్ల ధాటికి టీమిండియా కేవలం 156 పరుగులకే కుప్పకూలింఇ. తొలి ఇన్నింగ్స్‌లో శాంట్నర్ 7 వికెట్లతో సత్తా చాటాడు. ఓవరాల్‌గా పుణే టెస్టులో 13 వికెట్లు పడగొట్టిన శాంట్నర్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కాగా ఈ రెండో టెస్టు మ్యాచ్‌కు సంబంధించి న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 259 పరుగులు చేయగా, టీమిండియా 156 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 255 పరుగులు చేయగా, టీమిండియా 245 పరుగులు చేసింది. ఫలితంగా 113 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి పాలైంది. ఇక ఇరు జట్ల మధ్య మూడో టెస్టు నవంబరు 1వ తేదీ నుండి వాంఖడే సేడియం వేదికగా జరగనుంది.

## ఎమర్జింగ్ ఆసియా కప్‌లో.. ముగిసిన భారత్ ప్రయాణం

### అఫ్ఘాన్ చేతిలో 20 పరుగుల తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** ఎమర్జింగ్ ఆసియా కప్-2024లో భారత్ జట్టు ప్రయాణం ముగిసింది. అల్‌ఎమరత్ వేదికగా ఆఫ్ఘనిస్థాన్-ఎ తో జరిగిన రెండో సెమీ ఫైనల్లో 20 పరుగుల తేడాతో భార్-ఎ జట్టు ఓటమిని చవిచూసింది. 207 పరుగలు భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 186 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత్ బ్యాటర్లలో రమణ్‌దీప్ సింగ్ 64 పరుగులతో ఆఖరి వరకూ పోరాడినప్పటికీ జట్టును మాత్రం గెలిపించలేకపోయాడు. రమణ్‌దీప్, బదోని 31 పరుగులు చేయడం మినహా మిగిలినవారెవరూ చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేకపోయారు. ఆఫ్ఘనిస్థాన్ బౌలర్లలో ముజన్‌ఫర్ 2 వికెట్లు, రహమన్ 2 వికెట్లు దక్కించుకున్నారు. ఇక తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 206 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఆఫ్ఘనిస్థాన్ బ్యాటర్లలో సెదిఖుల్లా 52 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 83 పరుగులు, జుబైద్ 41 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 64 పరుగలు చేసి అద్భుతమైన హాఫ్ సెంచరీలతో చెలరేగారు. భారత్ బౌలర్లలో రసిఖ్‌దార్ సలామ్ 3 వికెట్లు పడగొట్టగా, అకిబ్ ఖాన్ ఒక వికెట్ సాధించాడు.

# పాకిస్థాన్‌కే టెస్ట్ సిరీస్



## 9 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ ఓటమి

**న్యూఢిల్లీ:** స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను పాకిస్థాన్ 2-1 తేడాతో కైవసం చేసుకుంది. రావల్పిండి వేదికగా జరిగిన నిర్ణయాత్మక మూడో టెస్టులో పాకిస్థాన్ 9 వికెట్ల తేడాతో పర్యాటక జట్టుపై ఘన విజయం సాధించింది. పాక్ గెలుపులో ఆ జట్టు స్పిన్నర్లు ప్రధాన పాత్ర పోషించారు. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ కోల్పోయిన 20 వికెట్లను పాక్ స్పిన్నర్లే పడగొట్టారు. పాక్ స్పిన్నర్లలో సాజిద్ ఖాన్ 10 వికెట్లు పడగొట్టగా, నౌమన్ అలీ 9 వికెట్లు, జహీద్ మెహీద్ మెహమూద్ 1 వికెట్ దక్కించుకున్నాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 267 పరుగులకు ఆలౌట్ అయింది. బెన్ డకెట్ 52 పరుగులు, జేమీ స్మిత్ 89 పరుగులతో అర్థ సెంచరీలు చేసి రాణించారు. అనంతరం బరిలోకి దిగిన పాకిస్తాన్ తొలి ఇన్నింగ్స్‌లో 344 పరుగులకు ఆలౌట్ అయింది. సౌద్ షకీల్‌సూపర్ సెంచరీతో 134 పరుగులు చేసి పాకిస్థాన్‌కు గౌరవప్రదమైన స్కోరు అందించాడు. ఆఖర్లో నౌమన్ అలీ 45 పరుగులు, సాజిత్ ఖాన్ 48 పరుగులతో నాటౌట్‌గా ఓ మోస్తరు ఇన్నింగ్స్‌లతో ఆకట్టుకున్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో రెహాన్ అహ్మద్ 4 వికెట్లు, షోయబ్ బషీర్ 3 వికెట్లు, అడ్కిన్సన్ 2 వికెట్లు, జాక్ లీచ్ 1 వికెట్ పడగొట్టారు. 77 పరుగులు వెనకబడి రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ నౌమన్ అలీ 6/42, సాజిద్ ఖాన్ 4/69 దెబ్బకు 112 పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో జో రూట్ 33 పరుగులు చేసి టాప్ స్కోర్‌గా నిలిచాడు. అనంతరం 36 పరుగుల నామమాత్రపు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్థాన్ 3.1 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది.


# టెన్నిస్ టోర్నీలో భారత్ ఓటమి

**న్యూఢిల్లీ:** స్విస్ ఇండోర్స్ ఓపెన్ అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి)-500 టెన్నిస్ టోర్నీలో భారత్‌కు నిరాశేఎదురైంది. ఈ టెన్నిస్ టోర్నీలో భారత్‌కు చెందిన యూకీ బాంబ్రీ-ఫ్రాన్స్‌కు చెందిన అల్బానో ఒలివెట్టి జోడీ కథముగిసింది. పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో కూకీ బాంబ్రీ-ఒలివెట్టి ద్వయం 6-4, 5-7, 6-10తో బ్రిన్‌కు చెందిన జేమీ ముర్రే-ఆస్ట్రేలియాకు చెందిన జాన్ పీర్స్ జంట చేతిలో పోరాడి ఓటమిపాలైంది. యూకీ-ఒలివెట్టి జోడీకి 19,765 యూరోల (భారత్ కరెన్సీలో 18 లక్షల రూపాయలు) ప్రైజ్‌మనీతో పాటు, 90 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. తొలి రౌండ్‌లో మొత్తం 7 గ్రాండ్ స్లామ్ డబుల్స్ టైటిల్స్ నెగ్గిన నెదర్లాండ్స్‌కు చెందిన జీన్ జూలియన్ రోజర్-బ్రిటన్‌కు చెందిన జో సాలిస్‌బరీ జంటను బోల్తా కొట్టించిన యూకీ-ఒలివెట్టి ద్వయం క్వార్టర్ ఫైనల్లో మరో సంచలనం సృషించే అవకాశాన్ని చేజార్చుకుంది. 93 నిముషాల పాటు జరిగిన క్వార్టర్ ఫైనల్లో యూకీ-ఒలివెలివెట్టి 14 ఎస్‌లు సంధించి, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేశారు. రెండు జోడీలు తమ సర్వీస్‌లను ఒక్కోసారి కోల్పోయాయి. నిర్ణయాక సూపర్ ట్రైబ్రేక్‌లో మాత్రం అపార అనుభవజ్ఞులైన జేమీ ముర్ర-జాన్ ముర్రే పీర్స్ పైచేయి సాధించి విజయాన్ని ఖరారు చేసుకున్నారు. డబుల్స్‌లో ప్రపంచ మాజీ నంబర్ వన్ అయిన 38 ఏళ్ల జెమీ ముర్రే మొత్తం 32 టైటిల్స్ సాధించాడు.

# వాణిజ్యం

# క్రిప్టోలతో ఆర్థిక స్థిరత్వానికి గండం: శక్తికాంత దాస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** క్రిప్టో కరెన్సీపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ ఆందోళన వ్యక్తం చేశారు. క్రిప్టోలతో ఆర్థిక స్థిరత్వానికి పెను ముప్పు ఉందన్నారు. 'పీటర్సన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ ఎకనామిక్స్' థింక్ ట్యాంక్‌కు హాజరైన ఆయన క్రిప్టోల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. క్రిప్టోలతో ద్రవ్య లభ్యత, ఆర్థిక స్థిరత్వానికి భారీ ప్రమాదం పొంచిఉందని దాస్ అన్నారు. దీని కారణంగా ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య సరఫరాపై కేంద్ర బ్యాంకు నియంత్రణ కోల్పోయే అవకాశం ఉందన్నారు. క్రిప్టోలు ఆర్థిక వ్యవస్థపై ఆధిపత్యాన్ని చెలాయించకూడదని తాను అభిప్రాయ పడుతున్నట్లు చెప్పారు. అందుకే క్రిప్టోను ప్రమాదకరంగా భావిస్తున్నట్లు ఆయన వివరించారు.



క్రిప్టోతో కలిగే భారీ నష్టాలను దృష్టిలో ఉంచుకొని ఈ సమస్యపై అంతర్జాతీయ అవగాహన ఉండాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులకు ఇది ప్రధాన ఆందోళన అని దాస్ తెలిపారు. క్రిప్టో కరెన్సీల గురించి ప్రశ్నల్ని లేవనెత్తిన మొదటి దేశం భారత్ అని దాస్ పేర్కొన్నారు. భారత్ అధ్యక్షతన జరిగిన జి20 శిఖరాగ్ర సదస్సులో క్రిప్టోపై ఎలా వ్యవహరించాలనే అంశంపై అంతర్జాతీయ అవగాహనను పెంపొందించేందుకు ఒప్పందం జరిగిందని గుర్తుకు తెచ్చారు. క్రిప్టోపై ఆందోళన వ్యక్తం చేసిన మొదటి సెంట్రల్ బ్యాంకుల్లో తమ బ్యాంకు కూడా ఒకటన్నారు. ఆర్థిక వ్యవస్థలో క్రిప్టో ఆధిపత్యం చెలాయిస్తే సెంట్రల్ బ్యాంకు ద్రవ్య వ్యవస్థపై నియంత్రణ కోల్పోతుంది. ఇది ద్రవ్య వ్యవస్థలో అస్థిరతకు దారితీస్తుంది. అంతేకాకుండా ఆర్థిక రంగంపై ప్రభావం చూపుతుంది అని ఆయన అన్నారు. అందుకే ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.

# మూరత్ ట్రేడింగ్ టాప్ స్టాక్స్ ఇవే



**ముంబై, అక్టోబరు 26:** దీపావళి పండుగ రాబోతోంది. ఈ రోజున భారతీయులు ఏదైనా కొంటే ముఖ్యంగా బంగారం కొనుగోలు చేస్తే మంచి జరుగుతుందని భావిస్తుంటారు. సాధారణంగా దీపావళి పండుగ నాడు ఏదైనా పని ప్రారంభిస్తే, విజయం వరిస్తుందని భారతీయులు నమ్ముతుంటారు. ఈ క్రమంలోనే స్టాక్ మార్కెట్లో ఆ రోజు ట్రేడింగ్ చేస్తే వచ్చే దీపావళి వరకు లాభాల పంట పడుతుందని విశ్వసిస్తుంటారు. అందుకే దీపావళి పండుగను పురస్కరించుకొని స్టాక్ ఎక్ఛేంజీలు, మూరత్ ట్రేడింగ్ నిర్వహిస్తుంటాయి. ఇది ప్రత్యేక సెషన్ అని చెప్పొచ్చు. ఈ దీపావళి పండుగకు నవంబరు ఒకటో తేదీన మూరత్ ట్రేడింగ్ నిర్వహిస్తామని నేషనల్ స్టాక్ ఎక్ఛేంజీ వెల్లడించింది. ఈ మూరత్ ట్రేడింగ్ సాయంత్రం గంట పాటు జరుగుతుంది. సాధారణంగా మూరత్ ట్రేడింగ్ గంట సేపే ఉన్నప్పటికీ, ఇక్కడ ఫ్లక్చ్యువేషన్స్ తీవ్రంగా ఉంటాయి. లాభనష్టాల మధ్య సూచీలు ఊగిసలాడుతుంటాయి. ఎక్కువగా మూరత్ ట్రేడింగ్‌లో చాలా వరకు కొనుగోళ్లు జరుగుతాయి. కాబట్టి ఎక్కువగా లాభాలే వస్తుంటాయి. ప్రస్తుతం పశ్చిమాసియా దేశాల్లో రాజకీయ, భౌగోళిక ఉద్రిక్తతల నేపథ్యంలో మార్కెట్ ఎలా కదలాడుతోందో చూడాలి. ఇక్కడ గంట సేపు ట్రేడింగ్ ఉన్నా, ఇంట్రాడే 15 నిమిషాల ముందే ముగుస్తుంది. సాయంత్రం 6 గంటలకు సెషన్ ప్రారంభమై 7 గంటల వరకు జరుగుతుంది. ఓపెనింగ్ సెషన్ 5.45-6 మధ్య నిర్వహిస్తారు. కల్యాణ్ జ్యుయెలర్స్ లిమిటెడ్: బై ప్రైస్ రూ.676, టార్గెట్ ప్రైస్ రూ.846 అంటే ఇక్కడి ధరతో పోలిస్తే యేడాదిలో దాదాపు 25 శాతం లాభాలిస్తుందని అంచనా వేసింది. సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ బై ప్రైస్ రూ.1461, టార్గెట్ ధర రూ.1845 అంటే ప్రస్తుత ధర కంటే దాదాపు 26శాతం పెరుగుతుందని పేర్కొంది. జెఎస్‌డబ్ల్యూ ఎనర్జీ లిమిటెడ్ బై ప్రైస్ రూ.670, టార్గెట్ ధర రూ.825 ప్రస్తుత ధర కంటే 23శాతం అధికం. ఫెడరల్ బ్యాంకు లిమిటెడ్ బై ప్రైస్ రూ.189, టార్గెట్ ధర రూ.325, ప్రస్తుత ధరతో పోలిస్తే 24శాతం ఎక్కువ. మ్యాన్‌కైండ్ ఫార్మాలిమిటెడ్ బై ప్రైస్ రూ.2,566, టార్గెట్‌ధరరూ.3,158, ప్రస్తుత ధర కంటే 23శాతం అధికం.

# ఐపిఒల్లో పెట్టుబడుల వెల్లువ

**ముంబై, అక్టోబరు 26:** దీపావళి 2023 నుంచి 2024 వరకు భారతీయ ప్రైమరీ మార్కెట్‌లో విశేషమైన పెట్టుబడులు వచ్చాయి. సంవత్ 2080 సమయంలో 82 కంపెనీలు ఆకట్టుకునేలా రూ.1.08 లక్షల కోట్లను సమీకరించాయి. ముఖ్యంగా బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు సంబంధించిన ఐపిఒ అధిక స్పందనను పొందింది. బజాజ్ ఫైనాన్స్ రూ.3.2 లక్షల కోట్ల బిడ్‌లను ఆకర్షించింది. సంవత్ 2080 భారతీయ ప్రైమరీ మార్కెట్‌కు బ్లాక్‌బస్టర్ ఇయర్‌గా ఉద్భవించింది. సంవత్సరం ముగిసేలోపు అనేక ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌లు సబ్‌స్క్రిప్షన్ కోసం అందుబాటులో ఉన్నందున ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. దక్షిణ కొరియాకు చెందిన వాహన తయారీ సంస్థ హ్యుండాయ్ మోటార్స్ రూ.27వేల కోట్ల పెట్టుబడితో అందరి దృష్టిని ఆకర్షించింది. అదే సమయంలో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ రూ.6,560 కోట్ల ఆఫర్‌కు బిడ్‌లలో రూ.3.2లక్షల కోట్లను ఆకర్షించింది. ఈ ఐపిఒకు దాదాపు 9 మిలియన్ల దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుల విషయంలో టాటా టెక్నాలజీస్ పేరిట ఉన్న మునుపటి రికార్డును బద్దలు కొట్టింది. భారతీ హెక్సాకామ్, ఇండియన్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఐఆర్ఇడిఎ), గో డిజిట్ జనరల్ ఇన్సూరెన్స్, బ్రెయిన్‌బీస్ సొల్యూషన్స్ (ఫస్ట్‌క్రై), ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ, ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్, ప్రీమియర్ ఎనర్జీస్ ఈ యేడాది పబ్లిక్‌కు పెట్టుబడికి అందుబాటులోకి వచ్చాయి. అలాగే అదనంగా వొడాఫోన్ ఐడియా రూ.18వేల కోట్ల విలువైన ఫాలో-ఆన్ పబ్లిక్ ఆఫర్‌ను నిర్వహించింది. నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ, విశాల్ మెగా మార్ట్, ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ, ఒఎన్‌జిసి గ్రీన్ ఎనర్జీ, సత్లుజ్ జల్ విద్యుత్ నిగమ్, స్విగ్గీ నుంచి ఆశించిన రాబోయే పబ్లిక్ ఆఫర్‌లున్నాయి. అంతేకాకుండా పబ్లిక్ ఆఫర్ల ద్వారా సుమారు రూ.49,889 కోట్లను సమీకరించేందుకు 28 కంపెనీలు ఇప్పటికే సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా నుంచి అనుమతి పొందాయి. ఇదిలా ఉండగా, ప్రైమ్ డేటాబేస్ నుంచి వచ్చిన డేటా ప్రకారం దాదాపు 63 కంపెనీలు ఐపిఒల ద్వారా దాదాపు రూ.90,608 కోట్లను సమీకరించడానికి రెగ్యులేటరీ అనుమతి కోసం వేచి ఉన్నాయి.




# ఆనంద్ గ్రూప్ ఫౌండర్ కన్నుమూత

**ముంబై, అక్టోబరు 26:** ఆనంద్‌గ్రూప్ వ్యవస్థాపకుడు దీప్ సి ఆనంద్ కన్నుమూశారు. 91 యేళ్ల వయసులో శుక్రవారం ఆయన తుది శ్వాస విడిచారు. అక్టోబరు 27న హౌజ్ ఖాన్‌లోనికంపెనీ ప్రధాన కార్యాలయంలో అంతిమ ప్రార్థనలు నిర్వహించనున్నారు. ఆనంద్ సిమ్లాలోని బిషప్ కాటన్ స్కూల్‌లో చదువుకున్నారు. యూకేలోని చిపెన్‌హామ్ కాలేజ్ ఆఫ్‌టెక్నాలజీ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్ పట్టా అందుకున్నారు. ముంబైలోని మహీంద్రా అండ్ మహీంద్రాలో ప్లాంట్ మేనేజర్‌గా 1954లో తన కెరీర్‌ను ప్రారంభించారు. ఆనంద్ 27యేళ్ల వయసులో తన మొదటి వ్యాపార వెంచర్, గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ గాబ్రియేట్ ఇండియాను ప్రారంభించారు. షాక్ అబ్జార్బర్‌లను తయారు చేసే ఈ కంపెనీని అమెరికాకు చెందిన మేర్‌మాంట్‌కార్పొరేషన్‌తో కలిసిఆయన స్థాపించారు. తర్వాతి దశాబ్దాలలో వివిధ దేశాలకు చెందిన అగ్ర ఆటోమోటివ్ సంస్థలు ఎన్నింటితోనో వ్యాపార సంబంధాలు ఏర్పరచుకున్నారు. ఆనంద్ గ్రూప్ భారతదేశంలోని అనేకసంస్థలకు విస్తృతశ్రేణి ఆటోమోటివ్ భాగాలనుసరఫరా చేస్తుంది. అలాగే తమ ఉత్పత్తులలో ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి చేస్తుంది. 2017లో టర్నోవర్ రూ.9వేల కోట్లు.




## ఐసిఐసిఐ లాభం రూ.11,746 కోట్లు

**ముంబై, అక్టోబరు 26:** ప్రైవేట్ రంగానికి చెందిన ఐసిఐసిఐ బ్యాంకు త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో స్టాండలోన్ పద్ధతిలో బ్యాంకు లాభం రూ.11,746 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ.10,261 కోట్లతో పోలిస్తే 14.5శాతం వృద్ధి చెందింది. మొత్తం ఆదాయం రూ.40,697 కోట్ల నుంచి రూ.47,714 కోట్లకు చేరినట్లు బ్యాంకు తెలిపింది. సమీక్షా త్రైమాసికంలో వడ్డీ ద్వారా వచ్చే ఆదాయం రూ.34,920 కోట్ల నుంచి రూ.40,537 కోట్లకు చేరింది. ఇక నికర వడ్డీ ఆదాయం 9.5శాతం పెరిగి రూ.18,308 కోట్ల నుంచి రూ.20,048 కోట్లకు చేరినట్లు ఐసిఐసిఐ బ్యాంకు తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. స్థూల నిరర్ధక ఆస్తులు 1.97 శాతానికి తగ్గాయని పేర్కొంది. గతేడాది ఇదే త్రైమాసికంలో ఈ ఆస్తులు 2.48శాతంగా ఉండేవి. నికర నిరర్ధక ఆస్తులు 0.43శాతం నుంచి 0.42శాతానికి చేరాయని వెల్లడించింది.

# రిలయన్స్ బోనస్ షేర్ల రికార్డు తేదీ ప్రకటన

**ముంబై, అక్టోబరు 26:** దేశంలోని ప్రముఖ కంపెనీల్లో ఒకటిగా పేరున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ ఏడేళ్ల తర్వాత తన ఇన్వెస్టర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. ఈ దీపావళి పండుగ నేపథ్యంలో ధన్‌తేరాస్‌కు ముందు అక్టోబరు 28న బోనస్ షేర్ల రికార్డు తేదీని ప్రకటించింది. గత ఏడేళ్ల నుంచి కంపెనీ ఎలాంటి బోనస్ షేర్లను ప్రకటించకపోవడంతో ఇన్వెస్టర్లు కొంత నిరాశతో ఉన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ ధర ఇటీవల భారీగా పడిపోయింది. కేవలం ఈ కంపెనీ అనే కాదు, మార్కెట్ సూచీలు భారీగా నష్టాల బాటపట్టాయి. అక్టోబరు 25తో ముగిసిన ట్రేడింగ్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు ధర రూ.2,655.45గా ఉంది. తాజాగా కంపెనీ 1:1 బోనస్ ప్రకటించింది. అంటే డీమ్యాట్‌లో ఒక షేర్ ఉంటే అదంగా మరో షేర్ జమ అవుతుంది. అందుకు అనుగుణంగా షేర్ ధర కూడా సమానంగా డివైడ్ అవుతుంది. ఫలితంగా ధర తగ్గినట్లు కనిపిస్తుంది. ఈ బోనస్‌కు అక్టోబర్ 28న రికార్డు తేదీగా నిర్ణయించారు. ఆ తేదీ లోపు డీమ్యాట్ ఖాతాలో కంపెనీ షేర్లు ఉంటే ఈ బోనస్‌కు అర్హులుగా పరిగణిస్తారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఫార్చ్యూన్ 500కంపెనీ. ఇది ఎనర్జీ, పెట్రోకెమికల్స్, టెక్స్‌టైల్స్, రిటైల్, టెలికమ్యూనికేషన్స్, పునరుత్పాదక ఇంధనం, ఎంటర్‌టైన్‌మెంట్ అండ్ మీడియావంటి విభిన్న రంగాల్లో సేవలందిస్తోంది. 2023-24లో రూ.80వేల కోట్ల ఆదాయం సంపాదించింది. 2024 నాటికి కంపెనీ మార్కెట్ విలువ రూ.17,55,986 కోట్లుగా ఉంది.



# రాధికా గుప్తాకు షాకిచ్చిన సెబి

**ముంబై, అక్టోబరు 26:** ఎడెల్వీస్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ సిఇఒ రాధికా గుప్తాకు మార్కెట్స్ రెగ్యులేటర్ సెబి షాకిచ్చింది. మ్యూచువల్ ఫండ్ నిబంధనలను ఉల్లంఘించినందుకు కంపెనీతో పాటు దాని సిఇఒ రాధికా గుప్తా, ఫండ్ మేనేజర్ త్రిదీప్ భట్టాచార్యపై మొత్తం రూ.16 లక్షల జరిమానా విధించింది. సెబి విడుదల చేసిన ఆదేశాల ప్రకారం, మొత్తం రూ.16 లక్షల జరిమానాలో విడిగా ఎడెల్వీస్ అసెట్ మేనేజ్‌మెంట్‌పై రూ.8 లక్షలు, సిఇఒ రాధికా గుప్తా, ఫండ్ మేనేజర్ భట్టాచార్యలకు చెరో రూ.4లక్షలు చొప్పున జరిమానా విధించింది. ఈ పెనాల్టీలను 45 రోజుల్లోగా చెల్లించాలని సెబి ఆదేశించింది. ఫోకస్డ్ ఫండ్స్ స్పష్టంగా ఉంటున్నాయా, లేదా అనే దానిపై సెబి పరిశ్రమ వ్యాప్త సమీక్ష చేపట్టింది. ఇందులో ఎడెల్వీస్ ఫోకస్డ్ ఈక్విటీ ఫండ్ 88 రోజులలో గరిష్టంగా 30 స్టాక్‌లలో పెట్టుబడి పెట్టే ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ పథకం నిబంధనను ఉల్లంఘించినట్లు సెబి గుర్తించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.